తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

సంపుటి :03, సంచిక :67 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం సెప్టెంబర్ 01, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

## విద్యకు, కేరళకు విడదీయరాని

# అనుబంధం



- విద్యకు ప్రాధాన్యతనిస్తున్న
- కేరళ దైవ భూమి
- కేరళ అమలు చేస్తున్న 'వయోజన విద్యా కార్యక్రమం'
- అన్ని రాష్ట్రాలకు
- ఆదర్శంగా నిలుస్తోంది
- తెలంగాణలో విద్యాశాఖను
- తీసుకునేందుకు నేతలెవరూ
- సుముఖత వ్యక్తం
- చేయడం లేదు
- కెసి వేణుగోపాల్
- రచించిన పుస్తకావిష్కరణలో
- సిఎం రేవంత్

**కేరళ,ఆగస్టు 31(తెలుగు-వెలుగు):** దేశ భవిష్యత్తును నిర్మించుకోవడానికి విద్య ఒక్క టే మార్గమని, అందుకే తెలంగాణలో విద్యకు అత్యధిక ప్రాధాన్యమి స్తున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవం త్ రెడ్డి చెప్పారు. "విద్య అనేది మ నకు లభించిన ఒక గొప్ప బహుమ తి, విద్య అన్నది ఒక గొప్ప ఆయు ధం అదే అందరికీ గొప్ప శక్తి అని బ లంగా విశ్వసిస్తా" అని అన్నారు. కేరళలోని అలప్పుళ లో లోక్‌సభ సభ్యుడు, పబ్లిక్ అకౌం ట్స్ కమిటీ ఛైర్మన్ కేసీ వేణుగోపాల్ ప్రతిభ కన బరిచే విద్యార్థినీ విద్యా ర్థులకు ఎం పీ మెరిట్ అవార్డులు 20 25 బ హూకరణ కార్యక్రమంలో ము ఖ్య మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.విద్యకు కేరళ రాష్ట్రానికి బలమైన సంబంధం ఉందని, దేశంలో వంద శాతం అక్షరాస్యత సాధించిన తొలి రాష్ట్రంగా కేరళ అన్ని రాష్ట్రాలకు ఆ దర్శంగా నిలుస్తోందన్నారు. అణిచి వేత, అన్యాయానికి గురవుతున్న బాధితుల గొంతుకగా వేణుగోపాల్ నిరంతరం నిరుపేదలు, అణగారిన వర్గాల పక్షాన నిలుస్తున్నారు.10వ, 12 తరగతుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కోసం 200 6 లో ప్రారంభించి 19 ఏళ్లుగా పొం ఛువల్ ఎంపీ మెరిట్ అవార్డులను బహూకరించడం అభినందనీ యం. ఇలాంటి కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.రానున్న రోజుల్లో విద్యకున్న ప్రాధా న్యత గురించి నేను ప్రతి సందర్భం లోనూ ప్రజలకు చెబుతుంటా. వి ద్యా రంగంపై ప్రభుత్వాలకు సరైన ఫోకస్ లేని కారణంగానే ప్రభుత్వం కన్నా ప్రైవేటు పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చేరుతున్నారు. తెలంగాణలో విద్యా రంగాన్ని ఒక సవాలుగా తీసుకుని పనిచేస్తు న్నామని తెలిపారు. ఇప్పుడు తె లంగాణలో విద్యారంగాన్ని ఒక సవాలుగా తీసుకుని మిగతా2లో...

# టారిఫ్‌ల వివాదం..

## అమెరికాకు భారత్ షాక్



**న్యూఢిల్లీ:ఆగస్టు 31(తెలుగు-వెలుగు):** అమెరికా తెచ్చిన కొత్త నియమాల కారణంగా భారత్ అమెరికాకు మెయిల్ బుకింగ్స్‌లను ఆపేసింది. 100 డాలర్ల లోపు విలువ చేసే ఉత్తరాలు, డాక్యుమెంట్లు, కానుకలను బుక్‌చేయబోమని తపాలా సేవల శాఖ మిగతా2లో...

## బీసీ బిల్లుకు శాసనసభ

# ఆమోదం



### మున్సిపల్ బిల్లుకు సైతం

**హైదరాబాద్, ఆగస్టు 31(తెలుగు-వెలుగు):** తెలంగాణ రాష్ట్రంతో పాటు డిల్లీ కేంద్రంగా సంచలన రేపిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఎట్టకేలకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. పంచాయతీల్లో రిజర్వేష న్‌పై గత ప్రభుత్వం విధించిన పరి మితిని ఎత్తివేస్తూ బీసీలకు 42 శా తం రిజర్వేషన్లు కల్పించింది. ఈ మేరకు అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆ మోదముద్ర పడింది. బీసీ బిల్లుతో పాటు పంచాయతీరాజ్ యాక్ట్ 285Aను మిగతా2లో...

## బీసీ రిజర్వేషన్లు.. అసెంబ్లీలో

# పొన్నం VS గంగుల

- బీసీలపై మంత్రి పొన్నంకు అవగాహన లేదన్న బిఆర్ఎస్ సభ్యుడు గంగుల
- ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందనుకోవడం పొరపాటన్న మంత్రి పొన్నం
- సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య వాగ్వాదం



**హైదరాబాద్, 31(తెలుగు-వెలుగు):** రాష్ట్ర శాసనసభ సమావేశాల రెండో రోజు ఆదివారం పురపాలక చట్ట సవరణ బిల్లుపై జరిగిన చర్చ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బీసీలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అవగాహన బిఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ అవగాహన లేదని వ్యాఖ్యానించడంతో సభలో ఒక్కసారిగా మంత్రులు, సభ్యులు తీవ్రంగా స్పందించారు. అదే సందర్భంలో మంత్రి పొన్నం ఘాటుగా స్పందిస్తూ ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందను కోవడం పొరపాటని జవాబిచ్చారు. దీంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర వాగ్వా దం చోటు చేసుకుంది. ఈ అంశంపై వివరాల్లోకి వెళితే పురపాలక, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభలో మిగతా2లో...



## తిరుమల తిరుపతి దేవస్థానంకు

# భారీ విరాళాలు

**తిరుమల:ఆగస్టు 31(తెలుగు-వెలుగు):** తిరుమల తిరుపతి దేవస్థానం కు భారీ మొ త్తంలో విరాళాలు అందాయి. దేశం లోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్ర ముఖులు, వ్యాపారవేత్తలు ఈవి రాళాలను టీటీడీ ఉన్నతాధికారు లకు అందజేశారు. తాళాలు అందజేసిన వారి వివరాలు ఇలాఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఆర్ఎస్ బి రీటైల్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఆదివారం టీటీడీ బర్డ్ ట్రస్టుకు రూ. 2,92,91,840 (రూ.2.93 కోట్లు) ను విరాళంగా అందించింది. అదేవి ధంగా ఆర్.ఎస్.బ్రదర్స్ జ్యూ వెలరీ స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీ బ ర్డ్ ట్రస్ట్ కు రూ.1.10 కోట్లు విరాళంగా మిగతా2లో...

## కాళేశ్వరం రిపోర్ట్... బీఆర్ఎస్

# యుద్ధం చేయాల్సిందే



**హైదరాబాద్, ఆగస్టు 31(తెలుగు-వెలుగు):** కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో పెట్టి చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానికి ఆదివారమే ముహూర్తం ఖరారు చేసింది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో సిద్ధమయింది. కానీ బీఆర్ఎస్ వ్యూహంపైనే స్పష్టత లేదు. రిపోర్టును అసెంబ్లీలో పెట్టకుండా ఆపాలని హరీష్ రావు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయడంతోనే వారి ఆత్మరక్షణ ధోరణి బయటపడిందేనే విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో అసెంబ్లీలో ఎలా ఎదుర్కొంటారన్నది ప్రధాన ప్రశ్న.కాళేశ్వరంలో జరిగిన ప్రతి తప్పులకు బాధ్యత కేసీఆర్‌దేనని రిపోర్టులో ఉంది. ఆయన ఇతరులతో తప్పులు చేయించారని తేల్చారు . అలాంటి సమయంలో కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి తన వాదన గట్టిగా వినిపించాల్సి ఉంది. అసెంబ్లీకి వచ్చి..రిపోర్టుపై తన వాదన వినిపించడానికి అధికార పార్టీ అడ్డంకులు కలిగిస్తే ఆ విషయం ప్రజలు చూస్తారు. ఆ రిపోర్టును కేసీఆర్ చీల్చి చెండాడు తారని అందుకే మాట్లాడనివ్వడం లేదని నిర్ణయానికి వస్తారు. అప్పుడు ఆ రిపోర్టుపై ప్రజల్లో విశ్వసనీయత తగ్గిపోతుంది. అలా కా కుండా అసలు అసెంబ్లీకే హాజరు మిగతా2లో...



## పర్యావరణహితానికి పచ్చని జీవన శైలికి సైక్లింగ్ ఎంతో దోహదం

- సండేస్ అండ్ సైక్లింగ్ విస్తృతం చేయాలి
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**హైదరాబాద్, ఆగస్టు 31(తెలుగు-వెలుగు):** జాతీయ క్రీడ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం గచ్చిబౌలి స్టేడియం వద్ద జరిగిన ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమానికి రాష్ట్ర గవర్న ర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హా జరై జెండా ఊపి సైక్లింగ్ ర్యాలీని ప్రారంభించారు. మిగతా2లో...

## రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్‌లో ఉంది: కెటిఆర్



**హైదరాబాద్, ఆగస్టు 31(తెలుగు-వెలుగు):** భారత ప్రధాని నరేంద్ర మోడి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిసైడ్ చేస్తే బిసి రిజర్వేషన్ల బిల్లు పాస్ అవుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ఇక్కడ ఎంత మొత్తుకున్నా ఏం కాదని అన్నారు. బిసి రిజర్వేషన్లపై కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బిసి రిజర్వేషన్లపై సిఎం రేవంత్ రెడ్డి నాలుగు సార్లు మాట మార్చారని మండిపడ్డారు. మార్చిలో బిల్లుకు, ఈ బిల్లుకు తేడా ఏంటో చెప్పాలని నిలదీశారు. మిగతా2లో...



## నిండుసభలో నిస్సిగ్గుగా బ్రీఫింగ్!

- సభాసంప్రదాయం మర్చిపోయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- గంగులను ఒప్పించేందుకు మంచీచెడు చూస్తానని వ్యాఖ్యలు
- సోషల్ మీడియాలో సీఎం రేవంత్ తీరుపై తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, 31(తెలుగు-వెలుగు):** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే చట్ట సవరణపై ఆదివారం అసెంబ్లీలో బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతుండగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిగతా2లో...



## లక్ష కోట్లు ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు: ఉత్తమ్

**హైదరాబాద్, 31(తెలుగు-వెలుగు):** తెలంగాణ అసెంబ్లీ ముందుకు కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. మిగతా2లో...

సోమవారం,
01 సెప్టెంబర్ 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# టారిఫ్‌ల వివాదం..

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు కూడా జారీచేసింది. 2020 జూలై 30 జారీచేసిన అమెరికా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ నం. 14324 మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ ఉత్తర్వు ఇదివరలో ఇచ్చిన 800 డాలర్ల మేరకు మినహాయింపును రద్దు చేసింది. జూలై 30న ట్రంప్ యంత్రంగం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ఆగస్టు 29వ తేదీ నుంచి 100 డాలర్లకుపైగా విలువున్న పార్శిళ్లపై అమెరికా కస్టమ్స్ సుంకాలు అమలులోకి వచ్చాయి. దీంతో అమెరికాకు పార్శిళ్ల బుకింగ్‌లను నిలిపేస్తున్నట్లు భారత తపాల శాఖ ప్రకటించింది. ఇదే కారణంతో ఇతర 25 దేశాలు కూడా అమెరికాకు పోస్టల్ సర్వీసులను నిలిపేశాయి.

# బీసీ బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులు కూడా కాంగ్రెస్ నేతృత్వంలో ఆమోదం పొందాయి. తెలంగాణ శాసనసభలో ప్రవేశ పెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల బి ల్లుతో పాటు పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులకు సభ ఆమోదం తెలిపింది. అంతకు ముం దు సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ అ సెంబ్లీలో బిల్లుపెట్టి జీవో పాస్ చే యడానికి 20 నెలలు ఎందుకు సమయం వృధాచేశారని ప్రశ్నించా రు. బీసీ రిజర్వేషన్లపై తమిళ నాడులో అమలు చేసిన విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూ చిస్తూ మంత్రికి అవగాహన లేదంటూ వ్యాఖ్యా నించడంతో ఒక్కసారిగా అధికార పక్షం సభ్యులు అ భ్యంతరం తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ అపశకునాలు మాట్లాడకుండా బీసీ రిజర్వేషన్ బిల్లు కు సహక రించాలని కోరారు. బీసీ కమిషన్ మాయమై పోయిందంటూ తప్పుడు ప్రచారం చేయొద్ద ని సూచిం చారు. భారీ ఆకారం ఉంటే చాలా అవగాహన ఉన్నట్టా అని గంగులకు చురకలంటించారు.

# తిరుమల తిరుపతి దేవస్థానంకు భారీ విరాళాలు

(మొదటి పేజీ తరువాయి)

అందించింది. ఆ సంస్థల ఎండీలు పొ ట్టి వెంకటేశ్వర్లు, సీర్న రాజ మౌళి, టి.ప్రసాదరావు, పొట్టి మాలతి లక్ష్మీ కుమారిలు శ్రీవారి ఆలయంలోని రంగనాయకులు మండపంలో టీటీ డీ చైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, అ ద నపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌ దరిలకు విరాళం డీడీలను అందజే శారు. అదే సమయంలో నర్సారా వు పేటకు చెందిన జె.రామాంజనే యులు శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్ష లు విరాళంగా అందించారు.

# కాళేశ్వరం రిపోర్ట్... బీఆర్ఎస్ యుద్ధం చేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

కాకపోతే.. బీఆర్ఎస్ వాదన ప్రజల్లోకి గట్టిగా వెల్లదు.కాళేశ్వరం అంశంపై హరీష్ రావుకు ఎక్కువ స్పష్టత ఉంది. హరీష్ రావు పదేళ్ల కాలంలో తొలి విడతలో నీటిపారుదల మంత్రిగా చేశారు. రెండో విడతలో చేయలేదు..కానీ ప్రాజెక్టులపై ఆయనకు చాలా స్పష్టత ఉంది. ఆయన మాట్లాడవచ్చు. కానీ కేసీఆర్ మాట్లాడే మాటలకు.. హరీష్ మాట్లాడే మాటలకు వాల్యూయేషన్‌లో తేడా ఉంటుంది. ప్రతిపక్ష నేతగా హరీష్ రావు ఉన్నా కాస్త వెయిటేజీ వస్తుంది. కానీ పార్టీలో ఉన్న విలువ ప్రకారం చూసినా అసెంబ్లీలో ఆయన మాటలకు అంత విలువ రాదు.కేసీఆర్ అసెంబ్లీకి రావడానికి ఇంత కన్నా గొప్ప అవకాశం రాదు. రాకపోతే పారిపోయారని అనుకుంటారు. ఆయనకు అనారోగ్య మని.. ఆ కారణంగా రాలేకపోతున్నారని అయినా బీఆర్ఎస్ కవర్ చేసుకోవడం లేదు. అసెంబ్లీలో కాళేశ్వరం రిపోర్టుపై కాంగ్రెస్ దాడిని సరిగ్గా ఎదుర్కోలేకపోతే.. ఆ ప్రభావం పార్టీపై.. కేసీఆర్ ఇమేజ్ పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. బీఆర్ఎస్ కు యుద్ధం చేయడం తప్ప మార్గం లేదు.

# పర్యావరణహితానికి పచ్చని జీవన శైలికి సైక్లింగ్ ఎంతో దోహదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ పర్యావరణ హితానికి, పచ్చని జీవనశైలికి సైక్లింగ్ ఎంతో దోహదం చేస్తుందని, ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకర మైన సైక్లింగ్ ను తెలంగాణలో విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు.భారత ప్రభుత్వం విస్తృతంగా చేప ట్టిన సండేస్ ఆన్ సైక్లింగ్ అనే కార్య క్రమాన్ని జాతీయ ఫిట్నెస్ ఉద్య మంలా తెలంగాణలో నిర్వహించా లని ఫిట్నెస్ కి డోస్ –అరగంట రోజ్ అన్న నినాదాన్ని విద్యార్థుల్లో యు వకుల్లో ఉద్యోగులు స్వచ్ఛంద సం స్థలు వివిధ వర్గాల ప్రజల్లో అవగా హన కలిగించే కార్యక్రమాలు నిర్వ హించాలని ఆయన సూచించారు.క్రీడా కార్యక్రమాల్లో అందరూ పాల్గొ నడం వల్ల సామాజిక బంధాలను బలపరుస్తాయని ఆయన అన్నారు.క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మా ట్లాడుతూ తెలంగాణ క్రీడా శాఖ ఆ ధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ అథా రిటీ జాతీయ క్రీడా దినోత్సవం తొ మ్మిది రోజులపాటు ఘనంగా నిర్వ హించి దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడిందని అన్నారు.పసి వయసు పిల్లలనుండి పండు ముసలి వరకు తెలంగాణ క్రీడా శా ఖ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భా గస్వామ్యం కావడం హర్షనీయమ న్నారు.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ సీఎం రే వంత్ రెడ్డి ఇచ్చిన ప్రోత్సాహంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వ హించే కార్యక్రమాలకు దేశవ్యాప్తం గా ప్రశంసలు అందుతున్నాయని, సైక్లింగ్ క్రీడను మరింతగా ప్రోత్స హించే కార్యక్రమాలు విస్తృత స్థా యిలో చేపడతామన్నారు.

# లక్ష కోట్లు ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు: ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

"కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.87,449 కోట్లు ఖర్చు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ దెబ్బతింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నిరుపయోగంగా మారాయి. రూ.21 వేల కోట్లతో కట్టినవన్నీ 20 నెలలుగా నిరుపయోగంగా ఉన్నాయి. ప్రాణహిత-చేవెళ్లకు పేరు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా ఇవ్వాలని గతంలో మూడు లేఖలు రాశారు. అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి రాష్ట్రానికి లేఖ రాశారు. ప్రాణహిత-చేవెళ్లకు తొలుత రూ.11,600 కోట్లు కావాలని కమిటీ చెప్పింది" అని అన్నారు.అయితే ప్రాణహిత-చేవెళ్ల డిజైన్లను అప్పటి సిఎం కెసిఆర్ మార్చారని కమిటీ చెప్పిందని ఉత్తమ్ పేర్కొన్నారు. "మేడిగడ్డలో బ్యారేజ్ నిర్మించవద్దని నిపుణుల కమిటీ స్పష్టంగా చెప్పింది. మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని వ్యాప్కోస్ నిపుణులు కూడా చెప్పారు. వ్యాప్కోస్ డిపిఆర్ ఇవ్వకముందే మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని నిర్ణయించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జివో ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నిర్మాణ ఖర్చులను భారీగా పెంచేశారు. బ్యారేజ్‌లకు జరిగిన నష్టం రాష్ట్రానికి పెనుభారంగా మారింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రూ.38 వేల కోట్లతో పూర్తవ్వాల్సి ఉంది. దాన్ని రూ.లక్షా 47 వేల కోట్లకు పెంచారు" అని ఉత్తమ్ వివరించారు.2019 నుంచి 2023 వరకు లిఫ్ట్ చేసినవి 162 టిఎంసిలు మాత్రమే అని ఉత్తమ్ తెలిపారు. "కాళేశ్వరం నుంచి ఏడాదికి 20.2 టిఎంసిలు మాత్రమే లిఫ్ట్ చేశారు. 34 లక్షల ఎకరాలకు ఆయకట్టుకు నీరు ఇస్తామని చెప్పారు. రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు. స్వాతంత్ర్యం వచ్చాక ఇలాంటి విపత్తు ఏ రాష్ట్రంలోనూ జరగలేదు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగినప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఎన్‌డిఎస్ఎఫ్‌పై బిఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బిల్లు తెచ్చినప్పుడు బిఆర్ఎస్ మద్దతిచ్చింది. డ్యామ్‌కు, బ్యారేజ్‌కు తేడా లేకుండా పనులు చేశారని ఎన్‌డిఎస్ఎ నివేదికలో ఉంది.

# విద్యకు, కేరళకు విడదీయరాని అనుబంధం

(మొదటి పేజీ తరువాయి)

పనిచేస్తున్నామ ని గుర్తు చేశారు. తెలంగాణలో వంద అసెంబ్లీ ని యో జకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటి. గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలు నిర్మి స్తున్నామని, ప్రతి పాఠశాలకు 200 కోట్ల రూపాయలు వెచ్చించి ఒక్కో క్యాంపస్ లో 2500 విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరిం చారు.దేశానికి స్వాతంత్ర్యం సాధించి వం దేళ్లవుతున్న 2047 నాటికి బలమై న ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న ల క్ష్య సాధనలో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు దోహదపడాలన్న సం కల్పంతో 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక శక్తిగా మా రాష్ట్రం లక్ష్యంగా నిర్దేశిం చుకుంది. ఉపాధి అవకాశాలు ఉ న్నప్పటికీ విద్యార్థుల్లో సరైన నైపు ణ్యత లేని కారణంగా నిరుద్యోగు లుగా మిగిలిపోతున్నారని, అం దు కే మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా లాంటి పారిశ్రామిక దిగ్గ జాలు, నిపుణులు, నిష్ణాతులతో కలిసి రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించా మని పేర్కొన్నారు.మార్కెట్ లోకి అధునాతన కార్లు వ స్తున్న దశలో పాత అంబాసిడర్ కా ర్లను రిపేర్ చేసే మెకానిక్ కోర్సుల ను బోధించే ఐటీఐలను టాటా టె క్నాలజీస్ సంస్థ సీఎస్ఆర్ నిధుల తో వాటిని పూర్తిగా మార్చి వేసి అ డ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మా ర్చుతున్నాం.సౌత్ కొరియా లాంటి చిన్న దేశం ఒలింపిక్స్‌లో 32 పతకా లు సాధించగా, 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశం ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణ పతకం సాధించలేకపో వడం విచారించదగిన విషయంగా ఆయన అభివర్ణించారు.తెలంగాణలో సంజయ్ గోయంకా లాంటి దిగ్గజాలతో తెలంగాణ స్పో ర్ట్స్ హబ్ ఏర్పాటు చేశాం. వారి నే తృత్వంలో యంగ్ ఇండియా స్పో ర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకా డమీ స్థాపిస్తున్నామని, యువతను క్రీడారంగంపై ఆసక్తిని పెంచడానికి కొరియా, ఆస్ట్రేలియా లాంటి దేశా ల్లోని యూనివర్సిటీలతో ఒప్పందం చేసుకున్నామన్నారు. దేశ భవిష్య త్తు యువతపై ఆధారపడి ఉందన్నారు 21 ఏళ్ల వయసుంటే ఓటు హక్కు ను రాజీవ్ గాంధీ18 ఏళ్లకు తగ్గించి నట్టుగానే శాసనసభకు పోటీ వ యో పరిమితిని 25 నుంచి 21 సం వత్సరాలకు తగ్గించాల్సిన అవ సరం ఉందని, యువత తనలోని శక్తిని గుర్తించాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.మొత్తం 3500 వి ద్యార్థినీ విద్యార్థులకు ఈ మెరిట్ అవార్డుల బహూకరించారు.ఈ కార్యక్రమంలో కేసీ వేణుగోపాల్‌తో పాటు కేరళ మాజీ ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి జీజీ థామస్, డీఆర్డీఓ అగ్ని 4 మిసైల్ ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ డాక్టర్ టెస్సీ థామస్‌తోపాటు వివిధ రంగాలకు చెందిన పలు వురు ప్రముఖులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లు.. అసెంబ్లీలో పొన్నం VS గంగుల

(మొదటి పేజీ తరువాయి)

ప్రవేశపెట్టింది. ఈ బిల్లును ముఖ్యమంత్రి తరఫున పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా జరిగిన చర్చలో మున్సిపల్ పరిధిలో ఉన్న స్థానిక సంస్థలన్నింటిలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తాము గట్టిగా సంకల్పించామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ మధ్య మాటల యుద్ధం జరిగింది. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని గత ప్రభుత్వం చేయలేని పని తమ ప్రభుత్వం చేసిందని పొన్నం స్పష్టం చేశారు. అనంతరం జోక్యం చేసుకున్న గంగుల మాట్లాడుతూ బీసీలపై పొన్నం ప్రభాకర్‌కు వాస్తవం తెలీదని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర వివరణ ఇస్తే బాగుంటుందని కోరారు. ఈ దశలో గంగుల వ్యాఖ్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుబడుతూ బీసీల్లో అనుమానాలు కలిగేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని కోరారు. కేసీఆర్ కుటుంబం ఎవరినీ కలవని కుటుంబమని విమర్శించారు.**బీసీ బిల్లును స్వాగతిస్తున్నాం..** బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బీసీ బిల్లును తాను సంపూర్ణంగా స్వాగతిస్తున్నానని, అయితే శాస్త్రీయ పద్ధతిలో చేయాలని మాత్రమే కోరుతున్నామని బిఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ వ్యాఖ్యనించారు. వెనుకబడిన కులాలను మోసం చేయవద్దని ఆనాడే చెప్పామని, తమ సూచనలు పరిగణనలోకి తీసుకుంటే ఎలాంటి చిక్కులు ఉండవని చెప్పామన్నారు. జీవో ఇవ్వకుండా గడచిన 22 నెలలు ప్రభుత్వం ఏమి చేసిందని ప్రశ్నించారు. సుమారు ఆరు కమిటీలు వేశారని, 2024 మార్చిలో బీసీ కమిషన్ ద్వారా జీవో తీసుకొచ్చారని చెబుతూ తదనంతరం బీసీ కమిషన్ మాయమైందని గంగుల అన్నారు. తర్వాత జీవో నెం.18 తీసుకొచ్చారని, ప్లానింగ్ డిపార్టుమెంట్ ద్వారా సర్వే చేస్తామన్నారని గుర్తు చేశారు. అనంతరం కలుగజేసుకున్న మంత్రి పొన్నం గంగుల కామెంట్లకు తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. తనకు ఏమీ తెలీదని అనటం బిఆర్ఎస్ సభ్యుడు గంగుల అవివేకమని అన్నారు. ఆకారం ఎక్కువగా ఉంటే అవగాహన ఎక్కువ ఉందనుకోవడం పొరపాటని పేర్కొన్నారు. గంగుల తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకుని గంగుల కామెంట్లను వెనక్కి తీసుకోవాలని కోరారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కూడా జోక్యం చేసుకుని సీనియర్ సభ్యుడిగా మంత్రిని ఆ విధంగా మాట్లాడడం సరికాదని, మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం తప్పుపట్టారని అన్నారు. వెంటనే మీరు చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నట్లు చెప్పాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్ సభ్యుడు గంగుల ప్రభాకర్‌ను ఉద్దేశించి అన్నారు. ఇందుకు గంగుల స్పందిస్తూ తాను తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని, ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా చేయాలని కోరుతున్నానని అన్నారు. బీహార్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఇలాగే జివోలు ఇవ్వడం వల్ల రిజర్వేషన్ల అంశం న్యాయపరంగా నిలువ లేదని, అందుకే పార్లమెంటులో బిల్లు ఆమోదించి తద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా రిజర్వేషన్లు అమలు చేయడానికి సంపూర్ణంగా వీలుంటుందని తెలిపారు. ఇదే విషయం చెప్పాను తప్ప తాను గానీ, తమ పార్టీ గానీ బిసి రిజర్వేషన్లను వ్యతిరేకించడం లేదని, అందరికన్నా తానే ఎక్కువగా సంతోషిస్తానని చెప్పారు. దీంతో సభలో కాసేపు వాగ్వాదం అనంతరం ఈ అంశంపై చర్చ ముగించారు.

# రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్‌లో ఉంది: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం కన్ఫ్యూజన్ లో ఉందని తెలియజేశారు. 52 సార్లు ఢిల్లీకి పోయిన సిఎం ఏం చేశారు? అని రేవంత్ ఎందుకు మోడీని కలవలేదని ప్రశ్నించారు. మోడి వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, బిసి రిజర్వేషన్ల కోసం ఆమరణ దీక్ష చేయాలని కెటిఆర్ పేర్కొన్నారు.

**ఆ నిధులను పట్టణాలకు ఎప్పుడు ఇస్తారు: హరీష్ రావు**

కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ ప్రగతిని బంద్ చేసిందని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. కేంద్రం ఇచ్చిన నిధులను ఎప్పుడు పట్టణాలకు ఇస్తారని ప్రశ్నించారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును శాసన సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా హరీష్ రావు ప్రసంగించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో పారిశుద్ధం పడకేసిందని, మున్సిపాలిటీల్లో సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని, జిన్నారం, ఇంద్రేశం కొత్త మున్సిపాలిటీల ఏర్పాటుకు అసెంబ్లీలో బిల్లు పెట్టాలని నిలదీశారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి పెంచుకోవడం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్ష ఎంఎల్‌ఎలు ఉన్న సెగ్మెంట్లకు నిధులు ఎందుకు రద్దు చేశారని, నిధులు ఇవ్వకపోతే మున్సిపాలిటీలు ఎలా నడుస్తాయని హరీష్ రావు అడిగారు.

# నిండుసభలో నిస్సిగ్గుగా బ్రీఫింగ్!

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడిన మాటలు తీవ్ర చర్చకు దారితీశాయి. దేవాలయంగా భావించే అసెంబ్లీలో.. మాజీ మంత్రి గంగులను ఒప్పించేందుకు సీఎం బేరసారాలకు దిగడం విమర్శలకు తావిచ్చింది.బీసీలకు బీఆర్ఎస్ చేసిన సంక్షేమం గురించి గంగుల మాట్లాడుతుండగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలుగజేసుకున్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 42శాతం రిజర్వేషన్ బిల్లుపై బుజ్జగించేందుకు 'ఈ ఒక్క విషయంలోనైనా వాళ్ల (బీఆర్ఎస్) ఒత్తిడికి లొంగకు. ఏమన్నా మంచీచెడ్డ ఉంటే నేను చూసుకుంటా.నువ్ ఏం వాళ్లకు భయపడకు మిత్రమా.. మనం పాత మిత్రులమే కదా..? నీకు తెల్వంది ఏముంది? వాళ్ల ఒత్తిడికి లొంగకు.. వాళ్లకు ఇష్టం లేదు' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరుస్తూ నవ్వుకున్నారు. సీఎం మాట్లాడిన ఈ మాటలు.. సోషల్ మీడియాలో చర్చకు దారి తీశాయి. 'నిండు సభలోనే పరోక్షంగా ముఖ్యమంత్రి లాబీయింగ్‌కు దిగారు' అంటూ మండిపడుతున్నారు.'బిల్లు ఆమోదం కోసం సభలో బీఆర్ఎస్ సభ్యుల కాళ్లావేళ్లా పడుతున్నాడు' అని రాసుకొస్తున్నారు. 'తనకు మద్దతు ఇస్తే.. మంచి-చెడు చూసుకుంటా' అంటూ శాసనసభలోనే బేరసారాలు చేయడం సిగ్గుచేటని మరో నెటిజన్ అన్నారు. 'ఇది ప్రజాస్వామ్యానికి చీకటి రోజు' అంటూ ఇంకో నెటిజన్ అభివర్ణించాడు. 'నిండు సభలోనే నిసిగ్గుగా బ్రీఫింగ్ చేస్తున్నారు..' అని అన్నారు. రేవంత్‌రెడ్డి ప్రజాస్వామ్యానికి మచ్చగా మారారని విమర్శిస్తున్నారు.

# 10 తర్వాత స్థానిక ఎన్నికల నోటిఫికేషన్

## - తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు: కోమటిరెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు31(తెలుగు-వెలుగు):** రాష్ట్రంలో 10వ తేదీ తర్వాత స్థానిక సంస్థలకు సంబంధిం చిన నోటిఫికేషన్ విడుదలవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కలకు సిద్ధంగా ఉన్నదని, తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. హైకోర్టు చెప్పిన ప్రకారం సెప్టెంబర్ 30వ తేదీలోపు తాము ఎన్నికలు ముగిస్తామని చెప్పారు.

# కాళేశ్వరం రిపోర్ట్ కాపీలను చెత్తబుట్టలో వేసి.. అసెంబ్లీ నుంచి బిఆర్ఎస్ వాకౌట్



**హైదరాబాద్, ఆగస్టు 31(తెలుగు-వెలుగు):** కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో గందరగోళం నెలకొం ది. తమకు మైక్ ఇవ్వడం లేదని బిఆర్ఎస్ ఎంఎల్ఎలు అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసి బయటకు వచ్చారు. అక్కడి నుంచి గన్‌పార్క్ వద్ద అమరువీరుల స్థూపం వద్దకు వెళ్లారు. కెటిఆర్, హరీష్‌రావు సహా బిఆర్ఎస్ ఎంఎల్‌ఎలు అక్కడ కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీలను చెత్తబుట్టలో వేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినా దాలు చేశారు. అది ట్రాష్ రిపోర్ట్, అది చెత్త రిపోర్ట్ అంటూ బి ఆర్ఎస్ ఎంఎల్‌ఎలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరంపై చర్చ జరగాలి అనుకుంటున్నప్పుడు తమకు మైక్ ఎందుకు ఇవ్వ ట్లేదని ఎంఎల్ఎ హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# గణేశ్ శోభాయాత్రలో అపశృతి.. నలుగురు దుర్మరణం

**హైదరాబాద్, ఆగస్టు 31(తెలుగు-వెలుగు):** ఎపిలోని పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం తూర్పుతాళ్లలో విషాదం చోటు చేసుకుంది. గణేశ్ శోభా యాత్రలో ట్రాక్టర్ అదుపు తప్పి భక్తులపైకి దూసుకొచ్చింది. ఈ ఘటనలో నలుగురు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ దుర్ఘటనలో మృతులను అదే గ్రామానికి చెందిన సూర్యనారాయణ(52), మురళి(33), నరసింహమూర్తి(32), దినేష్(10)గా గుర్తించారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
**తెలుగు-వెలుగు**
ప్రతిక్షణం ప్రజల పక్షం

సోమవారం,
01 సెప్టెంబర్ 2025



## ముందస్తు జాగ్రత్త చర్యలకు "ఎమ్మెల్యే" ఆదేశం



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**ప్రజలు అంటువ్యాధులు, జ్వరాలు,ఇతర వ్యాధుల బారిన పడకుండా తగిన చర్యలు చేపట్టాలని నియోజకవర్గ "మెడికల్ ఆఫీసర్స్"కు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సూచించారు. ఆదివారం అనపర్తి మండలం రామవరంలో వరస తుఫానుల నేపథ్యంలో నియోజకవర్గ వైద్య అధికారులతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశమై ప్రజలకు ఎటువంటి అంటూ వ్యాధులు,ఇతర రోగాలు ప్రబలకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## ఘనంగా బాల గణపతి నిమజ్జనం




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా అనపర్తి పాత ఊరులో చిన్నారులు నెలకొల్పిన బాల గణపతి నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఐదు రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించిన బాల గణపతిని "గణపతి బప్పా మోరియా"గణేష్ మహారాజ్ కి జై అంటూ పిల్లలతో పాటు పెద్దలు కలిసి ఊరేగించి అనపర్తి బ్రాహ్మణ రేవులో నిమజ్జనం చేశారు.అన్నీ తామై పిల్లలే పెద్దలుగా వ్యవహరించి రోడ్లపై వాహనంలో బాల గణపతి ఊరేగించి నిమజ్జనం చేయడం అందరిని విశేషంగా ఆకట్టుకుంది.

## కామరాజు సేవలు అభినందనీయం: పిఎసిఎస్ ఛైర్మన్ దత్తుడు శ్రీను




**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):**చాగంటి కామరాజు 24 ఏళ్ళు పాటు అందించిన సేవలు అభినందనీయమని ఆయన శేష జీవితం సంతోషంగా సాగాలని టిడిపి అనపర్తి మండల అధ్యక్షులు,పిఎసిఎస్ ఛైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను)ఆకాంక్షించారు. ఆదివారం అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన చాగంటి కాటమరాజు పదవి విరమణ సభలో ముఖ్యఅతిథిగా దత్తుడు శ్రీను, ఏఎంసి మాజీ ఛైర్మన్ నాగేశ్వరరావు పాల్గొని ఆయన విశిష్ట సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డిఏ నేతలు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ డివిజన్లో పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వినాయక నవరాత్రుల సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్లో గల వివిధ బస్తిలో వినాయక మండపాలు సందర్శించి స్వామిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, టిఆర్ఎస్ బాలాజీ నగర్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రావు, భాస్కర రావు,సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

## కృషినగర్లో ఘనంగా వినాయకుడి వద్ద సరస్వతీ పూజ






**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి:** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్లో గల కృషినగర్ బి బ్లాక్ లో వినాయక మండపం వద్ద ఘనంగా సామూహిక సరస్వతీ పూజ లో చిన్నారులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అనిల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి యాదవ రెడ్డి , ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, శ్రీనివాస్, పవన్, సురేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పరమేష్, కోశాధికారి శరత్ కుమార్ , జాయింట్ సెక్రెటరీ రాములు, సాయి రెడ్డి, వికాస్, కిరణ్ కుమార్, అడ్వైజర్ వెంకన్న, మహేష్, ఉదయ్, ఆదినారాయణ, కమిటీ సభ్యులు సందీప్, నాగేశ్వరరావు, శ్రీనాథ్, వినోద్, మాలకొండయ్య, సుబ్బరాయుడు, హరి, శ్రీధర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, రాజేష్, రామ్ నవీన్, రాము, పని కుమార్, సుజిత్, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ లు పాల్గొన్నారు

## కూకట్పల్లిలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పర్యటన...

- గణపతి మండపాల వద్ద వడ్డేపల్లితో కలిసి ప్రత్యేక పూజలు, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కూకట్ పల్లి నియోజకవర్గంలో పర్యటించి నియోజకవర్గంలోని గణేష్ మండపాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఈటెల రాజేందర్కి పలు మండపాలలో శ్రీ విఘ్నేశ్వరుని దర్శనం చేయించారు.మండపాల నిర్వాహకులు ఈటెల రాజేందర్ కీ, వడ్డేపల్లి రాజేశ్వరరావుకి ఘన స్వాగతం పలికి సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ నిర్వాహకులు ఎంతో అంకితభావంతో, భక్తిశ్రద్ధలతో ఏర్పాట్లు నిర్వహించడం అభినందనీయమని, గణపయ్య ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తి, ఆచారం, ఆనందంతో జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గణేష్ మండపాల కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## భవానినగర్లో వినాయక నవరాత్రుల పూజల్లో పాల్గొన్న మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గణేశ్ నవరాత్రుల సందర్భంగా భవానినగర్లో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక మండపాన్ని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులతో కలిసి వినాయకుని ఆరాధించగా, స్థానికుల వారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ వినాయక చవితి మన సంస్కృతిక, ఆధ్యాత్మిక పండుగగా సమాజంలో ఐక్యతకు, సదాచారానికి మార్గదర్శకమని చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో భవానినగర్ అసోసియేషన్ సభ్యులు, అంబటి శ్రీనివాస్ కమిటీ సభ్యులు మండపనిర్వాకులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ఘనమైన పూజలు చేసిన జిల్లా గణేష్ నేత



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఆల్విన్ కాలనీ కాకతీయ నగర్ సాయి నగర్ మహంకాళి నగర్ వెంకటపాపయ్య నగర్ తంగరాజు బస్తి పాపమ్మ బస్తి పంచమి కాలని పీజేఆర్ నగర్ పేస్ 1,2 తదితర కలోనిలల్లో కొలువైన వినాయక మండపాల కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు గణేషుణ్ణి దర్శించుకొని అన్నసమర్పణ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు అంగరంగ వైభవంగా ఆల్విన్ డివిజన్లో నిర్వహించడంతోఫాటు అన్నసంతర్పణ నిర్వహించడం ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం నా అదృష్టంగా భావిస్తున్నాను ఇంతటి ప్రేమ ఆప్యాయత చూపిన కాలనీ సబ్యులకు ప్రత్యేకించి దాన్యవములు తెలుపుతూ ఆ వినాయకుని కృప మన అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంగమేష్, రవి, ముజీబ్, లాలన్, వెంకటకృష్ణ, రవీందర్, తాయప్ప, యాదగిరి, వేలు రాంచెదర్, గణేష్ మధు, ఎదుపాయల శ్రీను, రాము సిల్వరాజ్, శ్రీను అంజి తదితరులతోపాహాటు కాలనీ సభ్యులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్లో గణేష్ అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్న మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి....





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలానగర్ డివిజన్, శ్రీశ్రీనగర్, ఇంద్ర నగర్ లో స్థానిక గణేష్ ఉత్సవ సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలో పాల్గొని,అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమంలో ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాధిరెడ్డి యుగంధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు మధుగౌడ్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహా, శ్రీ శ్రీ నగర్ అధ్యక్షుడు దుర్గేష్,జనరల్ సెక్రెటరీ కిట్టు, ఇంద్రనగర్ మాజీ అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి,క్యాషియర్ రాజు,బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు,మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆకుల నరేందర్, మురళి యాదవ్,మాదరి శ్రీనివాస్,మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్,రాజు,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ పై చర్యలు తీసుకోవాలి...

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కన్న తల్లి పై కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని కూకట్ పల్లి పోలీసులు అక్రమంగా హౌస్ అరెస్ట్ చేసి కార్యక్రమంలో పాల్గొనకుండా నిర్బంధించారు.ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి నిరసన వ్యక్తం చేసే హక్కు ఉందని, కానీ పోలీసుల దుర్వినియోగం వల్ల ప్రజాస్వామ్య హక్కులను నొక్కిపెడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ప్రధాని కుటుంబాన్ని అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించినట్టే అవుతుందని అలాంటి అసభ్యకర వ్యాఖ్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



తెలంగాణ తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం




## రామకృష్ణ వీధిలో ప్రత్యేక పూజలు చేసిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** వివేకానంద నగర్ డివిజన్లో రామకృష్ణ వీధిలో రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాగణపతి వినాయకుడి దగ్గరికి ముఖ్య అతిథి శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పి ఎస్ సి చైర్మన్ కాలనీవాసుల పిలుపుమేరకు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథులు ముఖ్య నాయకులు వినాయకుడికి ప్రత్యేక పూజలు చంద్రకాంతరావు సంజీవరెడ్డి కుమార్ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కి ముఖ్య అతిథులకు అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి షాలోతో సన్మానం చేసి సీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాంచంద్రావు కమిటీ సభ్యులు జి ప్రసాద్ సుధాకర్ వెంకటేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు జలంధర్ రెడ్డి నాగేశ్వరరావు నరేందర్ రెడ్డి యూత్ కమిటీ సభ్యులు సాయి భార్గవ్ క్రాంతి నందు రిత్విక్ అశ్విత్ అనిల్ మహిళలు సుభాషిని లక్ష్మి అన్నపూర్ణ మంజుల వరలక్ష్మి పార్వతి శ్రీవాణి కరుణ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో కార్మికులకు హెల్త్ క్యాంపెయిన్



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** స్థానిక సయ్యద్ మియాజాని భవన్‌లో ఆదివారం సిపిఐ, భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికులకు హెల్త్ చెకప్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల హెల్త్ కార్డులను ఈ హెల్త్ క్యాంపెయిన్‌లో రెన్యువల్ చేశారు. కార్మికుల ఆరోగ్య సమస్యలను హెల్త్ క్యాంప్ వైద్య ప్రతినిధుల బృందం అడిగి తెలుసుకుని, వారికి ఆరోగ్య సలహాలు అందజేశారు. వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో ఉత్సాహంతో ఈ హెల్త్ క్యాంపెయిన్ లో పాల్గొనడం జరిగింది. లేబర్ హెల్త్ కార్డులు లేని భవన నిర్మాణ కార్మికులు, ఇతర రంగాలలోని శ్రామిక కార్మికులు హెల్త్ కార్డులను తీసుకోవలసిందిగా, వాటి వల్ల కలిగే ఉపయోగాలను కార్మిక వర్గానికి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, జిల్లా నాయకులు గన్నిన రామకృష్ణ, పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, చీపుర్ల సత్యవతి, జోగిరాజు, గద్ద సూర్య కుమారి, పిల్లి దుర్గ, సైదా, .చెన్నారావు, కమ్యూనిటి హెల్త్ క్యాంపెయిన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న జూపల్లి



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేటలో పలు ప్రాంతాల్లో జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్ పాల్గొన్న వికలాంగుల కాలనీలో గణేష్ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జూపల్లి రమేష్ ప్రారంభించారు. స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అదే విధంగా పేటమాలపల్లిలో గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రేమళ్ళ రామలక్ష్మి జ్ఞాపకార్ధం రేమళ్ల కేదర్‌నాద్ సహకారంతో ఏర్పాటు చేసిన బహుమతిని విజేతలకు జూపల్లి రమేష్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాడి వెంకట రామారావు, వెంకన్నబాబు, నాగరాజు, రామకృష్ణ, మంగరాజు, వెంకన్న, మున్న, అజిత్ తదితరులు పాల్గొన్నారు.



## "సారథ్యం" కార్యక్రమం విజయవంతం చేయండి: ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (రాజమహేంద్రవరం, అనపర్తి):**బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పివిఎన్ మాధవ్ "సారధ్యం"పేరుతో బలమైన భారత్ –బలమైన బీజేపీ నినాదంతో ప్రతి జిల్లాలో పర్యటనలో భాగంగా నేడు (సోమవారం) తూర్పుగోదావరి జిల్లాకు రానున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.ఆదివారం రాజమహేంద్రవరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ భాగస్వామ్యాలు,ఎన్డీఏ కూటమి, బిజెపి బలోపేతానికి బిజెపి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఎన్డీఏ కూటమి, భాగస్వామ్య పక్షాలు ఏ విధంగా పురోగతి సాధిస్తున్నాయో రెండు రోజుల క్రితం వచ్చిన ఇండియా టుడే సర్వేలో తేటతెల్లమయిందని ఎమ్మెల్యే అన్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీఏ కూటమి 324 స్థానాలు సాధించే అవకాశం ఉందని ఇండియా కూటమి 208 స్థానాలు సాధించే అవకాశం ఉందని ఆ సర్వేలో వెల్లడైందని అన్నారు. లభిస్తుందని దీనికి ప్రత్యేక కారణం నరేంద్ర మోడీ పరిపాలన మాత్రమే అని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమాలు అందించడం ద్వారా బలమైన భారతదేశం, బలమైన భారతీయ జనతా పార్టీని నిర్మించే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, పార్టీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, బొమ్ములు దత్తు, శ్రీదేవి,హారిక, రంగబాబు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ స్థిరాస్తి వ్యాపారంలో అద్భుతాలు సృష్టించాలి..

- ప్రముఖ సినీనటి రాశి
- శ్రీ లక్ష్మీ బాలాజీ వెంచర్‌ను ప్రారంభించిన సినీ నటి రాశి
- శ్రీ లక్ష్మీ బాలాజీ నిర్వాహకులకు అభినందనలు..







రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు అత్యంత దగ్గరలో అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ పట్టణంలో వెంచర్ల నిర్వహణ చాలా బాగుందని సినీనటి రాశి అన్నారు. పట్టణంలోని చౌడమ్మ గుట్ట సమీపంలో శ్రీ లక్ష్మీ బాలాజీ వెంచర్ ను ఆదివారం నటి రాశి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంచర్ నిర్వహణ చాలా బాగుందని, కొనుగోలు ఆదరణ పొందేలా నిర్వాహకులు సౌలభ్యాన్ని కల్పించాలని ఆమె సూచించారు. అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ లాంటి పట్టణాలలో ప్లాట్లను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో మంచి లాభాలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఇక్కడి వారికి అందుబాటులో అన్ని సదుపాయాలతో, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈ వెంచర్ ఏర్పాటు అయిందని ఆమె అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సినీనటి రాశి వస్తున్నట్లు ప్రచారం జరగడంతో చాలామంది వెంచర్ వద్దకు చేరుకున్నారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పోటీలు పడ్డారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించారు. కొనుగోలుదారులకు అందుబాటులో ఉన్న ధరల్లో ప్లాట్లు అందజేస్తున్నామని, నిబంధనలకు అనుగుణంగా ప్లాట్ల రూపకల్పన జరిగిందని ఈ సందర్భంగా వెంచర్ నిర్వాహకులు వెల్లడించారు. 46 ఎకరాల్లో 578 ప్లాట్లు ఈ వెంచర్ లో అందుబాటులో ఉన్నాయని వారు పేర్కొన్నారు. ఒక్కో ప్లాటు 165 గజాలతో ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీ బాలాజీ టౌన్షిప్ నిర్వాహకులు శ్రీ రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరారెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎల్కుర్తి శ్రీనివాస్, జెమ్ గ్రూప్ మార్కెటింగ్ పార్ట్నర్ పిసి రావు, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ప్లాట్ లకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు 9989256633 నంబర్ కు సంప్రదించగలరని నిర్వాహకులు పేర్కొన్నారు..

## అన్నదాన కార్యక్రమం

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 31:** ఈరోజు జహీరాబాద్ మండలంలోని ఆనేగుంట గ్రామంలో ఊరడమ్మ తల్లి యూత్ అసోసియేషన్ సభ్యులు ఉరడి శివ మరియు సభ్యుల ఆహ్వానం మేరకు వినాయకుణ్ణి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తదనంతరం అన్న దాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ మాజీ సర్పంచ్ జగదీష్,నాయకులు నాగన్ ఖేరి కిష్టయ్య, శేరి రాములు ,కోమారి కిష్టయ్య,ప్రభాకర్, తట్టు రాజు ,మంగలి ప్రభు చందర్,గొల్ల తుకారం,తట్టు మల్లేశం తదితరులు



## కూకట్పల్లిలో పలు మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ,కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ కూకట్పల్లి లో పలు వినాయక మండపాల వద్ద ఆదివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చారు. కెపిహెచ్బి కాలనీ, మూసాపేట, అల్లాపూర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను స్థానిక నాయకులతో కలిసి రమేష్ సందర్శించుకున్నారు. నిర్వాహకులు పలుచోట్ల భక్తులకు అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రమేష్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ రాజు నగర్ కాలనీ వినాయకుని లడ్డు ఒక లక్ష 90 వేల రూపాయలకు పలికింది...

### కైవసం చేసుకున్న కాలనీవాసులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి సర్కిల్ పరిధిలోనిలోని ఏ.ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక స్వామి వారి లడ్డు వేలంపాట ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా లడ్డు వేలం పాటలో పాల్గొన్న స్థానిక కాలనీవాసులు లడ్డుని శిరీష, సంధ్య, సురేఖ, సంతోషి, స్వాతి, శ్రీవల్లి, రమ్య, ప్రియాంక, రిషిక గార్ల మిత్ర బృంధం 1,90,000 లకు వేలం పాట ద్వారా సొంతం సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు లడ్డు కైవసం చేసుకున్న వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ లడ్డును వారికి అందించారు.

## మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని వినతి

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండల కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి, కొత్తగూడెం జిల్లా ఇంచార్జి వాకిటి శ్రీహరిని కోరారు. హైదరాబాద్ పర్యటనలో ఉన్న జారె క్రీడల మంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకొని ములకలపల్లి యువత సౌకర్యార్థం గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేలా స్థానిక క్రీడలకు ప్రోత్సాహం కలిగేలా నూతనంగా మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.



తెలంగాణ
తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రత్యక్షం ప్రజల పక్షం
సోమవారం,
01 సెప్టెంబర్ 2025



# జహీరాబాద్‌లోని పలు కాలనీలో వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు


- నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా.సిద్దం. ఉజ్వల్ రెడ్డి





**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి ఆగస్టు 31:** జహిరాబాద్ పట్టణం లోని పలు కాలనిల్లో గణేష్ ఉత్సవ కమిటీ వారీ ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అనంతరం వారిని ఉత్సవ కమిటీ నిర్వహకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్.తన్వీర్,మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్,జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని,సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి,కౌన్సిలర్లు యునూస్,రాములు నేత, జహంగీర్,కాశీనాథ్,మాజీ యం.పి.టి.సిలు నాగిశెట్టి, మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి,సీనియర్ నాయకులు అశ్విన్ పాటిల్,నథానెయల్,జి.కిరణ్ కుమార్ గౌడ్,హర్షద్ పటేల్,నర్సింహా యాదవ్,మల్లికార్జున్,రాజు నాయక్,నరేష్ బబ్లూ,ఇమామ్ పటేల్,సునీల్,జహీర్ అరబ్బీ,జగదీశ్ గుప్తా,అక్రమ్,పాండు యాదవ్,మోహీన్,పవన్ యాదవ్, సుధాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్,యన్.యస్ యూ.ఐ.నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రాధా ద్వారానే శ్రీకృష్ణుని కృప





**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి,ఆగస్టు 31:** రాధాదేవిని ధ్యానించకుండా శ్రీకృష్ణుని కృపను పొందలేరని జహీరాబాద్ హనుమందిర్ అర్చకులు శ్రీ తివారి మహారాజ్ హితవు పలికారు. దివ్యానంద రసానంద ప్రదాయిని రసేశ్వరి గా భావిస్తూ కృష్ణ యుక్త రాధాదేవిని నిరంతరం కొలవాలని సూచించారు. రాధాష్టమి పర్వదినం సందర్భంగా స్థానిక హనుమాన్ మందిరం లో రాధాదేవి జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాధాదేవికి అభిషేకం, హారతి కార్యక్రమాలు చేపడుతూ హారేకృష్ణ మూమెంట్ బృందం, ఏకాదశి మహిళా భజన మండలి ఆధ్వర్యంలో శ్రీ రాధాదేవి కీర్తనలు రసరమ్యంగా సాగాయి. ఈ సందర్భంగా తివారి మహారాజ్ మాట్లాడుతూ బృందావనం లో రాధాదేవి నామం అన్ని సందర్భాలలో అందరి నోటా వినిపిస్తుందన్నారు. తమ ఇంటిలో దేవుడున్నాడని కాకుండా దేవుడి ఇంట్లో మనమందరం ఉన్నామని భావించాలని ఉద్బోదించారు. రాధాదేవి కీర్తనలతో మందిరం మొత్తం మారుమోగింది. అంతకు ముందు నగర సంకీర్తన బృందం పట్టణంలోని శ్రీ మాణిక్ ప్రభు వీధిలో శోభాయాత్ర నిర్వహించి కీర్తనలను ఆలపించారు. పట్టణం ప్రధాన వీధుల గుండా కొనసాగిన ఈ రాధాదేవి నగర సంకీర్తన లో మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శాంతినగర్ లో నెలకొల్పిన చైతన్య మహా గణపతి మంటపంలో పి. నర్సింహారెడ్డి సౌజన్యంతో భక్తి రస సంకీర్తన జరిగింది. రాధాష్టమి సందర్భంగా పలు మంటపాలలో అన్నదానం నిర్వహించారు.

# బీసీల అభ్యున్నతికి మాజీ ఎమ్మెల్యే సత్తి కృషి: బొడ్డు ముత్యాలరావు




**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** బీసీల అభ్యున్నతి కోసం పాటుపడిన గొప్ప నాయకుడు అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అని వైసిపి బీసీ నాయకుడు, రాష్ట్ర బూత్ కమిటీ సెక్రటరీ బొడ్డు ముత్యాలరావు పేర్కొన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ముత్యాల రావు మాట్లాడుతూ ఇటీవల అనపర్తి మండలం పొలమూరులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బీసీ మహిళా సర్పంచ్ కి జరిగిన అవమానానికి వ్యతిరేకంగా సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆమె పక్షాన నిలిచారని అన్నారు. దీనిని బిసి కూటమి నేతలు"కపట ప్రేమ"గా అభివర్ణించడం పట్ల బొడ్డు అభ్యంతరం వ్యక్తం చేశారు.2019 నుండి 2024 వరకు సత్తి సూర్యనారాయణ రెడ్డి బీసీల కోసం 36 కి పైగా కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాక టిడిపికి చెందిన బీసీ నాయకునికి స్వయంగా పెన్షన్ మంజూరు చేయించిన ఉదారత,ఘనత మాజీ ఎమ్మెల్యేది అని అన్నారు. దోమాడ గ్రామంలో బీసీ కుటుంబాల ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకంగా పోరాడి తర్వాత వారికి లబ్ధి చేకూరేలా చేసిన ఘనత డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిదని ముత్యాల రావు వెల్లడించారు.ఇంతటి సేవలు చేసిన మాజీ ఎమ్మెల్యే సూర్య నారాయణ రెడ్డి ది"కపట ప్రేమ" అంటారా? అని బొడ్డు ముత్యాలరావు మండిపడ్డారు.ఈ సమావేశంలో పలువురు బిసి నేతలు పాల్గొన్నారు.

# రెగ్యులర్ పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి



### స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్




**హనుమకొండ, ఆగస్టు 31:** 398/ వేతనంతో ఉపాధ్యాయులుగా రెండు నుండి 5 సం లకు పైగా పనిచేసి, ఆ తరువాత రెగ్యులర్ వేతనం పొంది, రిటైర్ అయిన వారికి నోషనల్ ఇంక్రి మెంట్లు మంజూరు చేసి, పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించా లని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్ జి పి ఎ టి) వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 398/ వేతనంతో పనిచేసి రిటైర్ అయిన పెన్షనర్ల ప్రత్యేక సమావేశం తుమ్మ వీరయ్య అధ్యక్షతన ఆదివా రం వరంగల్ గిర్మాజీపేట సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో జరుగగా, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ 398/ చాలీ చాలని వేతనంతో పని చేస్తూ విద్యారంగ అభివృద్ధి కొరకు చేసిన కృషిని గుర్తిం చి రిటైర్ అయిన తర్వాత న్యాయం చేయాల్సిన అవసరముందని, వీరితో నియామకమై రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ లో పనిచేసి రిటైర్ అయిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెం ట్స్ తో పెన్షనరీ బెనిఫిట్స్ మంజూరు చేశారని, మన రాష్ట్రంలో కూడా ఆ ప్రయోజనం కల్పించక పోవడం వలన తక్కువ మొత్తంలో పెన్షన్ పొందుతూ, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నా రని తెలిపారు. మానవతా దృక్పథంతో ఈ సమస్యను పరిశీలించి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 50 మంది కి పైగా పెన్షనర్లు పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి సాంబయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి యన్. సదానందం, జిల్లా మాజీ అధ్యక్షులు కర్రు సుధీర్ బాబులు పాల్గొని ప్రసంగించారు. 398/ స్పెషల్ టీచర్ పెన్షనర్ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దూరి పెద్దన్న ఎస్ జి పి ఎ టి జిల్లా ,రాష్ట్ర శాఖలకు తమ ప్రాతినిధ్య లేఖలను అందించి సహకరించ వలసినదిగా కోరారు.ఈ సమావేశం లో ఎం డి మదార్ సాహెబ్, మధు సూదన్ రావు, వీరాస్వామి, కందగట్ల యాదగిరి, కె. కుమారస్వామి, కె. సుధాకర్, జడల చంద్ర శేఖర్, ఎం డి మొహియు ద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సవాళ్లే అభివృద్ధికి సోపానాలు



భారతదేశం ఎప్పుడూ స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరించింది. అది జాతీయ ప్రయోజనాలను ముందుంచి, ప్రపంచ శక్తులతో సంబంధాలను నిర్వహిస్తున్నది. అయితే, ఇటీవలి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, ఆయన అనుసరించిన విధానాలు ఈ సమతుల్యతను పరీక్షకు గురి చేస్తున్నాయి. ట్రంప్ తన రెండో పదవీకాలంలో భారత్– పాకిస్తాన్ మధ్య సంభవించిన యుద్ధాన్ని తాను అడ్డుకున్నానని పదేపదే చెప్పుకుంటున్నాడు. ఇది భారత్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నార్థకం చేసేలా తయారయింది. ప్రధాని నరేంద్ర మోడీ ఈ వ్యాఖ్యలపై స్పందించలేనీ బలహీనతకు పడిపోవడం దేశప్రజలకు ఆశ్చర్యం, విచారాన్ని కలిగించింది. మోడీ మౌనం విపక్షాల విమర్శలకు దారితీసింది. చారిత్రకంగా, భారత్ 'కశ్మీర్' లాంటి సున్నితమైన అంశాల్లో కూడా మూడో దేశాల జోక్యాన్ని ఎన్నడూ అంగీకరించలేదు.1971 ఇండో –పాక్ యుద్ధంలో ఇందిరా గాంధీ అమెరికా ఒత్తిడిని తిరస్కరించి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని సాధించారు. అలాగే, నెహ్రూ కాలంలో స్వతంత్ర అలీన విధానం 'కోల్డ్ వార్' సమయంలో భారత్‌కు ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని, గౌరవాన్ని తెచ్చిపెట్టింది. సోవియట్ యూనియన్‌తోనూ, అమెరికాతో సమానంగా దౌత్యసంబంధాలు కొనసాగించింది. భారత అవసరాలను, ప్రతిష్ఠను కాపాడింది. ఇప్పుడు, 2025లో ట్రంప్ విధానాలు భారత్‌కు కొత్త సవాళ్లను తెచ్చిపెట్టాయి. రష్యన్ ఆయిల్ కొనుగోళ్లపై అసంతృప్తితో అమెరికా భారత ఉత్పత్తులపై 50 శాతం సుంకాలను విధించింది. మొదట 25% ఆగస్టు 1 నుంచి, మరో 25 శాతం అదనంగా 27 నుంచి. ఇది భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నది.గత ఏడాది భారత్ అమెరికాకు 87 బిలియన్ డాలర్ల వస్తువులను ఎగుమతి చేసింది. ఇందులో 55% భారం ఈ సుంకాల దెబ్బకు గురవుతుందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. వస్త్ర పరిశ్రమ, జెమ్స్ అండ్ జ్యువెలరీ, రసాయనాలు, సముద్ర ఉత్పత్తులు, లేబర్ –ఇంటెన్సివ్ సెక్టార్లు తీవ్రంగా నష్టపోతాయి. క్రిసిల్ రిపోర్టు ప్రకారం మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్, ఎంఇఎస్) 45% ఎగుమతులను నిర్వహిస్తాయి. వీటిలో టెక్స్‌టైల్స్ ఎంఎస్ఎంఇ 70% వరకు ఎగుమతులు కోల్పోవచ్చు. ఫలితంగా, భారత జిడిపి గ్రోత్ 0.2 నుంచి 0.6 శాతం తగ్గవచ్చు, నిరుద్యోగం పెరిగే అవకాశం ఉంది. జులై 2025లో నిరుద్యోగ రేటు 5.2 శాతంగా ఉంది. కానీ ఈ సుంకాలు యువతలో నిరాశను పెంచుతాయి.ముఖ్యంగా 'ఐటి లే ఆఫ్', ఎంఎస్ఎంఇ మూసివేతల నేపథ్యంలో. ఈ సమస్యలు మోడీ ప్రభుత్వ విదేశాంగ విధానంపై అనేక ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. గత 11 ఏళ్లలో బిజెపి పాలనలో విదేశీ సంబంధాలు వ్యక్తిగత బంధాలపై ఎక్కువ ఆధారపడ్డాయి. 2019లో హ్యూస్టన్‌లో 'హౌడీ మోడీ', 2020లో గుజరాత్‌లో 'నమస్తే ట్రంప్' ర్యాలీలు మోడీ –ట్రంప్ మధ్య స్నేహాన్ని ప్రదర్శించాయి. కానీ, ఇవి దేశప్రయోజనాలకు బదులు బిజెపి పార్టీ ఇమేజ్‌కు మాత్రమే ఉపయోగపడ్డాయి. ఇప్పుడు, రష్యా నుంచి చవకైన ఆయిల్ కొనుగోళ్లు అమెరికాను రెచ్చగొట్టాయి. భారత్ 2024లో రష్యా నుంచి 53 బిలియన్ డాలర్ల ఆయిల్ కొనుగోలు చేసింది. ఇది గ్లోబల్ మార్కెట్ ధరల కంటే 20– 30 శాతం తక్కువ.అయితే, ఈ లాభాలు సామాన్యులకు ఏమాత్రం చేరలేదు. ముడి ఆయిల్ బ్యారెల్ ధర 80 డాలర్లుగా ఉన్నప్పుడు కూడా పెట్రోల్ లీటరుకు రూ. 110 ఉంది. గత యుపిఎ ప్రభుత్వంలో 150 డాలర్ల ధరకు 60 రూపాయలుగానే ఉండేది. ఈ వ్యత్యాస లాభాలను మోడీ ప్రభుత్వం ప్రైవేట్ రిఫైనరీలు రిలయన్స్, నయారా వంటి కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం భారత ప్రజలను నిలువునా దోచి వాళ్ళ అభివృద్ధి కోసం పంచిపెడుతుందీ అని విశ్లేషకులు చెప్తున్నారు. ఇది మోడీ ప్రభుత్వం వ్యాపార ఆప్తులు అదానీ, అంబానీల కంపెనీలకే లాభాలు తేవటానికి అనుకూలంగా ఉందనే విమర్శలకు దారితీస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వాల విదేశాంగ విధానం దీనికి పూర్తి విరుద్ధం. నెహ్రూ అలీనత్వం ద్వారా భారత్‌ను గౌరవప్రదమైన స్థానంలో నిలిపారు. మన్మోహన్ సింగ్ 2008లో అమెరికాతో అణు ఒప్పందం చేసి ఆర్థిక సంస్కరణలు తెచ్చారు.అప్పుడు రష్యా, అమెరికాతో సమానంగా అశేష ప్రజానీకం అభివృద్ధి కోసమే విదేశాలతో సంబంధాలు కొనసాగాయి.మోడీ పాలనలో మాత్రం పొరుగు దేశాలతో ఉద్రిక్తతలు పెరిగాయి. బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు భారత్‌తో సంబంధాలు చెడిపోయాయి. అవి పూర్తిగా భారత్ పట్ల శత్రుభావనలో ఉన్నాయి. ఇటీవల ట్రంప్ సుంకాలు భారత్‌ను చైనా, రష్యాల వైపు నెట్టాయి. షాంఘై సహకార సంస్థ సమావేశం (ఎస్‌సిఇఒ) మోడీ, –పుతిన్, జీ –జిన్‌పింగ్ సమావేశాలు ఇందుకు సాక్ష్యం. ఇది మల్టీపోలార్ వరల్డ్ భారత్ స్వతంత్రతను చూపుతుంది. కానీ ఇప్పుడు మోడీ అమెరికా ఒత్తిడికి లొంగకుండా ఉండటం కీలకం. ఈ సుంకాలు భారత్‌కు ఒక అవకాశంగా మారవచ్చు.'మేక్ ఇన్ ఇండియా'ను బలోపేతం చేసి, డొమెస్టిక్ మార్కెట్‌పై దృష్టిపెట్టాలి. అమెరికా బదులు ఆసియా, ఆఫ్రికా మార్కెట్లను అన్వేషించి, ఎగుమతులను వైవిధ్యపరచాలి. రష్యన్ ఆయిల్ కొనుగోళ్లను క్రమంగా తగ్గించి, ప్రత్యామ్నాయాలు చూడాలి. ఇది ఇండియా ఆయిల్ బిల్‌ను 9–12 బిలియన్ డాలర్లు పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక స్థిరత్వాన్ని తెస్తుంది. మోడీ ప్రభుత్వం విదేశాంగ విధానాన్ని వ్యక్తిగత ఇమేజ్ నుంచి దేశీయ ఆర్థిక ప్రయోజనాల వైపు మళ్లించాలి. ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా మారాలంటే, సుంకాల యుద్ధాల నుంచి నేర్చుకుని, సమగ్ర వ్యూహాలు రూపొందించటం అవసరం. ఇది భారత్ స్వతంత్రతను బలోపేతం చేస్తుంది. కానీ పాలకుల అసమర్థత వల్లే దేశాన్ని తాకట్టు పెట్టే స్థితి (దుస్థితి) మన దేశానికి రాకూడదు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తురాలికి మానవతా స్వచ్ఛంద సంస్థ ఆర్థిక సహాయం



**పులివెందుల ఆగస్టు 31:–** మానవత నెలవారి సమావేశము ఆదివారం ఉదయము ఎనిమిదిన్నర గంటలకు గీతా మందిరము నందు మానవత ప్రెసిడెంట్ జి చంద్రశేఖర రెడ్డి అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథులు గా టి పుల్లారెడ్డి ,హార్టికల్చర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు మరియు ఆర్ నాగరాజు హాజరైనారు. మానవత చైర్మన్ డివి కొండారెడ్డి ప్రసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి సంస్థ యొక్క ఉద్దేశములను సంస్థ చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. సభ్యత్వ నమోదుకు సెప్టెంబరు 15వ తేదీ గడువుగా ప్రకటించి 600 ల సభ్యత్వం లను పూర్తి చేయుటకు అందరూ సహకరించవలసినదిగా కోరడమైనది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ సమాజములో మానవతా విలువలను పెంపొందింప చేయవలసినది గా మరియు పర్యావరణ పరిరక్షణ ,రక్తదాన శిబిరములను ఏర్పాటు చేయవలసినదిగా సూచించారు. మహేశ్వరరెడ్డి మరియు కృష్ణారెడ్డి మానవత సంస్థ యువతకు ప్రాధాన్యం ఇచ్చి వారి సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేయవలసినదిగా సూచించడం జరిగింది.ఈ సమావేశంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఎస్ నజ్మీయ ఎనిమిదవ తరగతి విద్యార్థినికి చికిత్స ఖర్చులకు గాను మానవత సంస్థ మరియు మానవతామూర్తులు కలిసి 17వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ముఖ్య అతిథులను శాలువా మెమెంటులతో మానవతా సంస్థ సత్క రించింది.సమావేశానికి హాజరైన సభ్యులకు కీర్తిశేషులు వెన్నపూస శ్రీనివాసరెడ్డి రిటైర్డ్ ఎంఈఓ గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అల్పాహారమును ఏర్పాటు చేశారు. సమావేశము జాతీయ గీతాలాపన తోముగిసినది.

# పులివెందులకు మాజీ సీఎం వైఎస్ జగన్




**పులివెందుల టౌన్ ఆగస్టు 31:**వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడు రోజులపాటు తన నియోజకవర్గ మైన పులివెందులలో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. వైఎస్ జగన్ సెప్టెంబర్ 1వ తేదీ సోమవారం మధ్యాహ్నం పులివెందుల చేరుకోనున్నారు. అనంతరం భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలుసుకుని, రాత్రికి తన నివాసంలో బస చేస్తారు.సెప్టెంబర్ 2వ తేదీ మంగళవారం ఉదయం ఆయన ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ చేరుకుని తన తండ్రి, దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా పుష్పాంజలులు అర్పిస్తారు. ఆ తరువాత లింగాల మండలం అంబకపల్లిలో గంగమ్మకుంట వద్ద నిర్వహించే జలహారతి కార్యక్రమంలో పాల్గొననున్నారు. తరువాత తిరిగి పులివెందుల చేరుకుని, క్యాంప్ కార్యాలయంలో ప్రజలతో భేటీ అవుతారు. రాత్రికి అక్కడే బస చేసి, సెప్టెంబర్ 3వ తేదీ ఉదయం తిరుగు ప్రయాణం అవుతారని పార్టీ ప్రకటనలో పేర్కొంది.

# ఎంపీటీసీ, జడ్పీటీసీల ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదల




**హైదరాబాద్ ఆగస్టు 31:–** సెప్టెంబరు 10వ తేదీ నాటికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓటర్ల, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురించాలని ఆదేశిస్తూ కలెక్టర్లకు ఉత్తర్వులు జారీసెప్టెంబరు 6న ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల వారీగా ఓటర్ల, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాలు ప్రచురించాలిసెప్టెంబర్ 6 నుంచి 8 వరకు అభ్యంతరాలు, వినతుల స్వీకరించాలి8న జిల్లా స్థాయిలో కలెక్టర్లు, మండల స్థాయిలో ఎంపీడీవోలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలి9న అభ్యంతరాలు, వినతులు పరిష్కరించాలి10న తుది ఓటర్ల, తుది పోలింగ్ కేంద్రాల జాబితాలు ముద్రించాలి

# ప్రజా సమస్యలే కాదు, ప్రజల ఆరోగ్యం కూడా నాకు ముఖ్యమే

## ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష



**ప్రొద్దుటూరు ఆగస్ట్ 31:–**ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు అటు ప్రభుత్వాన్ని ఇటు ప్రభుత్వ అధికారులను ప్రశ్నిస్తూ? ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా తనకిచ్చిన బాధ్యతలను నిర్వర్తిస్తూ మరో ప్రక్క ప్రజాసేవలో తనదైన రీతిలో సేవా మార్గాన్ని ఎంచుకున్నారు ఎస్. ఇర్ఫాన్ భాష. ఒక ప్రక్క నాయకునిగా ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తూనే మరో ప్రక్క ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందుతున్నాడు. ఇప్పటికే పలు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించిన ఇర్ఫాన్ భాషా తాజాగా ఆదివారం ఉదయం ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని రాజుపాలెం మండలం వెలవలి గ్రామంలోని పాత సచివాలయం నందు హెూలీ స్టిక్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంప్ వెలవలి గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేశారు. క్యాంపు నందు ఉచితంగా మధుమేహం, రక్తపోటు తదితర పరీక్షలతో పాటు దీర్ఘకాలికంగా పలు వ్యాధులు, సమస్యలతో బాధపడుతున్న వారికి సలహాలు సూచనలు డాక్టర్లు ఇచ్చారు. ఇందులో భాగంగానే గ్రామ వాసులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాషా మాట్లాడుతూ, ఇలాంటి మెడికల్ క్యాంపులు గ్రామాలలో ఏర్పాటు చేయటం వలన ప్రొద్దుటూరుకు వైద్య పరీక్షల నిమిత్తం రాలేకపోతున్న పేద ప్రజలకు తోడ్పాటునందించడమే కాకుండా, దీర్ఘకాలికంగా వారిని బాధ పెడుతున్న ఆరోగ్య సమస్యలకు డాక్టర్లచే సూచనలు సలహాలు ఇప్పించటం వలన అనిస్థితి నుండి వారిని కాపాడిన భారం అవుతామని ఆయన అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉచిత మెడికల్ క్యాంప్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

# పోలీస్ శాఖకు మీరు అందించిన సేవలు చిరస్మరణీయం

## పదవీ విరమణ తర్వాత ఆరోగ్యంపై దృష్టి సారించాలి: ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్



**కడప ఆగస్టు 31:–** దాదాపు 40 ఏళ్ళ క్రితం ఉన్నప్పటి పరిస్థితులను ధీటుగా ఎదుర్కొంటూ, క్రమశిక్షణ, అంకితభావంతో నాలుగు దశాబ్దాలపాటు నిర్విరామంగా సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆగస్టు నెలాఖరున పదవీ విరమణ పొందిన సిబ్బందిని ఆదివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్.పి మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలో ప్రత్యేక స్థానంలో ఉండడానికి మీలాంటి సిబ్బంది సేవలు కీలకమన్నారు. ఎలాంటి సెల్ ఫోన్లు, కమ్యూనికేషన్ లేని రోజుల్లో కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహించడం మామూలు విషయం కాదని, ఎన్ని ఇబ్బందులున్నా, సమస్యలున్నా బాధ్యత అనేది పోలీస్ శాఖలో సమస్యలను అధిగమించేలా చేస్తుందన్నారు. పోలీస్ శాఖలో సమాజానికి అత్యంత సన్నిహితంగా మెలిగే వ్యక్తి కానిస్టేబుల్ అని, కానిస్టేబుల్ పోలీస్ శాఖకు వెన్నెముక లాంటి వారని అభివర్ణించారు. వ్యక్తిగత జీవితాన్ని, వృత్తిగత జీవితాన్ని సంతులనం చేసుకుంటూ పిల్లలను ఉన్నతస్థాయిలో తీర్చిదిద్దడం సంతోషంగా ఉందన్నారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్.పి సూచించారు. పదవీ విరమణ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న వారి జీవిత ఘట్టంలోని విశేషాలు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, పొందిన అభినందనలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రదర్శించిన ఆడియో విజువల్ ప్రదర్శన ఆహుతులను విశేషంగా అలరించింది. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ లను జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య , ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాసరావు ఆర్.ఐ లు వీరేష్, టైటస్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఈ.సి మెంబర్ ఏప్రిన్, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.పదవీ విరమణ సన్మానం పొందిన వారు ఎ.శివనాగేంద్ర కుమార్ , ఎస్.ఐ, డి.సి.ఆర్.బి, కడప.ఎ.వి రమణయ్య, ఎ.ఎస్.ఐ, కమలాపురం పి.ఎస్‌బి.శ్రీనివాసులు, ఎ.ఆర్.హెచ్.సి 1065, డి.ఎ.ఆర్, కడప.

# కళ్లు, చెవులు ఉన్నా.. వైసీపీ నాయకులు చూడరు, వినరు


## సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ హిట్ అని మహిళలంటున్నారు


## స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభలో ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం ఆగస్ట్ 31:–**వైసీపీ నాయకులకు కళ్లు, చెవులు ఉన్నా... కనపడలేదు, వినపడలేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సూపర్ సిక్స్ – సూపర్ హిట్ పేరుతో అనంతపురం రూరల్ మండలం పాపంపేటలో స్త్రీశక్తి పథకం విజయోత్సవ ర్యాలీ అనంతరం సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలతో కలిసి పాపంపేట జియో ఆఫీస్ నుండి జొన్న ఐరన్ మార్ట్ వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళలంతా సూపర్ సిక్స్–సూపర్ హిట్ అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతపురం రూరల్ మండలంలోని డ్వాక్రా మహిళలకు 23కోట్ల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. మండల పరిధిలో మొత్తం 236సంఘాలు ఉండగా.. 1700మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు అమలు చేసి ధైర్యంగా ప్రజల్లోకి వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ మహిళను కదిలించినా సంతోషం కనిపిస్తోందన్నారు. మహిళల విద్యాభివృద్ధికి 2004 లోనే సైకిళ్లను పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలు ఇస్తున్నాయని.. సూపర్ సిక్స్ అని చెప్పి, సూపర్ హిట్ చేసి చూపించామన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ఒకేసారి వెయ్యి పెంచి 4 వేల రూపాయలు పింఛన్, ఇంట్లో ఎంతమంది ఉన్నా అందరికీ తల్లికి వందనం కింద 13వేల ఆర్థిక సాయం, అన్నదాత సుఖీభవ మొదటి విడతగా 7 వేలు, దీపం పథకం కింద ఉచితంగా మూడు సిలిండర్లు, మెగా డీఎస్సీ ద్వారా 16వేల 347 టీచర్ పోస్టులు ఇచ్చామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంలో చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. మహిళలకు ఎప్పుడూ లేని విధంగా రుణాలు ఇస్తున్నారని సునీత అన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి పనులు చేస్తుంటే సైకో జగన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు ఇష్టమొచ్చినట్టు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏ రోజైనా ధైర్యంగా ఇలా జనంలోకి వచ్చారా అని నిలదీశారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రభుత్వం పై నిత్యం విష ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మేము పథకాలు ఇచ్చామో లేదో మీ ఇంట్లో పని చేసే వారిని అడిగినా చెబుతారన్నారు. పార్టీలకతీతంగా ఇప్పటికే అన్ని పథకాలు అమలు చేస్తున్నామని.. త్వరలోనే ప్రతి మహిళకు 1500అందించే పథకం కూడా ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సునీత మహిళలతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గం మార్గంలో కురుగుంట వరకు మహిళలతో మాట్లాడుతూ జీరో ఫేర్ టికెట్ తీసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలతో వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వలన ఎంత మేర మీకు లబ్ధి కలుగుతోందన్నది ఆరా తీశారు. మహిళలు ఈ పథకంపై సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా.. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు...

# సాంఘిక దురాచారాలపై వేమన పదునైన సాహిత్యం





**ఉరవకొండ ఆగస్టు 31:–** నాటి సాంఘిక దురాచారాలపై కత్తిగట్టి తన కవిత్వంతో సమాజంలో నవయుగ చైతన్యం తెచ్చిన ప్రజా కవి యోగివేమన. తెలుగు సాహిత్యపు వెలుగు రేఖ. సమాజంలోని మంచి చెడుల్ని జీవిత సత్యాలను తెలియజేసినమహాయోగి. మట్టిలో పుట్టిమహోన్నత శిఖరాలను అందుకున్న మానవతామూర్తి.మనుషుల మధ్య తిరుగుతూనే మానవ జీవిత సత్యాలను నిత్యాన్వేషణతో దర్శించి విమర్శించిన వివేకి వేమన. తన పద్యాలను ఆటవెలది చందస్సులో అలవోకగా లోకానికి అందించారు. మాలవాని నేల నిందిక నేల మొదటి కావాలని నాటి కులతత్వంపై ఈటెల్లాంటి పదాలను వేమన రాశారు. వేమన పుట్టుపూర్వోత్తరాలు చరిత్రకారుల్లో అనేక సందేహాలు ఉన్నాయి. కొందరు సర్కారీ ప్రాంతం వాడని మరికొందరు రాయలసీమ వాసి అనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వేమన పుట్టిన ఊరు కొండవీడు అన్న ప్రచారం ఉంది. కడప జిల్లా సంతూర్ వాసి అని, కర్నూలు వాసినే అనే భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఏ ప్రాంతం వ్యక్తి అయిన ఈయన సాహిత్యం నిద్రపోతున్న సమాజాన్ని తట్టి లేపింది. వేమన సూక్తి రక్త కరణం అనే పీఠికలో కొన్ని విషయాలను ఆయన గురించి ప్రస్తావించారు. క్రీస్తు శకము 13 28– 14 28 మధ్య కొండవీటి రెడ్డి రాజు చివరి పాలకుడు రాచి వేమారెడ్డి పాలన సాగిస్తుండేవాడు. ఆయన సోదరుడైన వేమన యుక్త వయసులో వేశ్యా లోలుడుగా మారినట్లు చరిత్ర చెబుతోంది. ఆ తరువాత విష ప్రయోగం కారణంగా అడవుల్లో అపస్మారక స్థితిలో ఉన్న వేమనను అభిరాముడు అన్న కౌసల్య రక్షించాడు. అభిరాముడు లంచిక శివయోగి అనే యోగి పొంగవుని సేవిస్తుండేవాడు. ఉపదేశం పొందిన వేమన సంసార జీవితాలపై విరక్తి చెందిన సమాజాన్ని సంస్కరించ డానికి తన వంతు ప్రయత్నాలు మొదలుపెట్టాడు. అభ్యుదయ కవిత్వాన్ని నాటి ప్రజలకు బోధిస్తూ అనంతపురం జిల్లా కదిరి తాలూకా గాండ్లపెంట మండలం కటారుపల్లి లో సమాధి అయ్యాడని చారిత్రిక ఆధారాలు చెబుతున్నాయి.–వేమన పద్యాలు వెలికి తీయడంలో సిపి బ్రౌన్ కృషి– వేమన పద్యాలను వెలికి తీసేందుకు కృషి చేసిన వ్యక్తి సిపి బ్రౌన్ అని చెప్పొచ్చు. ఈయన పద్యాలను క్రీస్తుశకం 18 29వ సంవత్సరంలో ప్రచురించారు. క్రీస్తు శకం 18 39 లో 12 పద్యాలను రెండవసారి అచ్చు వేయించారు. వేమన పద్యాలను ఆంగ్ల భాషలోకి అనువదించాడు. వేమన పద్యాలు సంస్కృత, తమిళ కన్నడ భాషల్లోకి అనువదించబడ్డాయి. పామరులకు అర్థమయ్యేలా సాహిత్యం. పామరు లకు వేదం చెప్పిన వేమన తన నోటి నుంచి వచ్చే మాట పండితులకు పామరులకు సైతం అర్థమయ్యే రీతిలో బోధించారు. రాత్రి బొమ్మ కేళా,రంగేలా వలవలు, గుడిలో గోపురాలుకుంభములకు కూడు, గూడు తాను కురున దేవుడు విశ్వదాభిరామ వినురవేమ అని దేవరతా రాధనను ఖండించారు. ఆయన నుంచి వెలువడిన పద్యాలలో ఉప్పు కర్పూరంబు నొక్క పోలికనుండు, చిత్తశుద్ధి లేని శివ పూజ ఎలా రా, ఎలక తోలు తెచ్చి ఏడాది ఉతికినా, చెప్పులోని రాయి, చెవిలోని జోరీగ లాంటివినేటికీ సమాజంలో ప్రజల నోళ్లలో నానుతున్నాయి. కాగా విగ్రహ పూజను వ్యతిరేకించిన వేమనకు నేటి సమాజంలో ఆలయాలు కట్టించి పూజలు జరిపిస్తుండటం గమనార్హం. కటారుపల్లిలోని వేమన ఆలయం అభివృద్ధి కోసంరూ.1.40 పనులు చేపట్టింది. సందర్శకుల కోసం వేమన ఆలయం వద్దవెన్నెల రెస్టారెంట్, వీడిది గదులు, గ్యాలరీ, వేమన సమాధి, ఉద్యానవనాలను శోభాయ మానంగా రూపుదిద్దారు.మాలపాటి శ్రీనివాసులు. మన జనప్రగతి, ఉరవకొండ

# అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ముందంజ

**హైదరాబాద్, ఆగస్టు 31:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రాష్ట్ర భట్రాజు సంఘం అన్ని కార్యక్రమాలలో ముందంజలో ఉందని తెలంగాణ భట్రాజు సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, ప్రతికంఠం పూర్ణచందర్ రాజు తెలిపారు.కులం సంఘంలో వివిధ అనుబంధ సంఘాలను ఏర్పాటు చేశామని విద్యా ఉపాధి కమిటీని వేసి మేధావులైన కుల బంధువులతో ఇంజనీరింగ్ విధ్యార్ధులకు వారి తల్లిదండ్రులకు ప్రతి శనివారం గూగుల్ మీట్ ద్వారా నలభై మూడు వారాలుగా నిర్విరామంగా తరగతులు నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు వివిధ రకాల శిక్షణలు తరగతులు నిర్వహిస్తున్నామని, బీద ఇంజనీరింగ్ విద్యార్థులకు ల్యాబ్ టాప్ లను పంపిణీ చేసామన్నారు. సాహిత్య కమిటీ వేసి కవులందరిని వెలికితీసి కవి సమ్మేళనం గ్రూపు ఏర్పాటు చేసి ప్రతి ఆదివారం డెబ్బది రెండు వారాలు గా గూగుల్ మీట్ ద్వార కార్యక్రమాలు




నిర్వహిస్తున్నామని, చిన్నారులకు శ్లోకాలు పద్యాలు, నృత్య పోటీలు, ఏర్పాటు చేశామని, సంఘీయులైన డాక్టర్ లందరిని ఏకంచేసి వారితో ఆరోగ్యపరమైన సలహాలు సూచనలు తెలుపుతున్నారని,పెద్దల కమిటీ ఏర్పాటు చేసి సంఘీయులలో వున్న తగాదాలు పరిష్కారం చేస్తున్నామని,సాంస్కృతిక కమిటీ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, క్రీడలు, న్యాయ సలహాలు తదితర అంశాలపై శ్రద్ద చూపుతున్నామని, మూడు మాసాలకు ఒకసారి రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో చర్చిస్తున్నామని, ఐకమత్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రతి సంవత్సరం ఉగాది పురస్కారుల భాగంగా కవి సమ్మేళనాలు, పురస్కారాలు విద్యార్థులకు ప్రోత్సాహకాలు, బీద విద్యార్థులకు ఆర్థిక సహకారం భట్రాజు సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, కరోనా సమయం లో ఇబ్బంది లో వున్నా కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించామని తెలిపారు.ప్రస్తుతం కామారెడ్డి వరద బాధిత భట్రాజు కుటుంబాలకు ఆర్థిక సహకారం అందించటానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. డిసెంబరు జనవరి మాసంలో రాష్ట్ర మహాసభ ఏర్పాటు చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని, ఇంజాపూర్ లో సంఘ కార్యక్రమాలు నిర్వహించు కోవటానికి సంఘం సభ్యుల చే విరాళాల ద్వార సంఘ భవనం నిర్మించుకుందామని సంఘ కార్యక్రమాలకు సహకరిస్తున్న కుల బంధువులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ప్రతి ఒక్కరూ సంఘ సేవ లో పాల్గొనాలని మనం సంపాదించిన దాంట్లో 10 శాతాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించాలని ఆపదలో ఉన్న కుల బంధువులను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని ఈ సందర్భంగా తెలిపారు.

## అడ్మిషన్లు సద్వినియోగం చేసుకోవాలి

● ప్రిన్సిపాల్ మేకల రమేష్



**చిట్యాల, ఆగస్టు 31:** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల కళాశాలలో ( మోడల్ స్కూల్ ) అడ్మిషన్లు పొందేందుకు చిట్యాల మండలంలోని విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు. ఇంటర్. ఫస్టియర్ ఎంపీసీ. బైపిసి .సిఇసి గ్రూపుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పూర్తి సమాచారం. కోసం 9885666783 ఈ నెంబర్ ద్వారా కోసం తెలుసుకోగలరని ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఫీల్ గుడ్ హెూమ్స్ కమ్యూనిటీ హాల్‌లో గణేష్ నవరాత్రి పూజలు

**హాజరైన స్త్రీ శక్తి మహిళలు**






**హైదరాబాద్, ఆగస్టు 31:** రాజేంద్ర నగర్ గంధం గూడ ఫీల్ గుడ్ హెూమ్స్ కమ్యూనిటీ హాల్ లో అంగరంగవైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా యువత కు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్ గుడ్ హెూమ్ అసోసియేషన్ అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం భాద్రపద మాసం లో ప్రతి కుటుంబానికి అష్టైశ్వర్యాలు కలగాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని విఘ్నాలను తొలగించే ఆ గణనాథుని పూజించడం వల్ల విజయాలు పొందుతామని, కాలనీలో నివసిస్తున్న ప్రజలందరూ గణేష్ పూజా కార్యక్రమాల్లోను, అన్నదానం కార్యక్రమాల్లోను ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆ గణనాథుని ఆశీస్సులు అందరికీ ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్ గుడ్ హెూమ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజు, సంయుక్త కార్యదర్శి దిలీప్, మరియు సుదర్శన్ రావు, లక్ష్మయ్య శ్రీనివాస్, మరియు సినీ ఆర్టిస్ట్ పొట్టేలు శ్రీనివాసరావు, సినీ రచయిత తిరునగరి స్వామి, స్త్రీ శక్తి మహిళలు, యువత ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆ ఫామ్ హౌస్ నా సొంతం.... ఆక్రమణ చేసింది కాదు

● అధికారులు ప్రజల,నాయకుల పట్ల చిత్తశుద్ధితో మెలగాలి ● బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఈ విధమైన అధికారుల ఒత్తిడులు తప్పవా.. ● పైతర సాయి కుమార్ బిఆర్ఎస్ నాయకులు.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** సంగారెడ్డి జిల్లా ఆందోళ్ నియోజకవర్గం మునిపల్లి మండలం పోల్కంపల్లి గ్రామంలోబి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పైతర సాయికుమార్ కు సంబంధించి అక్రమంగా ఫామ్ హౌస్ (ఫార్మర్ హౌస్ ) నిర్మించడం జరిగిందని గ్రామపంచాయతీ పోల్కంపల్లి కార్యదర్శి ద్వారా ఎంపీడీవో ఒత్తిడితో నోటీస్ పంపడం జరిగింది.కానీ ఆ ఫామ్ హౌస్ నా సొంతం అని అక్రమంగా నిర్మించలేదు సక్రమంగానే నిర్మించడం జరిగింది అని ఆయన అన్నారు. గత కొన్ని రోజులుగా కొంత మంది తనపై లేని పోనీ ఆరోపణలు చేస్తున్నారని వాపోయారు.ఆ ఫామ్ హౌస్ గత 18 సంవత్సరాల క్రితం అక్కడ నా సొంత పట్టా భూమిలో సుమారు 100 గజాల ఏరియాలో సీసీ తో స్లాబ్,50 గజాలు రేకులతో కన్స్ట్రక్షన్ నిర్మాణం చేయడం జరిగింది.తరువాత రేకులతో ఓపెన్ హాల్ నిర్మాణం పశువుల కోసం చేసి ఉన్నాను.అట్టి నిర్మాణం సమయంలో గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి పర్మిషన్లు తీసుకునే అవసరం లేకుండా ఉండేది.అట్టి నిర్మాణం తర్వాత సుమారు,16 సంవత్సరాల క్రితం సింగిల్ ఫేస్ విద్యుత్ సప్లై కోసం ప్రభుత్వ అధికారుల అనుమతితో తీసుకోవడం జరిగింది.ఫామ్ హౌస్ నా వ్యక్తిగత అవసరాల కోసం వాడుకుంటున్నాను నేను ఎవరికి కిరాయికి గాని కమర్షియల్ గ కానీ వాడుకోవడం లేదు.అలాంటప్పుడు అక్రమ నిర్మాణం ఎలా అవుతుందో అధికారులు చెప్పాలి.అయినా పన్ను కట్టలేదు అని అంటున్నారు అధికారులు మెజర్మెంట్ చేసి పన్ను కట్టమని ఇప్పటివరకు నాకు ఏ రకంగా కూడా తెలియజేయలేదు అలా తెలియజేస్తే కచ్చితంగా పన్నుచెల్లింపు జరుగుతుంది.అక్కడే ఫామ్ హౌస్ లో నూతన కన్స్ట్రక్షన్ కోసం సంవత్సరం క్రితం 10 గుంటల భూమిని నాన్ అగ్రికల్చర్ కింద సమకూర్చుకోవడం జరిగింది.కానీ కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఒత్తిడి మేరకు పనిచేస్తే అది అధికారులకు మంచిది కాదు.ఎప్పుడు ఎవరికి అధికారం శాశ్వతం కాదు.అయినా మండలంలో అనుమతి లేకుండా కాంగ్రెస్ నాయకుల ఫామ్ హౌస్ లు ఇతర వ్యక్తుల ఫామ్ హౌస్ లు చాలా ఉన్నాయి.అసైన్డ్ భూమిలో ఇండ్ల నిర్మాణాలు ఉన్నాయి. ఒకవేళ మీకు తెలియకపోతే నేనే పేర్లతో సహా లిస్ట్ పంపుతాను.కాంగ్రెస్ నాయకుల ఫామ్ హౌస్ లకు కూడా నోటీసులు ఇవ్వగలరా..! బి ఆర్ ఎస్ పార్టీ లో నేను పనిచేస్తున్నామని రాజకీయంగా నన్ను ఎదుర్కోలేక చెత్త రాజకీయాలతో బిఆర్ఎస్ పార్టీని నన్ను వ్యక్తిగతంగా బద్నాం చేయాలని చూస్తే అది మంచిది కాదు అని అన్నారు.ఏ విషయంలో అయినా అధికారులు నిత్పక్షపాతంగా వివరిస్తే బాగుంటుందని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు. ముఖ్యంగా కొన్ని మీడియా మాధ్యమాల్లో,సోషల్ మీడియాలో నా గురించి తప్పుడు ప్రచారం చేశారనే ఉద్దేశ్యం తోనే నేను ఈ ప్రకటన చేయడం జరిగింది అని ఆయన చెప్పారు.



## హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలుగా కల్వకుంట్ల కవిత

● శ్రీరాంపూర్‌లో జరిగిన హెచ్ఎంఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక ● నాయిని నర్సింహారెడ్డి తర్వాత హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్ష పదవి ఎన్నికైన రెండో బీఆర్ఎస్ నేత కవిత



**శ్రీరాంపూర్, ఆగస్టు 31:** సింగరేణిలోని హెచ్ఎంఎస్ (ది సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్) గౌరవ అధ్యక్షురాలిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో నిర్వహించిన హెచ్ఎంఎస్ జనరల్ బాడీ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ కవిత ను గౌరవ అధ్యక్షురాలుగా ఎన్నుకుంటున్నట్లు ప్రతిపాదించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో ప్రధాన తీర్మానాలు పాత విఆర్ఎస్ స్కీమ్ ని పునరుద్ధరించడం, వేలంపాట లేకుండా తెలంగాణ బొగ్గు బ్లాక్లను సింగరేణి కేటాయించడం, సింగరేణి కార్మికులకు పెర్క్వరియంబర్స్మెంట్ క్రింద ఐటీ రిటర్న్ ఇప్పించడం, సింగరేణిలో అలియాస్ నేమకనిపించడమారుపేరుల సమస్యతో) బాధపడుతున్న కార్మికులను వన్ టైం సెటిల్మెంట్ కింద క్రమబద్ధీకరించడం, అనారోగ్య సమస్యలతో అండర్ గ్రౌండ్ అన్ఫిట్ అయి సర్ఫేస్ ఫిట్ తీసుకున్న సింగరేణి కార్మికునికి బేసిక్ ప్రొటెక్షన్ మరియు సూటబుల్ జాబ్ ఇప్పించడం, కార్మికులకి సొంత ఇంటి పథకం అమలు చేయడం, సింగరేణిలో పెండింగ్ విజిలెన్స్ కేసులను క్రమబద్ధీకరించడం,జైపూర్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న భూనిర్వాసితులకు రెగ్యులరైజ్ చేయడం, సింగరేణి కార్మికులకు కంపెనీ లాభాల వాటా 35% ఇప్పించడం, సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్ కి కంపెనీ లాభాల్లో 10% వాటా ఇప్పించడం,సింగరేణిలో పనిచేస్తున్న మహిళలకి వాళ్ళ విద్యార్హతకి తగిన ఉద్యోగాలు కనిపించడం ఈ సమావేశంలో తీర్మానాలు చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలి

● ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం నోచుకోని కార్మికులు ● కార్మికులకు సబ్బులు, నూనెలు, బెల్లం, యూనిఫామ్ ఇవ్వాలి.

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 31:** గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం నోచు కోని గ్రామపంచాయతీ కార్మికులని కార్మికులకు అనేక ఇబ్బందులు ఉన్న పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కార్మికులకు సబ్బులు, నూనెలు, బెల్లం, యూనిఫామ్ పనిముట్లు ఇవ్వాలి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈరోజు సీఐటీయూ ఆధ్వర్యంలో సంగారెడ్డి మండలంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు చాలీచాలని వేతనాలతో



జీవనోపాధి గడుపుతున్నారని అన్నారు కార్మికులకు వేతనాలు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కొన్ని గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు కార్మికులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు కార్మికులకు ఇబ్బంది పెడుతున్న గ్రామపంచాయతీ కార్యదర్శుల పైన చర్య తీసుకోవాలని ఆయన అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు అతి తక్కువ వేతనంతో కష్టపడి పనిచేసి వర్షాకాలంలో కూడా గ్రామంలో ఎలాంటి అంటి వ్యాధులు సోకకుండా గ్రామాన్ని శుభ్రంగా చేస్తున్న కార్మికులకు మాత్రం రెండు నెలల నుండి వేతనాలు అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని ఈఎస్ఐ పిఎఫ్ అమలు చేయాలని సభ్యులు బెల్లం నూనె రెగ్యులర్గా ఇవ్వాలని కోరారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం పెంచుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు దాటిన వేతనాల కోసం మాట్లాడడం లేదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి లేనిపక్షంలో ఈ ప్రభుత్వం పైన పోరాటం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు వీరేశం మల్లేశం రాజు సునీల్ శాంతమ్మ మల్లమ్మ సురేష్ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీకి పోస్టుకార్డుల ఉద్యమం

● తెలంగాణ ఉద్యమకారుల ఫోరం..

**మహబూబాబాద్ ఆగస్టు 31:** బాలాజీ పేట గ్రామములో ఇరువై ఐదు మంది ఉద్యమకారులతో పోస్ట్ కార్డు ఉద్యమము జరిగింది.ఈ ఉద్యమము గుండగాని రామనాదం మండల ప్రదానకార్యదర్శి, సమక్షంలో ఘనంగా జరిగింది.ముఖ్య అతిధిగా సోమారపు వీరస్వామి రాష్ట్ర కార్యదర్శి, బయ్యారం మండల అధ్యక్షులు అడిదల వీరబద్రం మహబుబాబాద్ జిల్లా బాద్యులు రంగశాయి పేట వాసి సురకంటి పద్మయ్యలు పాల్గొన్నారు.వీరస్వామి మాట్లాడుతూ ఈ పోస్టుకార్డు ముఖ్య ఉద్దేశం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ నిర్ణయం మెరకు రాహుల్ గాంధీకి ఫోస్టు కార్డు ద్వారా విన్నవించువిన్నపము ఏమనగా గతంలో మీరు ఆరు గ్యారెంటీ లల్లో మా ఉద్యమకారులకు 2023 కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో బాగంగా మెనోపెస్టోలో పెట్టి ఇచ్చిన హామీలను 250 చ.గజాల ఇంటి స్థలం భూమి మరియు 25000 వేల రూపాయల ఫెంక్షన్ అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రాష్ట్ర కమిటీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డిమాండ్ ఏమనగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి వెంటనే ఒక కమిటీ వేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులను జారీచేయాలి. జార?ండ్ తరహాలో సంక్షేమ పథకాలల్లో నిదులు ఉద్యమకారులకు 20/-శాతం బస్సుపాస్ దవాఖానలల్లో ఉచిత ట్రీట్మెంట్,రాయితీలు కల్పించాలి.వెంటనే ప్రకటించాలి.పిట్టల వీరన్న,గుగులోత్ భీముడు,ఎల్బుల యాలాద్రి, ఎస్. కె జాని, పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా అసెంబ్లీ సమావేశాలు
# రేవంత్ సర్కార్‌పై కేపీ వివేకానంద ధ్వజం



హైదరాబాద్ : తూతూ మంత్రంగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద నిప్పులు చెరిగారు. అసెంబ్లీ సమావేశాలను పక్కనపెట్టి సీఎం కేరళ పర్యటనకు వెళ్లడం.. వారికి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుందన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో కేపీ వివేకానంద మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో ఏ బిల్లులు పెడతారో స్పష్టత ఇవ్వలేదు. రాష్ట్రంలో వరదలతో, యూరియా కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక మీద సాయంత్రం చర్చ ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కాళేశ్వరం మీద చర్చ పెడతామంటున్నారు. ఖర్చుతో కూడుకున్న అసెంబ్లీ సమావేశాలను పట్టించుకోకుండా సీఎం కేరళకు వెళ్లారు. పుస్తక ఆవిష్కరణ కోసం ఫ్లైట్ బుక్ చేసుకొని మరి సీఎం కేరళకు వెళ్లారు అని కేపీ వివేకానంద మండిపడ్డారు.కేసీఆర్ వల్లే బీసీ రిజర్వేషన్ ఆగిపోయిందని నిందలు వేశారు. ఇప్పుడు కాళేశ్వరం మీద నిందలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. తూతూ మంత్రంగా సమావేశాలను నడుపుతున్నారు. హైకోర్టు మొట్టి కాయలు వేసిన తరువాతే కాళేశ్వరం కమిషన్ నివేదికను సభ్యులకు ఇచ్చారు. ఇరిగేషన్ మినిష్టర్ వారి మంత్రులకు ఎమ్మెల్యేలకు నిన్న ట్రైనింగ్ ఇచ్చి బీఆర్ఎస్‌ను ఎలా ఎదుర్కోవాలో ట్రైనింగ్ ఇచ్చారు. మాకు మాత్రం 665 పేజీల నివేదికను చూసే సమయం లేకుండా చేశారు. నిన్న రాత్రి వరకు ఎజెండా చెప్పకుండా డిలే చేశారని కేపీ వివేకానంద ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వరద కారణంగా ఇబ్బంది పడుతున్నారు. రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి సమయంలో మేమంతా అసెంబ్లీకి వచ్చాము. ఇలాంటి సమయంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రక్కన పెట్టి కేరళ వెళ్ళాడు. డిల్లీలో హై కమాండ్‌కు భజన చేయడం, కుర్చీ కాపాడుకోవడం తప్పా రాష్ట్ర ప్రయోజనాలు అయనకు పట్టడం లేదు. ఏదో ఉదయం వచ్చి బీసీ బిల్లుపై మాట్లాడి.. స్పెషల్ ఫ్లైట్‌లో కేరళ వెళ్ళాడు. ఇప్పటికే తెలంగాణ అప్పుల పాలైందనీ.., ఒక్కో పైసా ఆదా చేస్తూ రాష్ట్రాని కాపాడుతున్నా అన్నాడు. కానీ ఇంత ఖర్చుతో అసెంబ్లీ జరుగుతుంటే అత్యంత ఖర్చు పెట్టి స్పెషల్ ఫ్లైట్‌లో ఎలా వెళ్ళాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# బహిరంగంగా క్షమాపణ చెప్పాలని
# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



తాండూర్ : దేశ ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాండూర్ మండల కేంద్రం ఐబీ సెంటర్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనంచేసి నిరసన చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రధానికి ఆయా దేశ అధ్యక్షులు ప్రజలు నీరాజనం పడుతుంటే రాహుల్ గాంధీ దేశ ప్రధానిపై వారి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.బహిరంగ క్షమాపణ చెప్పక పోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, జిల్లా కార్యదర్శి రామగోని మహీధర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, పులగం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, మండల కోశాధికారి రాచర్ల సురేష్, సీనియర్ నాయకులు సిద్ధం మల్లేష్, ఆవుల చందు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు బిగ్ షాక్
# కీలక నేత రాజీనామా




హైదరాబాద్, ఆగస్టు31, : నాంపల్లి రెడ్డి హిల్స్ డివిజన్ కాంగ్రెస్ తరపున కార్పొరేటర్‌గా పోటీ చేసిన ఆయేషా ఫర్హీన్ (ఆదివారం) రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆమె ఇవాళ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామాను కాంగ్రెస్ హై కమాండ్‌కు పంపించారు. దీంతో నాంపల్లి నియోజకవర్గంలో కీలక నేతను కాంగ్రెస్ పార్టీ కోల్పోవాల్సి వచ్చింది. ఆయేషా ఫర్హీన్ మజ్లిస్ పార్టీలోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సమక్షంలో ఆయేషా ఫర్హీన్ ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. అధికారికంగా ఆమె ఎంఐఎంలో చేరారు. ఈ క్రమంలో అసదుద్దీన్ ఓవైసీ ఆయేషా ఫర్హీన్‌ను ఆహ్వానిస్తూ పార్టీ సిద్ధాంతాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయేషా ఫర్హీన్ మాట్లాడుతూ.. "నాకు ప్రజల కోసం పని చేయాలన్న తపన ఉంది. కాంగ్రెస్‌లో ఉన్నప్పటికీ ఆశించిన విధంగా ప్రజా సమస్యలను పరిష్కరించుకునే అవకాశాలు దొరకలేదు. ఎంఐఎం పార్టీ మాత్రమే నిజంగా మైనార్టీలు, బలహీన వర్గాలు, పేదల కోసం నిరంతరం కృషి చేస్తోందని నమ్మకం కలిగింది. అందుకే నేను ఈ నిర్ణయం తీసుకున్నాను" అని ఆయేషా ఫర్హీన్ తెలిపారు.

# ఖైరతాబాద్ మహాగణపతి
# నిమజ్జనంలో మార్పు



ఖైరతాబాద్ :మహాగణపతి నిమజ్జనం షెడ్యూల్‌లో మార్పు చోటుచేసుకుంది. చంద్రగ్రహణం నేపథ్యంలో ఒక్కరోజు ముందే గణేశ్ నిమజ్జనం చేయాలని ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ నిర్ణయించింది.ముందుగా నిర్ణయించిన దాని ప్రకారం సెప్టెంబర్ 7వ తేదీన మహాగణపతి నిమజ్జనం జరగాల్సి ఉంది. కానీ అదే రోజు చంద్ర గ్రహణం ఉండటంతో నిమజ్జనం ఎప్పుడు చేయాలనే దానిపై ఇటీవల సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో గణేశ్ ఉత్సవ కమిటీ ఒక క్లారిటీ ఇచ్చింది. సెప్టెంబర్ 6వ తేదీనే శోభాయాత్ర నిర్వహించి, నిమజ్జనం పూర్తి చేయనున్నట్లు ప్రకటిం చింది. ఈ మార్పును భక్తులు గమనించాలని సూచించింది.ఇదిలా ఉంటే ఖైరతాబాద్‌లో కొలువ ుదీరిన శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవుదినం కావడంతో లక్షలాదిగా తరలివచ్చారు. మింట్ కాంపౌండ్, వార్డు ఆఫీసు, రైల్వే గేటు నుంచి ఏర్పాటు చేసిన క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి.. ఖైరతాబాద్ చౌరస్తాలో క్యూలైన్ దాటి జనం క్యూకట్టారు. ట్రాఫిక్‌జామ్‌లు కాకుండా ఉండేందుకు ఇప్పటికే పోలీసులు ప్రత్యేక రూట్ మ్యాప్ విడుదల చేశారు.

# కాంగ్రెస్‌లో అధికారంలో ఉండటానికి బీసీలకు అర్హత లేదా




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ మేరకు బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 42 శాతం రిజర్వేషన్లు మొత్తం బీసీలకు ఇస్తారా..? అందులో 10 శాతం ముస్లింలు లేరా..? అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలున్నాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. కానీ ఆది శ్రీనివాస్ వరకు ప్రతిఫలాలు వెళ్ళే పరిస్థితులు కాంగ్రెస్‌లో లేవని కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లు వస్తున్నాయంటే తెలంగాణ బీసీ సమాజం అంత సంబర పడ్డారని గుర్తు చేశారు.దీనిపై కాగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 42కు 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తున్నామని ప్రభుత్వం ఎందుకు స్పష్టత ఇవ్వలేకపోతుందని నిలదీశారు. ముస్లింలకున్న 4 శాతం రిజర్వేషన్ల నుంచి 6 శాతం పెంచే విధంగా జీవోలో ఎందుకు పొందు పరిచారని ధ్వజమెత్తారు.ఆది శ్రీనివాస్‌కు సీఎం అయ్యే అవకాశాలున్నాయి..ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలున్నాయని పాయల్ శంకర్ తెలిపారు. కానీ ఆది శ్రీనివాస్ వరకు ప్రతిఫలాలు వెళ్ళే పరిస్థితులు కాంగ్రెస్‌లో లేవని కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లు వస్తున్నాయంటే తెలంగాణ బీసీ సమాజం అంత సంబర పడ్డారని గుర్తు చేశారు. బీసీ బిల్లుకు బీజేపీ వ్యతిరేకం కాదు, మతపరంగా ముస్లింలకు కేటాయిస్తున్న 10 శాతం రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం గొప్ప ఆలోచనని కితాబిచ్చారు.కాంగ్రెస్‌లో అధికారంలో ఉండటానికి బీసీలకు అర్హత లేదా..రాజకీయ లబ్ధి కోసం బీజేపీని బద్నాం చేస్తున్న తీరు తెలంగాణ సమాజం చూస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ బీసీలను ఆశల పల్లకిలో ఊరేగిస్తూ.. నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ స్థానాల్లో బీసీలకు రెండు స్థానాలు ఇవ్వని కాంగ్రెస్ బీసీల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రుల పదవులు మీకు.. అధ్యక్షుల పదవులు మాకా. ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో బీసీలకు అధికారం లో ఉండటానికి అర్హత లేదా..? అని నిలదీశారు. రాష్ట్రంలో 15 విశ్వవిద్యాలయాలు ఉంటే ఒకటో, రెండో విద్యాలయాలకు మాత్రమే బీసీలు చాన్స్‌లర్లుగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల సంక్షేమంలో అనేక ఆర్థిక పరమైన అంశాలు ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్థికశాఖ మంత్రి బీసీల సమస్యలపై తక్షణమే దృష్టి పెట్టి, పరిష్కరించే విధంగా చూడాలని కోరారు.బీసీ రిజర్వేషన్‌కి బీజేపీ మద్దతు ఇస్తుంది..బీసీ రిజర్వేషన్‌కి బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. బీసీలకి ఉన్నని ప్రభుత్వం నివృత్తి చేయాలని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ మీద సభలో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. 42% బీసీలకి రిజర్వేషన్ ఇవ్వాల్సిందే అని తేల్చిచెప్పారు. మీ చేతులో ఉన్న అధికారాన్ని పంచి పెట్టడానికి మీకు ఉన్న అభ్యతరం ఏంటి..? అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చక ప్రజలకి జరిగిన మేలు ఏంటి..? బీసీలలో ప్రభు త్వానికి నమ్మ కస్తులులేరా.మీమంత్రి వర్గం, కార్పొరేషన్ చైర్మన్ల పదవు లుఎ ంతమంది బీసీలకిఇచ్చార ంఅనిపాయల్ శంకర్ ధ్వజమెత్తారు.

# బీసీల కోసం కేసీఆర్ అనేక పోరాటాలు చేశారు : కేటీఆర్



హైదరాబాద్ : బీసీల కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనేక పోరాటాలు చేశారని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభలో పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లు సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.ఈ బిల్లుకు సంబంధించి మంత్రి మాటా ుడుతూ.. రాజకీయ, సామాజిక, ఆర్థికంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని అన్నారు.. రాజకీయ అవసరాలకు సంబంధించి మాత్రమే ఈ బిల్లులో ఉంది. ఆర్థికపరమైన అంశాలు బిల్లులో లేవు. బీసీ సబ్ ప్లాన్ త్వరలోనే పెట్టాలి. బీసీ రిజర్వేషన్ బిల్లును న్యాయపరమైన చిక్కుల్లేకుండా శాస్త్రీయంగా చేయాలని గంగుల కమలాకర్ చెప్పారు అని కేటీఆర్ పేర్కొన్నారు.బీసీల గురించి మా పార్టీ కొత్తగా ఈ రోజు మాట్లాడడం లేదు. కేసీఆర్ 2004లో యూపీఏలో భాగస్వామిగా సంవత్సరన్నర కాలం పని చేశారు. 2004 డిసెంబర్ 17న కేసీఆర్ ఉమ్మడి ఏపీ నుంచి బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య ప్రతినిధి బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ అపాయింట్‌మెంట్ తీసుకుని మాట్లాడారు. 45 నిమిషాలు సమయం ఇస్తే.. ప్రధాని మరింత టైమ్ ఇచ్చి గంటన్నర పాటు మాట్లాడారు. కేంద్ర మంత్రిగా కేసీఆర్ డిమాండ్ చేసిందంటే.. ఆయా రాష్ట్రాల్లో బీసీ వెల్ఫేర్ మినిస్ట్రీ ఉంది.. కేంద్రంలో ఓబీసీ వెల్ఫేర్ మినిస్ట్రీ ఉండాలని కోరారు. అప్పుడు అనుసంధానం చేసుకుని పని చేస్తే బీసీలకు మేలు జరుగుతుందని కోరారు. కేంద్ర మంత్రిగా ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు కేసీఆర్. పార్టీ పెట్టిన కొత్తలోనే బీసీ పాలసీ తీసుకొచ్చారు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు .పార్టీలకతీతంగా తెలంగాణ సిద్ధించింది. 2014లో తొలిసారి.. స్పీకర్‌గా బీసీ నాయకుడు మధుసూదనాచారికి అవకాశం కల్పించారు కేసీఆర్. మండలిలో చైర్మన్‌గా స్వామి గౌడ్‌ను ఎంపిక చేశారు. చరిత్రలో తొలిసారి బలహీన వర్గాలకు చెందిన బీఎస్ ప్రసాద్‌ను అడ్వకేట్ జనరల్ చేశాం. ఇప్పుడు సభలో కేసీఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు.. మండలిలో ప్రతిపక్ష నేతగా బీసీ నాయకుడు మధుసూదనాచారి ఉన్నారు. డిప్యూటీ చైర్మన్‌గా బండా ప్రకాశ్ ఉన్నారు. బీసీ బిడ్డలకు పదవులు ఇచ్చి మా నిబద్ధత చాటుకున్నాం అని కేటీఆర్ తెలిపారు.బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రెండు సార్లు తీర్మానం చేసి పంపించాం.. ఏకగ్రీవంగా. ఒక తీర్మానం ఏంటంటే జనగణనతో పాటు కుల గణన చేయాలని కోరాం కేసీఆర్ నాయకత్వంలో. అలాగే చట్ట సభల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని మరోక తీర్మానం చేసి పంపించాం అని కేటీఆర్ తెలిపారు.ఉమ్మడి ఏపీలో కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టం తెచ్చారు. 2010లో రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది 50 శాతానికి రిజర్వేషన్లు మించకూడదు అని. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తే అది చట్టబద్ధం అవుతుంది. బీసీలకు న్యాయం చేయాలనుకుంటే.. పార్లమెంట్‌లో కాంగ్రెస్, బీజేపీ తలచుకుంటే జరుగుతుంది. 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే పరిష్కారం అవుతుంది. ఇది సీఎం, మంత్రులకు తెల్వదు అనుకోవడం లేదు. కానీ ఇరుక్కుపోయారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌లో పెట్టినప్పుడు కేంద్రంలో అధికారంలోకి వస్తే చేస్తామని చెప్పేది ఉండే. కానీ ఆరు నెలల్లో చేస్తామని చెప్పారు. దాంతో బీసీ వర్గాల నుంచి ఒత్తిడి పెరిగింది అని కేటీఆర్ పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా సాధిస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, పార్టీ పరంగా, రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక, ఇవాళ్నేమో బిల్లు తెస్తున్నారు. ఒకటే పార్టీ ఐదు రకాలుగా మాట్లాడితే బీసీలకు అర్థం అవ్వడం లేదా మీ నిజా యితీ చిత్తశుద్ధి. చిత్తశుద్ధి లేని శివపూజ చేస్తూ ప్రతిపక్షం మీద నెపం పెట్టి తప్పించుకుంటామంటే కుదరదు. మేం చిత్తశుద్ధితో రిజర్వేషన్ల కోసం ప్రయత్నించాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఈవో నియామకం మంత్రి కొండా సురేఖ కార్యాలయం వివరణ



హైదరాబాద్, ఆగస్టు 31: వేములవాడ ఈవోగా రమాదేవిని ఎటువంటి ఒత్తిడులు కానీ, ఎవరి అభీష్టం మేరకు కానీ నియమించ లేదని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కార్యాలయం స్పష్టం చేసింది. వేములవాడ ఈవో నియామకంపై వస్తున్న వార్త కథనాలపై తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కార్యాలయం ఆదివారం వివరణ ఇచ్చింది. సదరు ఈవో రమాదేవిని తొలుత హౌసింగ్ డిపార్టు మెంటుకు పంపాలని ఆదేశాలు రాగా.. సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆమోదం తీసుకొని మళ్లీ ఎండోమెంట్ డిపార్టుమెంటులో ఆమెను కొనసాగించాలని మంత్రి కొండా సురేఖ నిర్ణయించారని పేర్కొంది. ఆ క్రమంలో వేములవాడ ఈవోగా రమాదేవిని నియమిస్తూ.. ఉత్తర్వులు వేములవాడ ఈవో గా రమాదేవి నియామకం ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైల జా రామయ్యార్ అభీష్టం మేరకు జరిగిందంటూ ఆగస్టు 31వ తేదీన ఆంగ్ల పత్రిక ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ కార్యాలయం స్పందించింది. కాగా ఈ అంశంలో ఎండోమెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సొంత నిర్ణయం ఏ మాత్రం లేదని గుర్తించాలని మీడియా మిత్రులకు తెలంగాణ దేవాదాయ మంత్రి కొండ సురేఖ కార్యాలయం వివరణ ఇచ్చింది.అదీకాక.. ఈ రోజు ఆంగ్ల పత్రికలో వెలువడిన కథనం.. కొంత మేర తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే విధంగా ఉందని అభిప్రాయపడుతూ.. దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం ఈ మేరకు వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్ ప్రమేయం లేదని.. మంత్రి కొండా సురేఖ ఆదేశాలతోనే ఈవోగా రామాదేవి నియామకం జరిగిందని మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది.

# నో ఎల్ఆర్ఎస్. నో కాంగ్రెస్ శాసనసభలో
# హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ : ఈ రాష్ట్రంలో నో ఎల్ఆర్ఎస్.. నో కాంగ్రెస్ అనే పరిస్థితి భవిష్యత్‌లో తప్పకుండా వస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త మున్సిపాలిటీల కోసం అసెంబ్లీలో బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.సీఎం వద్దనే మున్సిపాలిటీ శాఖ ఉంది. ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు అయింది. మున్సిపాలిటీలు ఎన్ని ఏర్పాటు చేశామన్నది ముఖ్యం కాదు.. ఎంత మేరకు అభివృద్ధి చేశాం అన్నది ముఖ్యం. నిధులు ఇస్తున్నారా లేదా..? అనేది ఆలోచించాలి. ఫాగింగ్‌కు కూడా డబ్బులు లేని పరిస్థితి. బీఆర్ఎస్ హయాంలో నెల నెల పట్టణ ప్రగతి కింద మున్సిపాలిటీలకు డబ్బులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం వచ్చాక నిధులు ఇవ్వలేదు. ఎన్నికలు జరగలేదని ఫైనాన్స్ కమిషన్ డబ్బులు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తుంది.. రక్తమాంసాలు పీలుస్తుంది.. కాంగ్రెస్ వస్తే ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తాం.. నో ఎల్ఆర్ఎస్ నో బీఆర్ఎస్ అన్నారు. ఇవాళ్నేమో బరాబర్ పైసలు కట్టాలని వసూలు చేస్తున్నారు. మరి అదే ప్రజలు నో ఎల్ఆర్ఎస్ నో కాంగ్రెస్ అనే పరిస్థితి వస్తుంది. ఎల్ఆర్ఎస్ జీవో తెచ్చాం.. ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చిన డబ్బుల్లో కొంత మేర ఆ మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించడం జరుగుతుందని జీవోలో చెప్పాం. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వసూలు చేసిన ఎల్ఆర్ఎస్ డబ్బులను మున్సిపాలిటీలకు ఎప్పటి వరకు అందజేస్తారో చెప్పాలి. వచ్చిన డబ్బు ఎంతనో చెప్పాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.పట్టణ ప్రగతి కింద నిధులు ఇవ్వలేదు.. ఫైనాన్స్ కమిషన్ నుంచి డబ్బులు రావడం లేదు. ఎల్ఆర్ఎస్ నిధుల నుంచి డబ్బులు ఇవ్వడం లేదు. రాష్ట్ర నుంచి నయా పైసా లేదు. మరి ఎలా కొనసాగాలి మున్సిపాలిటీలు. ప్రజలు కట్టిన డబ్బును ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ద్వారా వచ్చే డబ్బులను కూడా ఇవ్వడం లేదు. మరి మున్సిపాలిటీలు ఎలా నడవాలి..? పరిస్థితి ఏంటి అనేది ఆలోచించాలి. మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లేరు. కొత్త మున్సిపాలిటీలకు అనుగుణంగా పోస్టులు మంజూరు చేయండి. ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరుతున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ పటాన్‌చెరు, సంగారెడ్డి, జహీరాబాద్‌కు ఎస్డీఎఫ్ కింద రూ. 50 కోట్లు మంజూరు చేశారు. ఆ డబ్బులన్నీ మీరు రద్దు చేశారు. ఇదేం పద్ధతి అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

# తెలంగాణ బీజేపీ ఎంపీల సాయం 'ఎంపీ ల్యాడ్స్'
# నిధులు ఒక్కొక్కరు రూ. 10 లక్షల చొప్పున కేటాయింపు



హైదరాబాద్, ఆగస్టు 31: తెలంగాణ బీజేపీ ఎంపీలు సొంత రాష్ట్రానికి అండగా నిలిచారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద ముంపుతో సతమతమవుతున్న ప్రజలకు తమ వంతు తోడ్పాటునందించారు. రాష్ట్రంలోని బీజేపీకి చెందిన ఆరుగురు ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు తమ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి ఒక్కొక్కరు రూ. 10 లక్షల చొప్పున కేటాయించారు. ప్రజల కష్టసుఖాల్లో భరోసాగా బిజెపి ఎంపీలు నిలబడ్డారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచదర్ రావు అన్నారు. తెలంగాణలో వరద నష్టం రిలీఫ్ చర్యల్లో భాగంగా బిజెపి ఎంపీల ఉదార సాయం ఉపయోగపడుతుందని చెప్పారు.ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి తక్షణ సహాయం అందించినందుకు రాంచందర్ రావు.. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కష్టాల్లో తోడుగా ఉండటం మా కర్తవ్యం అని ఆయన అన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిన సందర్భంలో, బిజెపి ఎంపీలు తక్షణమే ముందుకు వచ్చి సహాయక చర్యల కోసం నిధులను కేటాయి ంచడం గమనార్హమని రాంచందర్ రావు చెప్పుకొ చ్చారు.ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడల్లా ముందుండి తోడ్పడుతుందని రాంచందర్ రావు పేర్కొన్నారు. 'ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రజా హితం కోసం పనిచేస్తుంది. ప్రజల పక్షాన నిలబడేది బిజెపి మాత్రమే అన్నది మరోసారి రుజువైంది. అని రాంచందర్ రావు అన్నారు. ప్రజల కష్టాల్లో తోడుగా ఉండటం, సహాయక చర్యల్లో పాల్గొనడం భారతీయ జనతా పార్టీ బాధ్యత అని రాంచందర్ రావు చెప్పారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.

# లెక్టరేట్ నిర్మాణంపై డిప్యూటీ స్పీకర్ కీలక వ్యాఖ్యలు

**భీమవరం, ఆగస్టు 31:** పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరేట్ నిర్మాణంపై ఏపీ డిప్యూటీ స్పీకర్ కె. రఘురామకృష్ణరాజు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం రహదారిపై నిలబడి భీమవరం బోర్డు, పెద అమిరంలోని స్థలాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వేలు పెట్టి చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూడు రాజధానులుకట్టాలన్న వాళ్లు అఖిలపక్ష సమావేశమని రాద్ధాంతం చేశారంటూ మండిపడ్డారు. ఏడాదిన్నరగా దీని గురించి మాట్లాడిన వారు లేరన్నారు. రెండు లక్షల నలభై వేల ఎస్ఎఫ్‌టీతో అన్ని ఆఫీసులు ఉండేలా ప్లాన్ సైతం తాను ప్రభుత్వానికి సమర్పించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అన్ని నియోజకవర్గాలకు ఈ స్థలం ఉత్తమంగా ఉందని ప్రపోజల్ ఇచ్చామని చెప్పారు. దీనిపై వైసీపీ వాళ్లు.. మీటింగ్ పెట్టి ఆందోళన చేస్తామని నిర్ణయించారని పేర్కొన్నారు.మీరు మూడు రాజధానులు అన్నారు. కానీ తాము ఒకే రాజధాని అని ప్రకటించామని తెలిపారు. అబద్ధాలు చెప్పి రుషికొండ కొట్టేసి ప్యాలెస్ కట్టారని వ్యంగ్యంగా అన్నారు. రాజధాని రుషికొండలోనే ఉండాలి..ముఖ్యమంత్రి అందులోనే ఉండాలని ఆందోళన చేసుకొండంటూ వైసీపీ నేతలకు



చురకలంటించారు. భీమవరంలో స్థలం లేదని జిల్లా పార్టీ ఆఫీసు ఉండిలో కట్టారా? అని ప్రశ్నించారు.ఇంతకీ ఏం జరిగిందంటే..వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన జరిగింది. అందులోభాగంగా పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రంగా భీమవరం ఏర్పాటు అయింది. దీంతో భీమవరంలో ఇంటిగ్రేటేడె కలెక్టరేట్ నిర్మించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం మార్కెట్ యార్డ్ స్థలాన్ని కూడా కేటాయించింది. ఆ సమయంలో పనులు ప్రారంభం కాలేదు. ఇంతలో ఎన్నికలు రావడం.. ప్రభుత్వం మారిపోవడం చకచక జరిగిపోయాయి. ప్రస్తుతం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం పెదఅమిరంలో పరిధిలో కలెక్టరేట్ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది.అందుకు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు సంపూర్ణ సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధమయ్యారు. అయితే భీమవరం నుంచి కలెక్టరేట్‌ను తరలిస్తే ఒప్పుకునేది లేదని ఏపీ శాసన మండలి చైర్మన్ కె. మోషేన్ రాజు హెచ్చరించారు. దీంతో జిల్లా కలెక్టరేట్ వివాదం రాజుకొంది. జిల్లాకు పరిపాలన భవనం లేదు. అన్నీ అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. దీని వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

# జనసేన కచ్చితంగా జాతీయ పార్టీగా మారుతుంది.

**విశాఖపట్నం:** ఏదో ఒక రోజు జనసేన జాతీయ పార్టీగా మారుతుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కార్యకర్తలు అండగా ఉంటేనే ఇది సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. 'సేనతో సేనాని' పేరుతో విశాఖపట్నంలో ఏర్పాటుచేసిన విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. పార్టీ సంస్థాగత నిర్మాణంపై కసరత్తు చేస్తున్నామని తెలిపారు. మండల స్థాయి నుంచి కమిటీలను తానే స్వయంగా సమన్వయం చేస్తానని తెలిపారు.మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల్లో కూడా జనసేన పార్టీని విస్తరించాలని అంటున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. తాను పార్టీని విస్తరించాలంటే ముందు మీరు పోరాటం చేయండని పిలుపునిచ్చారు. మీకు అండగా సైద్ధాంతిక బలం ఇస్తానని.. మీరు బలోపేతం చేస్తే కచ్చితంగా ఒకరోజున జనసేన జాతీయ పార్టీగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. జనసేన జాతీయ పార్టీ అవుతుందని ఈరోజు అంటే అది హాస్యాస్పదంగా ఉండొచ్చు కానీ.. ప్రజలందరూ కలిసి వస్తే అది కచ్చితంగా



సాధ్యమవుతుందని తెలిపారు. తాను ఒక కులం కోసం ఆలోచించి ఉంటే.. ఆ కుల నాయకుడిని అయ్యేవాడినని.. కానీ ప్రజా నాయకుడిని అవ్వాలని రాజకీయాల్లోకి వచ్చానని ఆయన స్పష్టం చేశారు.సేనతో సేనానిలో మాట్లాడుతున్న జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌దిగువ స్థాయి కార్యకర్తలకు నాయకులను తయారు చేస్తామని పవన్ కల్యాణ్ తెలిపారు. 2029 నాటికి బలమైన నాయకులను తయారుచేస్తామని చెప్పారు. వీర మహిళలకు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. పార్టీని బలోపేతం చేస్తామని, క్రమశిక్షణ కలిగిన వారికి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. జనసేన పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, భవిష్యత్ తరాలకు బలమైన నాయకత్వం, నిరంతరం పార్టీ కోసం పనిచేసే వారికి భద్రత అనే మూడు అంశాల ప్రాతిపదికన ' త్రిశూల వ్యూహం' రూపొందిస్తామని తెలిపారు. దసరా తర్వాత నుంచి అమలు చేసేలా పకడ్బందీ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని ప్రకటించారు. త్రిశూల్ ద్వారా జనసేనలో సరికొత్త అధ్యాయం మొదలువుతుందని చెప్పారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన దీక్షలకు వైసీపీ నిర్ణయం: బొత్స సత్యనారాయణ

**అమరావతి :** విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా నిరసన దీక్షలు చేపట్టాలని నిర్ణయించింది. అధికారంలోకి రాక ముందు ఒకమాట, వచ్చిన తరువాత మరో మాట మాట్లాడడం టీడీపీ ప్రభుత్వానికి అలవాటుగా మారిందని మాజీ మంత్రి, వైసీపీ శాసన మండలి పక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ ఆరోపించారు.ప్లాంట్‌పై కూటమి నేతల వైఖరి బయట పడిందని, ప్లాంట్ కోసం కూటమి నాయకులు గతంలో దొంగ దీక్షలు చేశారని మండిపడ్డారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకువ్యతిరేకంగా వైసీపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. స్టీల్ పరిరక్షణకు కేంద్రం వద్దకు



అఖిలపక్షాన్ని తీసుకెళితే తామూ వస్తామని వెల్లడించారు. ప్రైవేటీకరణ వద్దని నేరుగా ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నిం చారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వైసీపీ మొదటి నుంచి వ్యతిరేకమని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సమన్వయ కమిటీనీ ఏర్పాటు చేసి ఉద్యమ కార్యా చరణను రూపొందిస్తామన్నారు. గతంలో స్టీల్ ప్రైవేటీకరణ చేయ వద్దనివైఎస్ జగన్ ధైర్యంగా నరేంద్ర మోదీని కోరారని తెలిపారు.

# ఇక ఆ బస్సుల్లో కూడా మహిళలకు ఫ్రీ జర్నీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోన్న సంగతి తెలిసిందే. స్త్రీ శక్తి పేరుతో అమలవుతోన్న ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో స్త్రీశక్తి పథకంపై అధికారులు తాజాగా కీలక అలర్ట్ జారీ చేశారు. ఇక ఆ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నారు. ఇంతకు అవి ఏ కేటగిరి బస్సులంటే.. కూటమి ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పింది. ఇకపై వారికి గ్రౌండ్ బుకింగ్ ఉన్న బస్సుల్లో కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నట్లు వెల్లడించింది.గ్రౌండ్ బుకింగ్ బస్సులంటే.. కొన్ని ప్రత్యేక బస్సుల్లో కండక్టర్లు ఉండరు.. అలానే ఇవి 2, 3 స్టాపుల్లో మాత్రమే ఆగుతాయి. వీటికి ఆయా బస్టాండ్లలో మాత్రమే టికెట్ జారీ చేస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం.. ఇలాంటి బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నట్లు తెలిపింది.గ్రౌండ్ బుకింగ్ కింద నడిపే పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపింది. వీటిల్లో కూడా మహిళలకు ఉచిత బస్సు పథకం వర్తిస్తుందని అధికారులు తెలిపారు. అలానే




సింహాచలం కొండపైకి వెళ్లే సిటీ బస్సులకు టోల్ ఫీజు మినహాయించాలని కోరుతూ ఆర్టీసీ అధికారులు దేవస్థానం ఈవోకు లేఖ రాశారు. రాష్ట్రంలో తిరుమల మినహా మిగతా 39 ఘాట్ రోడ్లపై తిరిగే బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇదిలా ఉండగా, బొబ్బిలి నుంచి విశాఖపట్నం వెళ్తున్న బస్సులో ఇద్దరు ప్రయాణికులు సీటు విషయంలో బూతులు తిట్టుకున్నారు. ఈతాజాగా బొబ్బిలి నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సులో సీటు కోసం ఇద్దరు ప్రయాణికులు గొడవపడ్డారు. బూతులు తిట్టుకున్నారు. ఇక్కడ గొడవ పడింది మహిళలు కాదు. సీటు విషయంలో ఒక వ్యక్తి, ఒక మహిళ ఇద్దరూ పరస్పరం బూతులు తిట్టుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యింది. అయితే దీనిపై ఆర్టీసీ అధికారులు స్పందించారు. తోటి ప్రయాణికులకు అసౌకర్యం కలిగించిన ఈ ఇద్దరు ప్రయాణికుల మీద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పార్వతీపురం డిపో అధికారులను ఆదేశించారు. అలానే ఇక మీదట ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఉచిత ప్రయాణం నేపథ్యంలో రద్దీ పెరుగుతుండటంతో.. ప్రభుత్వం కొత్త బస్సులను సమకూర్చే పనిలో ఉంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు: నోటీసులు పొందిన వారికి కీలక అలర్ట్.

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పొందే వారికి కూటమి ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. అర్హులైన వారికి ఎవరికి కూడా పింఛన్లు ఆపబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అర్హులందరికి సెప్టెంబర్ 1న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కొన్ని రోజుల క్రితం కూటమి ప్రభుత్వం.. ఎన్టీఆర్ భరోసా పింఛన్లలో అనర్హులను గుర్తించడానికి నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. వికలాంగుల పింఛన్లలో 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్నవారికి, ఆరోగ్యంగా ఉండి కూడా రూ.15 వేలు పొందుతున్న వారికి ప్రభుత్వం నోటీసులు పంపింది. ప్రకాశం జిల్లా మొత్తం మీద 2,801 మందికి పింఛన్ రద్దు నోటీసులు అందజేశారు. అయితే నోటీసులు పొందిన వారిలో ఎవరైతే అప్పీల్ చేసుకుంటారో వారికి పింఛన్ అందుతుంది. అలానే అర్హులైన అన్ని కేటగిరీల వారికి కూడా పింఛన్లు అందుతాయని ప్రభుత్వం తెలిపింది.ఈక్రమంలో సచివాలయాల ద్వారా నోటీసులు అందుకున్న వారికి సెప్టెంబర్ నెలలో పెన్షన్ నిలిపేస్తారంటూ ప్రచారం జరగడంతో.. లబ్ధిదారులు ఆందోళన చెందారు. సెప్టెంబర్‌లో పింఛన్ ఆగిపో తుందేమోనని భయపడ్డారు. అయితే దీనిపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. అర్హులైన వారిలో ఒక్కరికి కూడా పెన్షన్ ఆపబోమని.. అలానే అనర్హులను తొలగించేందుకే నోటీసులు ఇచ్చామని తెలిపింది.నోటీసులు జారీ చేసిన వారిలో.. వికలాంగుల పింఛన్ తీసుకుంటున్న వారిలో




కొందరికి వైకల్యం 40 శాతం కంటే తక్కువగా ఉంది. అలాగే, కొందరు ఆరోగ్యంగా ఉండి కూడా మంచానికే పరిమితమయ్యామని, వీల్‌చైర్‌కే పరిమితమయ్యామని చెప్పి రూ.15 వేలు పొందుతున్నారు. ఇలాంటి వారికే ప్రభుత్వం నోటీసులు జారీ చేసిందని ప్రభుత్వం తెలిపింది.40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉండి దివ్యాంగుల పింఛన్ తీసుకుంటున్న వారు.. ఇతర కేటగిరీల కిందకు మారవచ్చని అధికారులు తెలిపారు. అలాంటి వారిలో.. 60 ఏళ్లు పైబడిన వారు, వితంతువులు, ఒంటరి మహిళలు ఉంటే వారు ఆయా వర్గాల పెన్షన్‌కు అర్హులవుతారని.. అలానే హెల్త్ పింఛన్ తీసుకుంటున్న అనర్హులు కూడా ఇతర కేటగిరీల కిందకు మారవచ్చని అధికారులు తెలిపారు.ప్రకాశం జిల్లాలో దాదాపు 2,801 మందికి పింఛన్ రద్దు నోటీసులు జారీ చేశారు. అయితే వీరిలో నిజమైన లబ్ధిదారులుంటే.. వారు తాము అర్హులమని చెబుతూ.. ఎంపీడీవోకు లేదా మున్సిపల్ కమిషనర్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. అప్పీల్ చేసుకున్న వారికి సెప్టెంబర్‌లో పింఛన్ అందుతుంది. అప్పీల్ చేసుకోని వారికి మాత్రమే పింఛన్ నిలిపివేస్తారని అధికారులు తెలిపారు. ఇక నోటీసు అందుకున్న వారిలో సగానికి మందికి పైగా అప్పీల్ చేసుకున్నారు. ఈ నెల 30వ తేదీ వరకు అప్పీల్ చేసుకున్న వారికి సెప్టెంబర్ 1, సోమవారం నాడు పెన్షన్ పంపిణీ చేస్తారని అధికారులుతెలిపారు.

# టీడీపీలో వర్గపోరు గణేశ్ నిమజ్జనం వేళ తాడిపత్రిలో ఉద్రిక్తత

**అనంతపురం జిల్లా:** తాడిపత్రిలో మరోసారి ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. టీడీపీ నేతల మధ్య ఆధిపత్య పోరుతో ఘర్షణలు చెలరేగాయి. గణేశ్ శోభాయాత్రలో జేసీ ప్రభాకర్ రెడ్డి, కాకర్ల రంగనాథ్ వర్గీయులు రాళ్లు రువ్వుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఆదివారం నాడు తాడిపత్రిలో జేసీ ప్రభాకర్ రెడ్డి, కాకర్ల రంగనాథ్ అనుచరులు వేర్వేరుగా వినాయక




శోభాయాత్ర నిర్వహించారు. ఊరేగింపు తీస్తుండగా అశోక్ పిల్లర్ వద్ద ఇరువర్గాలు ఎదురెదురు పడ్డాయి. ఈ క్రమంలో ఇరువర్గాలు పరస్పరం నినాదాలు చేసుకున్నారు. మితిమీరి ఒకరిపైఒకరు రాళ్లు రువ్వుకున్నారు. ఇరువర్గాల ఘర్షణలో పలు వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జేసీ ప్రభాకర్ రెడ్డి, కాకర్ల రంగనాథ్ అనుచరుల మధ్య ఘర్షణల గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. పెద్ద ఎత్తున మోహరించి ఇరువర్గాలను చెదరగొట్టారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.కాగా, కాకర్ల రంగనాథ్ గతంలో వైసీపీలో ఉండేవారు. అయితే సార్వత్రిక ఎన్నికల ముందు ఆయన వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఎన్నికల తర్వాత టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో జేసీ ప్రభాకర్ రెడ్డి, కాకర్ల రంనాథ్ వర్గాల మధ్య వివాదం నెలకొంది. ఆధిపత్యం కోసం ఇరువర్గాలు తాపత్రయపడుతున్నాయి.

# లిక్కర్ కేసులో జైలుకు పోవటం ఖాయం గోనె ప్రకాష్ రావు సంచలన ప్రెస్‌మీట్



**అమరావతి :** సెప్టెంబర్ నెల చివరి వారంలోపు వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి అరెస్టు కావడం ఖాయం అని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు అన్నారు. ఇప్పటికే జగన్ పైన ఉన్న సి.బి.ఐ కేసులో ఫైన్ మాత్రమే పడే అవకాశం ఉందని, అయితే లిక్కర్ కేసులో మాత్రం ఆయన జైలుకు పోవటం ఖాయమని చెప్పారు. జగన్‌కు చెందిన బెంగళూరు, హైదరాబాద్, తాడేపల్లి, పులివేందుల ప్యాలెస్‌లలో దాడులు చేస్తే వేల కోట్ల రూపాయల డబ్బులు, బంగారం దొరుకుతుందని అన్నారు .సి.బి.ఐ కేసులో జగన్ బెయిల్ కోసం తానే కాంగ్రెస్ అధిష్టానంతో సయోధ్య నడిపానని, ఎట్టి పరిస్థితిలోనూ మత పార్టీకి మద్దతు ఇవ్వను అని మాట ఇచ్చాకే జగన్ బెయిల్ పొందాడని గోనె వెల్లడించారు ). అయితే 2014 నుంచి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం, కేసులకు భయపడే బీజేపీకి జగన్ మద్దతు ఇస్తున్నాడన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జగన్‌ను ప్రధాని మోదీ కానీ, బీజేపీ అగ్ర నాయకత్వం కానీ మద్దతు కోరలేదని, వీరే మద్దతు కోరినట్టు ప్రచారం చేసుకుని సపోర్టు చేస్తున్నారని విమర్శించారు శ్రీలక్ష్మి విషయంలో భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడటం దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగనట్టు ఉందని దుయ్యబట్టారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మీరే నిజాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువాలని భూమన కరుణాకర్ రెడ్డిని చేతులెత్తి దండం పట్టి అడుగుతున్నాన్నారు. చంద్రబాబు, పవన్, లోకేశ్ టి.డి.ఆర్ బాండ్ల కేసుపై దృష్టి పెట్టాలని, టి.డి.ఆర్ బాండ్ల స్కామ్ బాధ్యుల ఆస్తులను సీజ్ చేసి, ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.


# వినాయక మండపాల వద్ద రికార్డింగ్ డ్యాన్సులు



**తిరువల్లూరు జిల్లా :** వినాయక చవితి ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలు తీవ్ర విమర్శలకు దారి తీసింది. చిత్తూరు జిల్లా పలమనేరు మండలం వద్దూరులో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద రికార్డింగ్ డ్యాన్సులు చేసిన వీడియో ఒకటి తాజాగా బయటకొచ్చింది. దీంతో అనుమతి లేకుండా రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహించిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే.. పలమనేరు అర్బన్ పరిధిలోని టి.వద్దూరు గ్రామంలో వినాయక మండపాల ముందు అసభ్యకరంగా రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహించారు. తమిళనాడులోని తిరువల్లూరు జిల్లా ఆవడి నుంచి ఐదుగురు మహిళా డ్యాన్సర్లను తీసుకొచ్చి.. యువకులను రెచ్చగొట్టేవిధంగా యువతులతో అశ్లీలంగా డ్యాన్సులు చేపించారు. ఈ క్రమంలో నగ్నంగా డ్యాన్సులు చేయాలని మహిళా డ్యాన్సర్లను పలువురు యువకులు బలవంతపెట్టారు.ఇదిలా ఉంటే డ్యాన్సర్లకు చెల్లించాల్సిన రుసుము విషయంలో నిర్వాహకులు, డ్యాన్సర్ల మధ్య వాగ్వాదం జరగడంతో ఈ విషయం బయటకొచ్చింది. తమకు రావాల్సిన డబ్బుల కోసం డ్యాన్సర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమతి లేకుండా రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహించిన ఆర్గనైజర్, మరికొందరిపై కేసు నమోదుచేసినట్లు తెలుస్తోంది. కాగా, అశ్లీల నృత్య ప్రదర్శనలు నేరమని పోలీసులు తెలిపారు. వినాయక మండపాల వద్ద పర్మిషన్ లేకుండా ఆర్కెస్ట్రా ముసుగులో అసభ్యకర కార్యక్రమాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# శ్రీశైలానికి పెరుగుతున్న వరద 8 గేట్లు ఎత్తిన అధికారులు

**శ్రీశైలం :** ఏపీలోని నంద్యాల జిల్లా శ్రీశైలం ప్రాజెక్టుకుభారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు ప్రాజెక్టు 8 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి జలాశయానికి 3.40 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 3.12 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,624 క్యూసెక్కులు , 8 గేట్లను 10 అడుగులు ఎత్తి 2,16,520 క్యూసెక్కులు విడుదల చేశారు. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులకు 882.80 అడుగుల వరకు నీటిమట్టం ఉంది.శ్రీశైలం జలాశయం సామర్థ్యం 215.80 టీఎంసీలకు ప్రస్తుతం నీటినిల్వ ఉందని తెలిపారు.



# సీఎం అభ్యర్థిని తానేనన్న తేజస్వియాదవ్ మౌనంగా ఉన్న రాహుల్‌గాంధీ



**బీహార్:** బీహార్ లో ప్రతిపక్ష మహా ఘట్‌బంధన్ తరఫున ముఖ్య మంత్రి అభ్యర్థి ని తానేనని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ప్రకటించు కున్నారు. ఆరా జిల్లాలో ఓట్ అధికార్ యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ , సమాజ్‌వాది పార్టీ చీఫ్‌అఖిలేశ్ యాదవ్ సమక్షంలో తేజస్వి ఈ ప్రకటన చేశారు. అయితే రాహుల్ గాంధీ మాత్రం తేజస్వి ప్రకటనపై మౌనంగా ఉండిపోయారు. ఆరా ర్యాలీలో తేజస్వీ యాదవ్ ఇంకా మాట్లాడుతూ.. తాను ప్రకటించిన సంక్షేమ కార్యక్రమాలనే సీఎం నితీశ్ కుమార్ అమలు చేస్తున్నారని ఆరోపించారు. ముందు తాను వెళ్తుంటే ప్రభుత్వం వెనుక వస్తోందని అన్నారు. మీకు కాపీ కొట్టే సీఎం కావాలా..? ఒరిజినల్ సీఎం కావాలా..? అని సమావేశానికి వచ్చిన ప్రజలను ప్రశ్నించారు. మహాఘట్‌బంధన్ తరఫున సీఎం అభ్యర్థిని తానేనని తేజస్వి ప్రకటించారు. రాహుల్‌గాంధీ మాత్రం మౌనంగా ఉండిపోయారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినప్పటికీ బీహార్‌లో ఆర్జేడీ పెద్దన్న అని వ్యాఖ్యా నించారు. అంటే రాష్ట్రంలో కాంగ్రెస్ కంటే ఆర్జేడీదే పైచేయి అన్న అర్థంలో తేజస్వి మాట్లాడారు.

# ఒడిశాలో దారుణం తెలిసినవారే కదా అని కారు ఎక్కితే సామూహిక లైంగికదాడి చేశారు



**భువనేశ్వర్:** బీజేపీ పాలిత రాష్ట్రం ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలో దారుణం చోటచేసుకున్నది. తెలిసినవాళ్లే కదా అని కారు ఎక్కితే సామూహిక లైంగికదాడి చేసి నడిరోడ్డుపై వదిలేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం సాయంత్రం మయూర్‌భంజ్ జిల్లా బంగిరిపొసి ప్రాంతంలో 22 ఏండ్ల యువతిని ఇద్దరు వ్యక్తులు కారులో ఎక్కించుకున్నారు. ఇంతకుముందే వారిరువురు ఆమెకు తెలిసి ఉండటంతో ఎలాంటి సందేహం లేకుండా కారులో ఎక్కింది. అనంతరం కొద్ది దూరం వెళ్లిన తర్వాత మరో ముగ్గురు వ్యక్తులు ఆ కారులో ఎక్కారు. పక్కా ప్లాన్ ప్రకారం ముందుగా నిర్ణయించుకున్నట్లుగానే బంగిరిపొసిలోని ఆమె నివాసానికి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉడాలా సమీపంలో ఉన్న నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లారు. అనంతరం వారంతా కలిసి ఆమెపై లైంగికదాడి చేశారు. ఆ తర్వాత బాధితురాలిని నడిరోడ్డుపై వదిలి వెళ్లారు. శనివారం తన స్వస్థలానికి చేరుకున్న ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. మిగిలిన ముగ్గురి కోసం గాలిస్తున్నామని అధికారులు వెల్లడించారు.

# స్ఐఆర్ పూర్తికాగానే అందరికీ కొత్త ఓటరు కార్డులు ఈసీ ప్లాన్




**పాట్నా:** బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ పూర్తి కాగానే రాష్ట్రంలోని ఓటర్లందరికీ కొత్త ఓటర్ గుర్తింపు కార్డులు ఇచ్చే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉందని అధికార వర్గాల సమాచారం. అయితే ఎప్పటి నుంచి కొత్త కార్డులు జారీ చేస్తారనే దానిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్‌లు ఇచ్చేటప్పుడే దరఖాస్తు ఫారంపై కొత్తగా తీయించుకున్న ఫోటోను జత చేయాలని అధికారులు కోరారు. రికార్డులు అప్‌డేట్ చేసేటప్పుడు కొత్త ఫోటోలను జత చేసి కొత్త ఓటరు కార్డులు జారీ చేస్తారని ఈసీ వర్గాల పేర్కొన్నాయి. బిహార్ ముసాయిదా ఓటర్ల జాబితాను ఆగస్టు 1న ప్రచురించారు. ఆ ప్రకారం రాష్ట్రంలో 7.24 కోట్ల ఓటర్లు ఉన్నారు. తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 30న పబ్లిష్ చేస్తారు. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది. ఆలోపు ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం కొలువుతీరాల్సి ఉంటుంది. ఈసీ వర్గాల కథనం ప్రకారం, ఇంతవరకూ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసిన 99 శాతం మంది తమ డాక్యుమెంట్లు సమర్పించారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు గల్లంతైనందున జాబితాలో తమ పేర్లు చేర్చాలంటూ 30,000 మంది నుంచి విజ్ఞాపనలు వచ్చాయి. కాగా, రేషనలైజేషన్ కారణంగా రాష్ట్రంలో పోలింగ్ స్టేషన్లు 77,000 నుంచి 90,000కు పెంచారు. రేషనలైజేషన్ ప్రక్రియను దేశవ్యాప్తంగా కూడా చేపట్టనున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 10.5 లక్షల పోలింగ్ స్టేషన్లను ఈసీ ఏర్పాటు చేసింది.

# అమిత్‌షాపై అభ్యంతకర వ్యాఖ్యలు మహువా మొయిత్రాపై ఎఫ్ఐఆర్

**రాయపూర్:** కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా పై ఛత్తీస్‌గఢ్‌లోని రాయపూర్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. స్థానికుడు ఒకరు చేసిన ఫిర్యాదుపై మనా పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైనట్టు పోలీసులు తెలిపారు. భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 196, సెక్షన్ 197 కింద ఆమెపై కేసు నమోదు చేసినట్టు చెప్పారు. దీనికి ముందు పశ్చిమబెంగాల్‌లోని కృష్ణానగర్‌లో పోలీసులకు బీజేపీ ఫిర్యాదు చేసింది. మహువా అసహ్యకరమైన, ద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించింది. ఇదే టీఎంసీ వైఖరా అని ప్రశ్నించింది. అయితే మహువా వ్యాఖ్యలపై టీఎంసీ అధికారికంగా స్పందించలేదు. నదియా జిల్లాలో గత గురువారంనాడు ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మహువా మొయిత్రా పాత్రికేయులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సరిహద్దు భద్రత విషయంలో తన బాధ్యతల నుంచి తప్పించుకుంటోందన్నారు. ఈ సందర్భంగా అమిత్‌షాపై వ్యక్తిగత విమర్శలకు దిగారు. బంగ్లాదేశ్ నుంచి చొరబాట్లను అడ్డుకోవడంలో షా విఫలమయ్యారన్నారు. ఆయన తలను నరికి బల్లపై పెట్టాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'మన సరిహద్దులను కాపాడటానికి ఎవరూ లేకపోతే, వేరే దేశం నుంచి ప్రతి రోజూ ప్రజలు ప్రవేశిస్తుంటే, చొరబాటుదారులు మన తల్లులు, సోదరీమణులపై కన్నేయడంతోపాటు మన భూములను లాక్కుంటున్నారని మన దేశ పౌరులు ఫిర్యాదు చేస్తుంటే.. మొదట మీరు అమిత్‌షా తల నరికి బల్లపై పెట్టాలి' అని వ్యాఖ్యానించారు.



# రాహుల్ యాత్రకు మమత డుమ్మా స్పందించిన టీఎంసీ

**కోల్‌కతా, ఆగస్టు 31:** బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్ర చేపట్టారు. ఈ యాత్రలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పాల్గొనక పోవడంపై ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కీలక నేత అధీర్ రంజన్ చౌదరి చేసిన విమర్శలుపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ స్పందించింది. ఆదివారం కోల్‌కతాలో టీఎంసీ ఎంపీ కునాల్ ఘోష్ మాట్లాడుతూ.. బిహార్‌లో రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రా కార్యక్రమంలో ఎవరు పాల్గొనాలనేది తమ పార్టీ నిర్ణయమని స్పష్టం చేశారు. ఇప్పటికే రాహుల్ యాత్రకు సీఎం మమతా బెనర్జీతోపాటు ఎంపీ అభిషేక్ బెనర్జీ మద్దతు సైతం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందుకే తమ పార్టీకి చెందిన ఇద్దరు నేతలను ఈ యాత్రకు ప్రతినిధులుగా పంపుతున్నారని వివరించారు. అయితే ఈ ఇద్దరు నేతల్లో బహరంపూర్ ఎంపీ యూసుఫ్ పఠాన్ ఉన్నారని తెలిపారు. ఇక గత లోక్ సభ ఎన్నికల్లో ఈ అధీర్ రంజన్ చౌదరిని యూసుఫ్ పఠాన్ ఓడించారని గుర్తు చేశారు. అందుకే ఈ వ్యవహారాన్ని ఇంతగా ప్రస్తావిస్తున్నారంటూ అధీర్ రంజన్ చౌదరిపై ఎంపీ కునాల్ ఘోష్ మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో భారీగా ఓట్ల చోరీ జరిగిందంటూ ఎన్నికల సంఘంపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. అలాగే ఓట్ అధికార్ యాత్ర పేరుతో ఆగస్టు 17వ తేదీన రాహుల్ గాంధీ..బిహార్‌లోని ససారంలో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర 16 రోజుల పాటు బిహార్‌లోని వివిధ రాష్ట్రాల ద్వారా సాగి.. సెప్టెంబర్ 1వ తేదీన అంటే.. సోమవారం పాట్నాలో ముగి యనుంది. ఈ ముగింపు సభను భారీగా నిర్వహించేందుకు ఇండియా కూటమిలోని కీలక పార్టీలు నిర్ణయించాయి. ఈ ముగి ంపు సమావేశానికి టీఎంసీ ఎంపీలు ఇద్దరు హాజరు కానున్నారు. అయితే రాహుల్ గాంధీ చేపట్టిన ఈ యాత్రలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కానీ ఆ పార్టీ అగ్రనేతలు కానీ హాజరు కాలేదు. రాహుల్ చేపట్టిన ఈ యాత్రలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పాల్గొంటే.. ఆయన ముందు ఆమె వెలవెలబోతుందంటూ అధీర్ రంజన్ చౌదరి ఆరోపించా రు. అందుకే ఆమె రాహుల్ యాత్రకు హాజరు కాలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ముగింపు యాత్రలో టీఎంసీ నేతలు యూసఫ్ పఠాన్, లలితేష్ త్రిపాఠిలు హాజరుకానున్నారు.



# టియాంజిన్‌లో దౌత్యంలో కొత్త అధ్యాయం ఒకే వేదికపై మోదీ, పుతిన్, జిన్‌పింగ్

**చైనా:** చైనాలోని టియాంజిన్‌లో ప్రపంచ దౌత్యంలో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఆతిథ్య చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌లు సమ్మిట్ వేదికపై కలిసి కనిపించారు. గ్రూప్ ఫోటో సెషన్ సందర్భంగా, సభ్యులందరూ ఒకే వేదికపై ఉన్నారు. సమ్మిట్ వేదికపైకి ప్రధాని మోదీ వచ్చినప్పుడు, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సమయంలో, జిన్‌పింగ్ సతీమణి పెంగ్ లియువాన్ కూడా ఆయనతో ఉన్నారు. ఫోటో సెషన్ తర్వాత, ప్రధాని మోదీ జిన్‌పింగ్ దంపతులతో కరచాలనం చేశారు. ఈ సమయంలో, ఇద్దరు నాయకుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రధాని మోదీ, పుతిన్ మధ్య తజికిస్తాన్-కిర్గిజ్తాన్ అధ్యక్షులు ఉన్నారు. ప్రపంచం మొత్తం %బాజూ% గ్రూప్ ఫోటో సెషన్‌ను వీక్షిస్తోంది. జిన్‌పింగ్‌ను కలిసిన తర్వాత, ప్రధాని మోదీ మాల్దీవులు, నేపాల్‌తో సహా అనేక దేశాల నాయకులను కలిశారు. ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని మోదీ చైనాకు ఈ పర్యటన జరుగుతోంది. పది నెలల్లో జి జిన్‌పింగ్‌తో ఇది ఆయన రెండవ సమావేశం. చివరి సమావేశం బ్రిక్స్ 2024 శిఖరాగ్ర సమావేశం రష్యాలోని కజాన్‌లో జరిగింది. ఈ సమావేశం ప్రపంచ క్రమంలో ఒక మైలురాయిగా మారగలదని నిపుణులు అంటున్నారు. కానీ మూడు దేశాలు భారతదేశం-రష్యా-చైనా మధ్య ఎల్లప్పుడూ ఉన్న వైరుధ్యం ఉంది. ఈ సమావేశం తర్వాత ట్రంప్ సుంకాల తుఫాను వీస్తుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఇది జరిగితే, భారతదేశం ప్రశంసలు అందుకుంటుంది. కానీ మరోవైపు, ఈ సమావేశం తర్వాత చైనా పాకిస్తాన్‌కు మద్దతు ఇవ్వడం మానేయడం, తన భూమిని భారతదేశానికి తిరిగి ఇవ్వడం వంటి అంశాలు ఆసక్తికరంగా మారా యి. భారతదేశం-చైనా మధ్య ఉన్న ప్రధాన సమస్యలు పరిష్కారమైతే, అది శుభపరిణామని నిపుణులు అంటున్నారు.



# బలమైన అన్నాడీఎంకేను కోరుకుంటున్నారు కలిసి నడుద్దాం రండి


## – ఈపీఎస్‌కు శశికళ పిలుపు



**చెన్నై:** ఐకమత్యంతో కూడిన బలమైన అన్నాడీఎంకేను ప్రజలు కోరుకుంటున్నారని, అందువల్ల ప్రతి నేతా, కార్యకర్తా ఏకతాటిపైకి రావాలని ఆ పార్టీ బహిష్కృత నాయకురాలు శశికళ పిలుపునిచ్చారు. ఇదే విషయంపై ఆమె శనివారం ప్రకటన విడుదల చేశారు. ఏ పార్టీ (డీఎంకే)ని అయితే అధికారంలోకి రాకుండా అడ్డుకోవాల నుకున్నారో, రాజకీయ క్షేత్రంలో లేకుండా చేయాలని ఎంజీఆర్, జయలలిత కోరుకున్నారో ఆ పార్టీ అధికారంలోకి వచ్చేలా చేశామన్నారు. భవిష్యత్తులో ఈ తప్పు పునరావృత్తం కారాదన్నారు. అందుకే పార్టీ నేతలంతా ఏకం కావాలని ఎంతో కాలంగా పిలుపునిస్తున్నానని పేర్కొంటూ.. ఈ విషయంలో తనకు ఎలాంటి స్వార్థం లేదన్నారు. ఎల్లవేళలా ప్రజాక్షేమాన్ని మాత్రమే ఆకాంక్షిస్తుంటాన న్నారు. తన కుటుంబం పార్టీనే అని, తనను ఎవ్వరూ ఒక సర్కిల్‌లో బంధించలేరన్నారు. పార్టీకి చెందిన నేతలపై తనకు ఎలాంటి కోపతాపాలు లేవన్నారు. ఇంతకంటే కఠిన పరీక్షలను తన బాల్యంలోనే ఎదుర్కొని వచ్చినట్టు వెల్లడించారు. తాను ఇద్దరు గొప్ప వ్యక్తుల వద్ద శిక్షణ పొందానని, ఇది తనను ఎంతగానో పరిణితి చెందేలా చేసిందన్నారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంజీఆర్ విధి విధానాలు, అణిగిమణిగి ఉండే లక్షణాలు తనను ఎంతో పాఠాలు నేర్పించిందన్నారు. అందరిలో ఒకరిగా, సోదరిగా కలిసిపోయి పార్టీ కోసమే తాను పని చేసేందుకు ఇష్టపడుతానన్నారు. పార్టీ, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే ఇప్పటివరకు తన కార్యాచరణ ఉన్నదని వెల్లడించారు. 2021లో కూడా పార్టీ విజయం సాధించాలన్న ఏకైక లక్ష్యంతోనే, అన్నాడీఎంకే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని భావించే ఎన్నికల్లో పోటీ నుంచి దూరంగా ఉన్నానని తెలిపారు. కానీ, ఆ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించకపోగా, ఇప్పటివరకు జరిగిన ఏ ఒక్క ఎన్నికల్లో పార్టీ ఒక్క గెలుపును కూడా సొంతం చేసుకోలేకపోవడం తీవ్ర మనోవేదనకు గురి చేసిందన్నారు. ఈ పరిస్థితులను చూస్తూ మిన్నకుండిపోవడం అనేది మన నేతలకు మనం చేసే అతిపెద్ద ద్రోహంగా భావిస్తున్నట్టు తెలిపారు. "గతం గతః. ఈ పార్టీ కార్యకర్తలది. వారి నిర్ణయమే అంతిమ నిర్ణయం. వారి నిర్ణయానికి కట్టుబడి మనమంతా ఐకమత్యంతో ముందుకు సాగుదాం" అని ఆమె పిలుపునిచ్చారు. అవకాశ రాజకీయవాదులకు మనం ఏమాత్రం చోటు ఇవ్వరాదన్నారు. ఒక చేత్తో కొడితే ఎలా శబ్దం రాదో... అదే విధంగా ఒంటరిగా వెళ్లడం వల్ల ఎలాంటి విజయం చేకూరదన్నారు. అన్నాడీఎంకేలో ప్రస్తుత పరిణామాలను డీఎంకే అనుకూలంగా మలుచుకుని చలి కాచుకుంటోందన్నారు. శక్తిమంతమైన పార్టీని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని, అలాగే, అనేక రాజకీయ పార్టీలు కూడా దీన్నే కోరుకుంటున్నాయన్నారు. వారందరి అభీష్టం మేరకు శక్తిమంతమైన అన్నాడీఎంకేను తయారు చేసి, ఐకమత్యంతో ముందుకు సాగుతూ అధికార డీఎంకేకు గుణపాఠం నేర్పుదామని శశికళ పిలుపునిచ్చారు.

# పాక్‌కు సపోర్ట్ చేసిన చైనాతో స్నేహమేంటి- జిన్‌పింగ్‌తో మోదీ భేటీపై కాంగ్రెస్ ఫైర్

**న్యూ ఢిల్లీ :** చైనాలోని తియాంజిన్‌లో ఆ దేశ అధ్యక్షుడు జిన్‌పింగ్, ప్రధాని మోదీ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్-చైనా సరిహద్దుల్లో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని మోదీ ప్రకటించడాన్ని తప్పుబట్టింది. చైనా బెదిరింపుల వల్ల ఇలా అన్నారని అనుకోవాలా లేదా మోదీ సర్కార్ వెన్నెముక లేనితనం అని నిర్వచించాలా అని ప్రశ్నించింది. "2020 జులైలో గల్వాన్ లోయలో చైనా దురాక్రమణకు పాల్పడింది. ఆ సమయంలో మన వీర జవాన్లు 20 మంది దేశం కోసం ప్రాణత్యాగం చేశారు. దీనిని ఖండించాల్సిన మన ప్రధాని మోదీ, 2020 జూన్ 19న చైనాకు క్లీన్ చీట్ ఇచ్చారు. వాస్తవానికి లద్దాఖ్?లోని మన భూభాగం నుంచి చైనా వెనక్కు వెళ్లాలని మన ఆర్మీ చీఫ్ డిమాండ్ చేశారు. కానీ దీనిని సాధించడంలో మోదీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. పైగా ఇప్పుడు చైనాతో సయోధ్యకు సిద్ధమైంది. ఈ విధంగా చైనా ప్రాదేశిక దురాక్రమణను చట్టబద్ధం చేసింది. "పాక్‌కు సాయం చేసిన చైనా"ఆపరేషన్ సిందూర్ తరువాత పాక్ నేరుగా భారత్?పై దాడులకు దిగింది. ధీటుగా స్పందించిన భారత్, పాక్‌ను చావుదెబ్బ కొట్టింది. అయితే ఆ సమయంలో చైనా బహిరంగంగా పాకిస్థాన్‌కు మద్దతు నిలిచింది. ఆయుధాలతోపాటు సాంకేతిక సహకారాన్ని అందించింది. దీనిని జిన్‌పింగ్‌తో భేటీ సందర్భంగా మోదీ ప్రస్తావించకపోవడాన్ని జైరాం రమేశ్ తప్పుపట్టారు. "ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా ఫుల్ సపోర్ట్‌గా నిలిచింది. ఈ విషయాన్ని 2025 జులై 4న డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ చాలా స్పష్టంగా చెప్పారు. ఈ అపవిత్ర కూటమిపై ప్రతిస్పందించడానికి బదులుగా, మోదీ సర్కార్ నిశ్శబ్దంగా ఉండిపోయింది. ఇప్పుడు చైనా పర్యటనలో ఉన్న మోదీ, కనీసం దానికి గురించి మాట్లాడలేదు. చైనా దుర్మార్గపు చర్యలను ఖండించాల్సిన మోదీ, అలా చేయకుండా, చిరునవ్వుతో జిన్‌పింగ్‌తో కరచాలనం చేశారు" అని జైరాం రమేశ్ విమర్శించారుఆ చైనా ప్రాజెక్టుతో భారత్?కు ఎంతో నష్టం!"చైనా యార్లుంగ్ త్సాంగ్పో నదిపై భారీ జలవిద్యుత్? ప్రాజెక్టు నిర్మించనున్నట్లు ప్రకటించింది. దీని నిర్మాణం పూర్తయితే భారత ఈశాన్య రాష్ట్రాలపై చాలా దుష్ప్రభావం పడుతుంది. దీనిపై కూడా మోదీ ఒక్క మాట మాట్లాడలేదు. చైనా ఉత్పత్తులు భారత్?లోకి ఎలాంటి నియంత్రణ, అడ్డంకులు లేకుండా వచ్చి పడుతున్నాయి. దీని వల్ల మన సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్?ఎంఈ) తీవ్రంగా నష్టపోతున్నాయి. వీటిపైనా మోదీ సర్కార్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.



# భారత పర్యటనను ట్రంప్ రద్దు చేసుకున్నారా

**అమెరికా:** అమెరికా, భారత్ మధ్య సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో న్యూయార్క్ టైమ్స్ ఇటీవల ప్రచురించిన కథనాలు మరింత సంచలనంగా మారాయి. భారత్‌లో పర్యటించాలన్న ప్లాన్‌ను ట్రంప్ తాజాగా పక్కనపెట్టేసినట్టు న్యూయార్క్ టైమ్స్ వార్తాపత్రిక తన కథనంలో పేర్కొంది. సెప్టెంబర్-డిసెంబర్ మధ్య కాలంలో క్వాడ్ సమావేశాల కోసం భారత్‌లో పర్యటిస్తానని ట్రంప్ గతంలో ప్రధాని మోదీకి చెప్పారట. ఆ తరువాత జరిగిన పరిణామాల నేపథ్యంలో ఈ ప్లాన్స్‌ను పక్కన పెట్టేశారట. అయితే, ఈ విషయమై అటు అమెరికా, ఇటు భారత్ స్పందించలేదు. త్వరలో భారత్ వేదికగా క్వా కూటమి శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఇక ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే అమెరికాలో క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య ప్రతిష్టంభన నెలకొందని న్యూయార్క్ టైమ్స్ రాసుకొచ్చింది. డొనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీల సంబంధాలు కూడా తిరోగమనంలో ఉన్నాయని పేర్కొంది. భారత్, పాక్ మధ్య రాజీ కుదిర్చానన్న ట్రంప్ ప్రకటనతో వివాదం ముదిరిందని న్యూయార్క్ టైమ్స్ వెల్లడించింది. 'తనే రాజీ కుదుర్చానని ట్రంప్ పదే పదే చెప్పడం ప్రధాని నరేంద్ర మోదీకి కోపం తెప్పించింది. ట్రంప్ తీరుతో మోదీ సహనం నశిస్తోంది' అని తెలిపింది. ఇక కెనడాలో ఇటీవల జరిగిన జీ7 సమావేశాలకు అటు ట్రంప్ ఇటు ప్రధాని మోదీ ఇద్దరూ హాజరయ్యారు. ఆ సందర్భంగా ఇద్దరి మధ్య సమావేశం కూడా జరగాల్సి ఉంది. అయితే, ట్రంప్ అత్యవసరంగా అమెరికాకు వెనుదిరగాల్సి వచ్చింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీతో దాదాపు 35 నిమిషాల పాటు ఫోన్ కాల్‌లో మాట్లాడారట. ఈ సందర్భంగా భారత్-పాక్ మధ్య మూడో దేశం మధ్యవర్తిత్వం అంగీకరించబోమని ప్రధాని మోదీ స్పష్టం చేసినట్టు తెలిసింది. నోబెల్ ప్రైజ్‌కు పాక్ తనను నామినేట్ చేస్తున్న విషయాన్ని కూడా ట్రంప్ ఆ కాల్‌లో పేర్కొన్నారని, భారత్ కూడా ఇదే చేయాలన్న పరోక్ష సూచన చేశారని న్యూయార్క్ టైమ్స్ రాసుకొచ్చింది. ఈ కారణంగా ఇరు నేతల మధ్య ఎడం పెరిగినట్టు తెలిపింది. ఈ ఫోన్ కాల్‌కు సంబంధించి అమెరికా ఇంతవరకూ స్పందించలేదు



# 12 బంతుల్లో 11 సిక్సర్లు. ఆకాశమే హద్దుగా రెచ్చిపోయిన చిచ్చరపిడుగు

ఫార్మాట్ ఏదైనా యువ క్రికెటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగుతూ ప్రకంపనలు సృష్టిస్తున్నారు. బౌలర్లను వణికిస్తూ సిక్సర్ల మోతతో విరుచుకుపడూ ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తున్నారు. తాజాగా కేరళ క్రికెట్ లీగ్ లో సల్మాన్ నిజార్ తనదైన విధ్వంసక బ్యాటింగ్‌తో ఔరా అనిపించాడు. ఎదుర్కొన్న 12 బంతుల్లో 11 సిక్సర్లు బాదేశాడు. కాలికట్ గ్లోబ్‌స్టార్స్ కెప్టెన్ అయిన సల్మాన్ తమ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఊచకోతను తలపించిన అతడి బ్యాటింగ్ వీడియో నెట్టింట వైరలవుతోంది కాలికట్ గ్లోబ్ స్టార్స్ సారథి అయిన సల్మాన్ నిజార్ శనివారం కెరీర్లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. అదానీ త్రివేండ్రం రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి అంచున నిలిచిన జట్టును గెలిపించాడు. 14వ ఓవర్లో అతడు క్రీజులోకి వచ్చే సరికి కాలికట్ టీమ్ స్కోర్.. 76/4. కీలక వికెట్లు పడిన వేళ సల్మాన్ టాప్ గేర్ ఆటతో చెలరేగాడు. డెత్ ఓవర్లో వీరంగం సృష్టించిన అతడు.. 12 బంతుల్లో 11 సిక్సర్లు



బాదాడు.ఐపీఎల్ పేసర్ బసిల్ థంపి వేసిన 19వ ఓవర్లో అతడు వరుసగా ఐదు బంతుల్ని స్టాండ్‌లోకి పంపాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో ఆరు బంతుల్ని స్టార్స్ సారథి అయిన సల్మాన్ నిజార్ శనివారం సిక్సర్లుగా మలిచిన అతడు.. ఒక నో బాల్, ఒక వైడ్‌తో కలిపి 40 రన్స్ పిండుకున్నాడు. అతడి అసాధారణమైన బ్యాటింగ్‌తో కాలికట్ గ్లోబ్‌స్టార్స్ నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 186 రన్స్ చేసింది. అనంతరం బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి తక్కువ స్కోర్‌కే ప్రత్యర్థిని నిలువరించారు. అదానీ జట్టు బౌలర్లపై ఉప్పెనలా విరుచుకుపడిన సల్మాన్ వచ్చే సీజన్ ఐపీఎల్ వేలంలో భారీ ధర పలకడం ఖాయమనిపిస్తోంది.

# సాత్విక్ జోడీ మళ్లీ సాధించింది

పారిస్: ప్రతిష్ఠాత్మక ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిపలో భారత్‌కు పతకం ఖాయమైంది. డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి సెమీఫైనల్‌కు దూసుకుపోయింది. దాంతో మనకు కనీసం కాంస్య పతకం లభించనుంది. శుక్రవారం అర్ధ రాత్రి జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో తెలుగు కుర్రాడు సాత్విక్/చిరాగ్ (ముంబై) ద్వయం 21-12, 21-19తో చిరకాల ప్రత్యర్థి, మలేసియాకు చెందిన వరల్డ్ నెం.3 జంట ఆరోన్ చియా/సో వూ యిక్‌జీ షాకిచ్చింది. గత ఏడాది ఇదే మలేసియా జోడీ చేతిలో క్వార్టర్ ఫైనల్ ఓటమితో పారిస్ ఒలింపిక్స్ పతకాన్ని సాత్విక్ జంట మిస్సవడం గమనార్హం. ఈ విజయంతో ఆ పరాజయానికి భారత ద్వయం ప్రతీకారం తీర్చుకుంది. ఇక.. ప్రపంచ తొమ్మిదో ర్యాంకర్ సాత్విక్/చిరాగ్‌కు వరల్డ్ చాంపియన్‌షిపలో ఇది రెండో పతకం కావడం విశేషం. 2022 టోర్నీలో ఈ జోడీ కాంస్య పతకం గెలుచుకుంది. ఈ క్రమంలో పీవీ సింధు (ఓ స్వర్ణం, రెండు రజతాలు, రెండు కాంస్యాలు), సైనా నెహ్వాల్ (ఓ రజతం, ఓ కాంస్యం) తర్వాత ఒకటి కంటే ఎక్కువ ప్రపంచ పతకాలు నెగ్గిన భారత షట్లర్లుగా సాత్విక్, చిరాగ్ రికార్డు సృష్టించారు. అంతేకాదు.. సాత్విక్ ద్వయం సెమీస్ చేరికతో ప్రపంచ చాంపియన్‌షిప్‌లో 2011 నుంచి కనీసం ఒక




పతకం గెలుస్తూ వచ్చిన భారత సంప్రదాయాన్ని కొనసాగించి నట్టయింది. సాత్విక్/చిరాగ్ ద్వయం సెమీఫైనల్లో చైనాకు చెందిన 11వ సీడ్ చెన్ బో యాంగ్/లియు యి జంటతో తలపడనుంది. ఇక క్వార్టర్‌ఫైనల్ పోరులో.. .తొలి గేమ్‌లో 4-2 ఆధిక్యంలో నిలిచిన భారత జంట ఆపై 9-3తో ముందుకెళ్లి, విరామానికి 11-5తో నిలిచింది.ఆ తర్వాత మరింత జోరు ప్రదర్శించిన సాత్విక్/చిరాగ్ గేమ్‌ను చేజిక్కించుకుంది.రెండో గేమ్‌లో భారత జోడీకి ఎదురు లేకపోయింది. సాత్విక్ పదునైన సర్వీసలు, చిరాగ్ బ్యాక్‌కోర్ట్ స్మాష్‌లకు రెండుసార్లు ఒలింపిక్ పతక విజేతలైన చియా/సో కుదేలయ్యారు. ఇదే జోరులో భారత జోడీ 17-12తో ఆధిక్యంలోకి దూసుకుపోయింది. చివర్లో 18-19తో మలేసియా జంట పోటీలోకి వచ్చే ప్రయత్నం చేసినా ఒత్తిడి దరిచేరనీయని సాత్విక్/చిరాగ్.. ఆ గేమ్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు. కాగా, పురుషుల డబుల్స్ మరో సెమీఫైనల్లో కొరియాకు చెందిన సియో సంగ్ జె/కిమ్ వోన్ హో ద్వయం 21-13, 21-2తో డెన్మార్క్ జంట కిమ్ ఆస్ట్రప్/స్కారప్ రాస్‌ముసెన్‌పై విజయం తుది పోరుకు అర్హత సాధించింది.

# దెబ్బకి టీ20 అంటే వీళ్ళే గుర్తొస్తారు.

టీ20 క్రికెట్ అంటేనే టీ20 క్రికెట్ అంటేనే ఫోర్లు, సిక్సర్లు, పరుగుల వర్షం. ఈ ఫార్మాట్‌లో బ్యాట్స్‌మెన్?లు బౌండరీల మోత మోగిస్తుంటారు. గత కొద్ది సంవత్సరాలుగా అనేక జట్లు పరుగుల విషయంలో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. అంతర్జాతీయ టీ20 చరిత్రలో అత్యధిక స్కోరు చేసిన జట్ల గురించి, ఆ రికార్డులకు కారణమైన జట్ల గురించి ఈ వార్తలో తెలుసుకుందాం. ఈ జాబితాలో ఒక జట్టు రెండు సార్లు ఉండగా, మన భారత్ కూడా రెండు సార్లు ఉండడం విశేషం.టీ20 ఇంటర్నేషనల్ చరిత్రలో అత్యధిక స్కోర్లు1. జింబాబ్వే గాంబియా (344/4):2024 అక్టోబర్ 23న నైరోబిలో (రురాకా) జింబాబ్వే, గాంబియాపై టీ20 చరిత్రలో అత్యధిక స్కోరు సాధించింది. కేవలం 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 344 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో వారి రన్ రేట్ 17 కంటే ఎక్కువ. భారీ లక్ష్యం ముందు గాంబియా నిలబడలేకపోయింది, జింబాబ్వే సులభంగా విజయం సాధించింది. ఇది ఇప్పటివరకు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక స్కోరుగా నమోదైంది 2. నేపాల్ మంగోలియా (314/3):2023 సెప్టెంబర్ 27న జరిగిన ఆసియా క్రీడలలో నేపాల్ జట్టు మంగోలియాపై చరిత్ర సృష్టించింది. 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 314 పరుగులు చేసింది. కుశాల్ మల్లా, దీపేంద్ర సింగ్ ఐరీల మెరుపు ఇన్నింగ్స్‌లు మంగోలియా బౌలర్లను చిత్తు



చేశాయి. దానికి సమాధానంగా, మంగోలియా కేవలం 41 పరుగులకే ఆలౌట్ అయింది. నేపాల్ 273 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఇది ఆసియా క్రికెట్ చరిత్రలో అతి పెద్ద విజయం.3. భారత్ %జం% బంగ్లాదేశ్ (297/6):2024 అక్టోబర్ 12న హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్, బంగ్లాదేశ్‌పై అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. టీమిండియా 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 297 పరుగులు చేసింది. భారత బ్యాట్స్‌మెన్?లు నిలకడగా భారీ షాట్లు కొట్టారు. జట్టు రన్ రేట్ దాదాపు 15గా ఉంది. భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి తమ సత్తా చాటింది.4. జింబాబ్వే %జం% సెషల్స్ (286/5):ఈ జాబితాలో జింబాబ్వే పేరు రెండుసార్లు ఉంది. 2024 అక్టోబర్ 19న నైరోబిలో జింబాబ్వే, సెషల్స్‌పై 5 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేసింది. వరుసగా రెండు భారీ స్కోర్లు సాధించి, బలహీన జట్లపై తాము ఎంత ప్రమాదకరంగా ఉంటారో నిరూపించింది.5. భారత్ %జం% సౌత్ ఆఫ్రికా (283/1):2024 నవంబర్ 15న జోహన్నెస్‌బర్గ్‌లో భారత్, సౌత్ ఆఫ్రికాపై 1 వికెట్ మాత్రమే కోల్పోయి 283 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో ప్రత్యేకత ఏమిటంటే, ఒక బలమైన జట్టుపై కేవలం ఒక వికెట్ కోల్పోయి ఇన్ని పరుగులు చేయడం. ఇది వారి బ్యాటింగ్ బలం ఎంత గొప్పదో చూపిస్తుంది.

# నేను నిజం మాత్రమే చెప్పాను: లలిత్ మోదీ

ఐపీఎల్2008 సీజన్‌లో కలకలం రేపిన శ్రీశాంత్ -హర్భజన్ సింగ్ వివాదానికి సంబంధించి ఎవ్వరూ ఇప్పటివరకూ చూడని వీడియోను ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మోదీ ఇటీవల విడుదల చేయడం కలకలానికి దారి తీసింది. అయితే, లలిత్ మోదీ తన చర్యను సమర్థించుకున్నారు. శ్రీశాంత్ భార్య భువనేశ్వరి తనపై చేసిన విమర్శలు సబబు కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. తాను నిజం మాత్రమే చెప్పానని అన్నారు. హర్భజన్ సింగ్ శ్రీశాంత్‌పై చేయి చేసుకున్న ఈ వీడియోను ఇటీవల మైఖేల్ క్లార్క్ నిర్వహించిన ఓ పాడ్‌కాస్ట్‌లో లలిత్ మోదీ బయటపెట్టారు. దీనిపై మండిపడ్డ శ్రీశాంత్ భార్య భువనేశ్వరి.. పాత గాయాలను ఎందుకు రేపుతున్నారంటూ ఆవేదన వ్యక్తం



చేశారు.'ఆమెకు ఎందుకంత కోపమో నాకు అర్థం కావట్లేదు. నాకు ఆ పాడ్‌కాస్ట్‌లో ఓ ప్రశ్న ఎదురైంది. దీనికి సమాధానంగా నిజమే చెప్పాను. గతంలో ఇలాంటి ప్రశ్న నన్నెవరూ అడగలేదు. క్లార్క్ ఈ విషయమై ప్రశ్న అడగగానే నేను సమాధానం ఇచ్చాను' అని లలిత్ మోదీ జాతీయ మీడియాకు తెలిపారు. ఆ వీడియో తన వ్యక్తిగత సెక్యూరిటీ కెమెరా ఫుటేజీ అని లలిత్ మోదీ క్లార్క్‌తో అన్నారు. ఆ సమయంలో బ్రాడ్ కాస్ట్ కెమెరాలు ఆఫ్ చేసి ఉన్నాయని చెప్పారు. 18 ఏళ్లుగా ఈ ఫుటేజీ తన వద్దే ఉందని అన్నారు. ఈ ఘటన తరువాత హర్భజన్ సింగ్‌పై మిగిలిన మ్యాచ్‌లు ఆడకుండా నిషేధం విధించినట్టు తెలిపారు.

# క్రెడిట్ కార్డుతో అద్దె చెల్లిస్తున్నారా

దేశ జనాభాలో చాలా మందికి సొంత గూడు లేదు. ఆదాయానికి తగ్గట్టు ఏదో ఒక అద్దె ఇల్లే గతి. పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత ఎక్కువ. మంచి ఇల్లు అద్దెకు దొరకడం ఒక సమస్య అయితే, అద్దె చెల్లించడం మరో సమస్య. ఒక్కోసారి సమయానికి జీతం రాదు. లేదా అత్యవసర ఖర్చులు వస్తాయి. అలాంటప్పుడు అప్పు చేసి లేదా క్రెడిట్ కార్డు ద్వారా అద్దె చెల్లించాల్సి వస్తుంది. క్రెడిట్ కార్డుతో అద్దె చెల్లించడంలో కొన్ని లాభాలతో పాటు కొన్ని నష్టాలూ ఉన్నాయి. అవేమిటంటే..లాభాలుజిరివార్డులు, క్యాష్‌బ్యాక్‌లు : క్రెడిట్ కార్డుల ద్వారా జరిపే అన్ని చెల్లింపులకు రివార్డు పాయింట్లు, క్యాష్‌బ్యాక్‌లు లభిస్తాయి. అద్దె చెల్లింపులకూ ఇది వర్తిస్తుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి క్రెడిట్ కార్డు ద్వారా తన ఇంటి నెలవారీ అద్దె రూ.30,000 చెల్లిస్తే క్యాష్‌బ్యాక్ రూపంలో ఒక శాతం వరకు (రూ.300) లభిస్తుంది. వెసులుబాటు: క్రెడిట్ కార్డు ద్వారా అద్దె చెల్లిస్తే క్రెడిట్ కార్డు కంపెనీకి ఆ మొత్తాన్ని 25 నుంచి 50 రోజుల్లో వడ్డీ లేకుండా చెల్లించవచ్చు. తాత్కాలిక ఆర్థిక ఇబ్బందులతో బాధపడే వారికి ఇది పెద్ద ఊరటక్రెడిట్ స్కోరు: క్రెడిట్ కార్డు ద్వారా చెల్లించిన అద్దె మొత్తాన్ని మళ్లీ సమయానికి క్రెడిట్ కార్డు కంపెనీకి చెల్లించాలి. క్రమం తప్పకుండా ఇలా చేయడం వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. తద్వారా భవిష్యత్‌లో రుణాలు తీసుకోవాల్సి వస్తే సులభమైన షరతులతో లేదా ఎక్కువ మొత్తాన్ని తక్కువ వడ్డీ రేటుతో అప్పుగా తీసుకునే సౌలభ్యం ఉంటుంది.వెసులుబాటు: క్రెడిట్ కార్డు ద్వారా అద్దె చెల్లించడం చాలా సులభం. ఈ చెల్లింపులకు సంబంధించిన డిజిటల్ రికార్డులూ అందుబాటులో ఉంటాయి. భవిష్యత్‌లో ఇంటి



యజమానితో లేదా పన్ను అధికారులతో ఏవైనా సమస్యలు ఏర్పడితే సాక్ష్యాలుగానూ ఉపయోగపడతాయి .సమస్య లుఫీజులు: చాలా బ్యాంకులు తమ క్రెడిట్ కార్డుల ద్వారా జరిగే అద్దె చెల్లింపులపై ఒకటి నుంచి రెండు శాతం వరకు ఫీజుగా వసూలు చేస్తున్నాయి. ఉదాహరణకు ఒక వ్యక్తి తన క్రెడిట్ కార్డు ద్వారా రూ.30,000 అద్దె చెల్లించాడను కుందాం. దీనిపై బ్యాంకు 1.5 శాతం చొప్పున రూ.375 ఫీజుగా వసూలు చేసింది. దీంతో రివార్డులు, క్యాష్‌బ్యాక్‌ల ద్వారా వచ్చే దానికంటే ఫీజు రూపంలో పోయేదే ఎక్కువవుతుంది. ట్యాక్స్ స్క్రూటినీ: క్రెడిట్ కార్డు ద్వారా అద్దె చెల్లిస్తుంటే, ఆ డిజిటల్ రికార్డులు భద్రంగా ఉంటాయి. ఐటీ రిటర్న్‌లో మీరు పేర్కొన్న ఆదాయానికి, అద్దె చెల్లింపు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నా, హెచ్‌ఆర్‌ఏ ఎక్కువగా క్లెయిమ్ చేసినా ఐటీ శాఖకు దొరికిపోతారు. యాజమాని ఆమోదించాలి: చాలా మంది ఇళ్ల యజమానులు క్రెడిట్ కార్డు చెల్లింపులను ఆమోదించరు. నగదు లేదా బ్యాంకు ట్రాన్స్‌ఫర్ అడుగుతుంటారు. అద్దె ఆదాయంపైనే ఆధారపడే యజమానులైతే బ్యాంకు ట్రాన్స్‌ఫర్‌లను కూడా అంగీకరించరు. అంతా నగదు రూపం లోనే చెల్లించమంటారు.అప్పుల ఊబి: గడువు లోగా క్రెడిట్ కార్డు బకాయిలు చెల్లించాలి. లేకపోతే వడ్డీ మీద వడ్డీ చెల్లించలేక అప్పుల ఊబిలో చిక్కుకుపోవాల్సి ఉంటుంది.పై విషయా లన్నిటిని బేరీజు వేసుకున్న తర్వాతే క్రెడిట్ కార్డు చెల్లింపులను ఎంచుకోవాలి. ఇక్కడ ఫీజుల రూపంలో పోయేదానికంటే రివార్డులు, క్యాష్‌బ్యాక్‌ల రూపంలో వచ్చేది ఎక్కువగా ఉండాలి. లేకపోతే క్రెడిట్ కార్డు ద్వారా అద్దెల చెల్లింపు దండగ అని చెప్పక తప్పదు.


# మీ పిల్లల భవిష్యత్తు కోసం అద్భుతమైన స్కీమ్

భారతదేశంలో పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలు సురక్షితమైన పొదుపు పథకాలు. ప్రతి నెలా కొంత మొత్తాన్ని ఆదా చేయడం ద్వారా ఇది దీర్ఘకాలిక భద్రతను అందిస్తుంది. మంచి పోస్ట్ ఆఫీస్ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీ పిల్లల భవిష్యత్తు కోసం రూ. 15 లక్షల నిధిని సృష్టించవచ్చు. ఈ మొత్తం భవిష్యత్తులో వారి విద్యా ఖర్చులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది సురక్షితమైనది మాత్రమే కాదు. ఇది పన్ను రహితమైనది కూడా. పెట్టుబడి పెట్టే మొత్తానికి వార్షిక వడ్డీ కూడా లభిస్తుంది.ప్రావిడెంట్ ఫండ్:దీర్ఘకాలిక పెట్టుబడికి ప్రావిడెంట్ ఫండ్ పథకం నమ్మదగిన ఎంపిక. ఇది సురక్షితమైనది మాత్రమే కాదు. మంచి రాబడిని కూడా ఇస్తుంది. ఈ పథకంలో మీరు సంవత్సరానికి కనీసం రూ. 500 నుండి గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఈ పథకంలో మొత్తం 15 సంవత్సరాలు పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఈ పథకంలో 15 సంవత్సరాలు పెట్టుబడి పెడితే చివరికి మీకు పెద్ద మొత్తం లభిస్తుంది. పిల్లల ఉన్నత విద్య వంటి అవసరాలకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ పథకం సంవత్సరానికి 7.1 శాతం వడ్డీని అందిస్తోంది. ఈ పథకం అదనపు ప్రత్యేక లక్షణం ఏమిటంటే ఇది పన్ను రహితమైనది.మీరు ఈ పథకంలో నెలకు రూ. 2,100 పెట్టుబడి పెడితే మీరు సంవత్సరానికి రూ. 25,200 పెట్టుబడి పెడతారు. మీరు ఈ మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తే 15 సంవత్సరాలలో మొత్తం డిపాజిట్ మొత్తం రూ.



3.75 లక్షలు అవుతుంది. మీరు వార్షిక వడ్డీని 7.1 శాతంగా లెక్కిస్తే చివరకు మీకు మొత్తం రూ. 6.78 లక్షలు లభిస్తాయి. మీ పిల్లలు కళాశాలలో చేరినప్పుడు ఇది చాలా సహాయ పడుతుంది.తక్కువ ప్రమాదం: ప్రావిడెంట్ ఫండ్ పథకం అనేది ప్రభుత్వం నిర్వహించే పథకం. అందుకే దీనిలో పెట్టుబడి పెట్టడం పూర్తిగా సురక్షితం. బ్యాంకులా కాకుండా, మీ పెట్టుబడులు మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల ప్రభావితం కావు. దీనిలో వచ్చే వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం రెండూ ఆదాయపు పన్ను నుండి పూర్తిగా మినహాయించబడ్డాయి. ఇది పొదుపు పరంగా వ్యక్తికి రెట్టింపు ప్రయోజనం లాంటిది. ఒక వైపు సాధారణ పొదుపుల నుండి పెద్ద నిధి సృష్టించబడుతుంది. మరోవైపు పన్ను ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి.ఈ ప్లాన్ ఎందుకు ఉత్తమ ఎంపిక?మీ బిడ్డ పుట్టిన వెంటనే మీరు పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే వారు కళాశాలకు వెళ్లే సమయానికి సరిగ్గా 15 సంవత్సరాలలో మీ చేతుల్లో డబ్బు ఉంటుంది. మీరు వారి కళాశాల ఫీజులను చెల్లించడానికి దీన్ని ఉపయోగించవచ్చు. అలాగే ఈ పథకం స్థిరమైన వడ్డీ రేటును అందిస్తుంది. పెట్టుబడి చాలా సురక్షితం. ఇది పన్ను మినహాయింపును కూడా అందిస్తుంది. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టే వ్యక్తి పెద్ద లాభం పొందవచ్చు.

# భగ్గుమంటున్న బంగారం ధర తులంపై భారీగా పెరిగిన పసిడి



దేశంలో బంగారం, వెండి ధరలు భగ్గుమంటున్నాయి. రోజురోజుకు దూసుకుపోతున్నాయి. తగ్గినట్లే తగ్గి భారీగా పెరుగుతోంది. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానముంది. పెళ్లిళ్లు, ఇతర శుభకార్య లలో బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతుంటాయి. నిన్న ఉదయంతో పోల్చుకుంటే ఈ రోజు అంటే ఆగస్ట్ 31న తులంపై భారీగా పెరిగింది. ఏకంగా 1640 రూపాయలకుపైగా ఎగబాకింది. ప్రస్తుతం దేశంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. ఇంకో విషయం ఏంటంటే ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,05,100 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,350 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.

కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.ఇక వెండి ధర కిలోకు రూ.1,21,000 ఉంది. ఇక హైదరాబాద్, కేరళ, చెన్నై రాష్ట్రాలలో మాత్రం కిలోకు రూ.1,31,000 ఉంది. ఇంటే ఇతర రాష్ట్రాలకంటే 10 వేల రూపాయలు ఎక్కువగా ఉంది.బులియన్ మార్కెట్ నిపుణుల ప్రకారం.. బంగారం ధరల పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి పెరగడం, డాలర్ విలువలో మార్పులు రావడం, అంతర్జాతీయ మార్కెట్లో బంగారం డిమాండ్ అధికంగా ఉండటం ఇవన్నీ ప్రధాన కారణాలు అని చెబుతున్నారు. అంతేకాదు ద్రవ్యోల్బణం పెరిగిన సందర్భాల్లో చాలా మంది పెట్టుబడిదారులు బంగారం వైపు మళ్లడం వల్ల ధరలు ఇంకా ఎగబాకుతున్నాయి. ఇక రానున్న పండుగ సీజన్‌లో భారత్‌లో బంగారం డిమాండ్ మరింత పెరుగుతుందని అంచనా.

# హీరోగా లోకేష్ కనగరాజ



దక్షిణాది సినిమా ప్రపంచంలోని టాప్ డైరెక్టర్లలో లోకేష్ కనగరాజ్ ఒకరు. వరుస హిట్లతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తున్నారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన నగరం సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన లోకేష్.. ఆ తర్వాత ఖైదీ, విక్రమ్, జైలర్ వంటి చిత్రాలతో కలెక్షన్స్ సునామి సృష్టించారు. ఇటీవలే కూలీ సినిమాతో మరో సెన్సేషన్ క్రియేట్ చేశారు. ఇక త్వరలోనే ఖైదీ సీక్వెల్ రూపొందించనున్నారు. విజయ్, కమల్ హాసన్, రజినీకాంత్ వంటి స్టార్ హీరోలతో అద్భుతమైన చిత్రాలను రూపొందించారు. ఇన్నాళ్లు దర్శకుడిగా అదరగొట్టిన లోకేష్.. ఇప్పుడు హీరోగా మారనున్నారు. దీంతో హీరోగా ఆయన తొలి ప్రాజెక్ట్ పై మంచి హైప్ ఏర్పడింది. ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ కోసం అడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ధనుష్ హీరోగా కెప్టెన్ మిల్లర్ వంటి సినిమాతో హిట్ అందుకున్న డైరెక్టర్ అరుణ్ మాతేశ్వరన్ దర్శకత్వంలో లోకేష్ కనగరాజ్ హీరోగా నటిస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో లోకేష్ సరసన మలయాళీ చిన్నది మిర్నా మీనన్ కథానాయికగా నటించనుందని సమాచారం. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.మిర్నా మీనన్ తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితమే. ఆది సాయి కుమార్ క్రేజీ ఫెల్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది. తాజా ఆ తర్వాత అల్లరి నరేష్ హీరోగా వచ్చిన ఉగ్రం సినిమాలో కనిపించింది. కానీ ఈ రెండు సినిమాలతో మిర్నాకు అంతగా గుర్తింపు రాలేదు. ఇన్నాళ్లు తమిళం, మలయాళంలో వరుస సినిమాల్లో నటిస్తుంది. తాజాగా లోకేష్ కనగరాజ్ సరసన ఛాన్స్ కొట్టేసింది ఈ అమ్మడు. సన్ పిచర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించనున్నారు.

# అత్తమ్మ చేసిన మంచి పని గురించి చెబుతూ చిరు ఎమోషనల్





తెలుగు సినిమా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తల్లి, స్వర్గీయ అల్లు రామలింగయ్య భార్య శ్రీమతి కనకరత్నమ్మ ఆగస్ట్ 30 ఉదయం తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమె, తెల్లవారు జామున 2 గంటల సమయంలో కన్నుమూ శారు. చిరంజీవి భార్య సురేఖకు ఆమె తల్లి కాగా, కనకరత్నమ్మ మృతితో అల్లు, మెగా కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఇక ఆమెకి నివాళులు అర్పించేందుకు మెగా హీరోలు అందరు వచ్చారు. పలువురు సినీ ప్రముఖులు సైతం అల్లు అరవింద్ ఇంటికి వచ్చి కనకరత్నమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. ఇక మెగాస్టార్ చిరంజీవి అయితే ఉదయం నుంచి అక్కడే ఉన్నారు .ఆమె అంతిమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతేకాక, తన అత్తమ్మ పాడెను స్వయంగా మోసారు.ఇంతటి బాధాకర పరిస్థితిలో కూడా చిరంజీవి చూపిన సామాజిక బాధ్యత ఎంతగానో ప్రేరణనిచ్చే విధంగా మారింది. ఓ హాస్పిటల్ కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి మాట్లాడుతూ, “అత్తగారు కన్నుమూశారని తెల్లవారుజామున సమాచారం వచ్చింది. ఆ సమయంలో మా బ్లడ్ బ్యాంక్ అధినేత స్వామి నాయుడుకు కాల్ చేసి ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రిలో టెక్నిషియన్స్ ని కనుక్కోమని చెప్పాను. ఈ లోపు నేను ఆవిడ ఐ డొనేషన్ కి అంతా రెడీ చేస్తాను అని చెప్పడం జరిగింది. అయితే వాళ్లు రెడీగా ఉంటారు వస్తారు అని చెప్పడంతో నేను వెంటనే అరవింద్ కు కాల్ చేసి ఇలా ఇవ్వాలి అని అనుకుంటున్నాను అని చెప్పాను.నాకు అత్తమ్మమాట్లాడుతూ, “అత్తగారు కన్నుమూశారని గారికి, మా అమ్మ గారికి మధ్య ఒక సారి ఇదే విషయంపై చర్చ జరగగా, అప్పుడు ‘ మీరు ఇస్తారా’ అని అడిగాను. కాలి బూడిద అయ్యే శరీరానికి చచ్చిపోయాక ఏం చేస్తాం అలాగే నీ ఇష్టం ఇచ్చేద్దాం అన్నారు. ‘అవయవదానం గురించి మా అత్తమ్మ ఎక్కడా సంతకం పెట్టలేదు కానీ నాకు ఆ మాటే ప్రతిజ్ఞ లాగా అనిపించింది. ఇదే విషయమై ‘ఏం చేయమంటావ్’ అని అరవింద్ ను అడిగితే ఓకే అని అనడంతో, ఆమె కళ్లను తీసి ఆస్పత్రికి పంపించాం అని చిరంజీవి చెప్పుకొచ్చారు.అంతేకాక చిరంజీవి తన మొబైల్‌లో ఉన్న ఐ డొనేషన్‌కు సంబంధించిన ఫోటోలను కూడా మీడియాకు చూపించారు. ఈ సంఘటనపై పలువురు ప్రముఖులు స్పందిస్తూ, కనకరత్నమ్మ గారి సేవా భావాన్ని, చిరంజీవి తీసుకున్న నిర్ణయాన్ని కొనియాడుతున్నారు.

# శీలావతి బాధితురాలు నేరస్తురాలు ఒక లెజెండ్




గమ్యం, కంచె, కృష్ణం వందే జగద్గురుం, గౌతమిపుత్ర శాతకర్ణి’ వంటి విజయవంతమైన చిత్రాల ద్వారా తెలుగువారికి దర్శకుడు క్రిష్ జాగర్లమూడి సుపరిచితుడు. తాజాగా ఆయన తీసిన ‘ఘాటి’ సినిమా వచ్చే వారం విడుదల కానుంది. ఆంధ్రా– ఒడిశా సరిహద్దులో జరిగే గంజాయి రవాణా ఇతివృత్తంగా రూపొందిఒచిన ఈ సినిమాలో అనుష్క ప్రధానమైన పాత్ర పోషిస్తున్నారు. దర్శకుడిగా తన ప్రస్థానం గురించి.. ‘ఘాటి’ గురించి ‘నవ్య’కు క్రిష్ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.‘ఘాటి’ వెనకున్న కథ..‘ఘాటి’ అనేది సంస్కృతంలో ‘ఘట్ట’ అనే పదం నుంచి పుట్టింది. ‘ఘాటి’ అనే కొండల్లో ఉండే లోతైన దారి అని అర్థం. ఆంధ్రా– ఒడిశా సరిహద్దుల్లోని కొండల్లో జరిగే కథ ఇది. ఈ కొండల అంచుల్లో చాలా గ్రామాలు ఉంటాయి. ఇక్కడ ‘శీలావతి’ అనే ప్రత్యేకమైన గంజాయి లభ్యమవుతుంది. దీనికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. ఏటా వేల కోట్ల రూపాయల గంజాయి ఇక్కడ నుంచి అనేక ప్రాంతాలకు సరఫరా అవుతుంది. ఈ గ్రామాల్లో నివసించేవారే దీన్ని సరఫరా చేస్తారు. వీరి పూర్వీకులు బ్రిటిష్ వారి సమయంలో కొండల్లో రోడ్లు వేసేవారు. ఎంత ఎత్తయిన కొండనైనా సునాయాసంగా ఎక్కగలుగుతారు. వీరికి ఆ కొండల ఆనుపానులన్నీ తెలుసు. వీరిని ‘ఘాటీలు’ అని కూడా పిలుస్తారు. ఒక్కొక్క ఘాటి 100 నుంచి 150 కేజీల గంజాయిని భుజం మీద మోస్తారు. ఈ నేపథ్యంలోని కథ కాబట్టి దీనికి ‘ఘాటి’ అని పేరు పెట్టాంకథకు మూలం కొవిడ్‌కు ముందు రచయిత చింతకింద శ్రీనివాసరావుగారు నాకు ఈ కథ చెప్పారు. నాకు చాలా నచ్చింది. ఎందుకంటే గంజాయి ఒక సామాజిక సమస్య. మీరు గమనిస్తే నా సినిమాల ఇతివృత్తాలన్నీ ఆయా కాలాల పరిస్థితులపై ఆధారపడి ఉంటాయి. గంజాయి అనేది ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య కాబట్టి దీనిపై సినిమా తీయాలనుకున్నా. అంతే కాకుండా స్వీటీ (అనుష్క)తో నేను ఒక సినిమా చేయాల్సి ఉంది. అప్పుడప్పుడు తను… ‘సరోజ 2 చేద్దామా’ అని సరదాగా అడుగుతూ ఉండేది. ఈ కథ విన్నప్పుడు దానిలో శీలావతి పాత్రకు అనుష్క అతికినట్లు సరిపోతుందనిపించింది. మేము యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై రెండు సినిమాలు తీయాలనుకున్నాం. రాజీవ్‌రెడ్డి గారికి, మా నాన్న జాగర్లమూడి సాయిబాబా గారికి ఈ కథ చెప్పినప్పుడు– వారిద్దరికీ కథ బాగా నచ్చింది. దాంతో స్క్రిప్ట్‌వర్క్ ప్రారంభించాను. అందుకే అనుష్క… ఈ కథలో శీలావతి ఒక అద్భుతమైన పాత్ర. తను చల్లగా వీచే కొండగాలి లాంటిది. కానీ అవసరమైనప్పుడు తానే కొండగా మారుతుంది. ఒక అందమైన జీవితాన్ని జీవించే శీలావతి… ముందు బాధితురాలిగా మారుతుంది. ఆ తర్వాత తానే ఒక నేరస్తురాలు అవుతుంది. ఆ నేరస్తురాలు ఒక లెజెండ్‌గా మారుతుంది. ఈ పరిణామక్రమానికి అనుష్క మాత్రమే న్యాయం చేయగలదనిపించింది. ఈ నేపథ్యంలోని కథ కాబట్టి దీనికి ‘ఘాటి’ అని జీవితంలో కూడా ఆమె మృదు స్వభావి. మంచి మనిషి. అదే సమయంలో అవసరమైనప్పుడు చాలా దృఢంగా కూడా ఉంటుంది. అందుకే ఆమెను ఎంచుకొన్నాను. నేను స్వతహాగా కథకుడిని. మనుషుల కథను చెప్పటం నాకు ఇష్టం. ‘వీరమల్లు’ అయిన తర్వాత ‘ఘాటి’ తీద్దామనుకున్నాను. కానీ షెడ్యూల్స్ మారిపోవటంవల్ల ‘వీరమల్లు’ పూర్తి చేయలేకపోయాను. ‘ఘాటి’ కథ అప్పటికే నా దగ్గర ఉంది. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. నా ప్రతి సినిమాలోనూ పాత్రలు కొత్తగా ఉంటాయి. ప్రతి పాత్రకూ ఒక జర్నీ ఉంటుంది. దానిని పట్టుకుంటే అద్భుతమైన పాత్ర ఆవిష్కృత మవుతుంది. ‘ఘాటి’ విషయానికి వస్తే… అదొక ప్రపంచం. ఇప్పటిదాకా ఎవరూ చూడని, చెప్పని ప్రపంచం. దీనిలో శీలావతిగా అనుష్క, దేశిరాజుగా విక్రమ్ ప్రభు, విశ్వదీప్ అనే పోలీస్ అధికారిగా జగపతిబాబు కనిపిస్తారు. కుందుల నాయుడు, కుష్టాల నాయుడు అనే ప్రతికూల పాత్రలు ఉంటాయి. ఈ పాత్రలన్నింటిలోనూ పొరలు పొరలుగా కోణాలుంటాయి. ఇవన్నీ ఒక దాని తర్వాత ఒకటి బయటకు వస్తుంటే చాలా ఎక్సైటింగ్‌గా అనిపిస్తుంది.నిజమైన లొకేషన్లే ఇష్టం నా ఉద్దేశంలో వీఎఫ్ఎక్స్ అంటే సినిమాకు మేకప్ వేయటం. నేను అవసరమైనప్పుడే వీఎఫ్ఎక్స్‌లు ఉపయోగిస్తాను. ఈ సినిమాలో చాలా తక్కువ వాడాం. వీలైనంత వరకు నిజమైన లొకేషన్లలోనే షూటింగ్ చేయటానికి ఇష్టపడతా! ‘కంచె, గౌతమిపుత్ర శాతకర్ణి’ వంటి సినిమాల్లో కూడా యుద్ధాలకు నిజమైన లొకేషన్లే వాడాను. అంతఃచక్షువులతో చూసినాకు రాయటం చాలా ఇష్టం. ఏదైనా కథ రాసేటప్పుడు కలిగే తృప్తి భిన్నంగా ఉంటుంది. కొన్నిసార్లు ఎంత ప్రయత్నించినా ఏమీ రాయలేం. కష్టపడి.. కష్టపడి రాయాల్సి వస్తుంది. ఇలా ఈ రాసే ప్రక్రియ పూర్తయ్యేలోగా… మొత్తం సినిమాను ముందుగానే చూసేస్తాం. దర్శకుడు అంతఃచక్షువులతో చూసి ప్రేక్షకులకు బాహ్యచక్షువులతో చూపిస్తాడు

# ముగ్గురు పిల్లలను కనాలని ఉంది





ప్రస్తుతం పెళ్లి చేసుకున్నవారు ఒకరు లేదా ఇద్దరు పిల్లలు చాలు అంటున్నారు. అంతకు మించి అసలు ఆలోచనే లేదంటున్నారు. అయితే బాలీవుడ్ అందాల తార జాన్వీ కపూర్ మాత్రం చాలా డిఫరెంట్ గా ఆలోచిస్తోంది. శ్రీదేవి నట వారసురాలిగా ధడక్ సినిమా తో హీరోయిన్ గా బాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయమైంది జాన్వీ. ఆ తర్వాత పలు సూపర్ హిట్ సినిమాలతో తల్లికి తగ్గ తనయ అనిపించుకుంటోంది. ఎన్టీఆర్ తో కలిసి దేవర సినిమాతో తెలుగు ఆడియెన్స్ ను కూడా పలకరించిందీ అందాల తార. ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో కలిసి పెద్ది అనే సినిమాలో నటిస్తోంది. కాగా జాన్వీ నటించిన లేటెస్ట్ సినిమా పరం సుంది. సిద్దార్థ్ మల్హోత్రా ఇందులో హీరోగా నటించాడు. ఆగస్టు 29వ తేదీన థియేటర్లలో రిలీజైన ఈ సినిమాకు పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న ఆమె తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఇదే సందర్భంగా తన పెళ్లి, పిల్లల గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరలవుతున్నాయి.‘నేను పెళ్లి చేసుకున్న తరువాత ముగ్గురు పిల్లలను కనాలని అనుకుంటున్నాను. ఎందుకంటే మూడు నా లక్కీ నంబర్?. అంతేకాదు నా పిల్లల్లో ఇద్దరు గొడవ పడుతున్నప్పుడు, మూడో బిడ్డ వాళ్లలో ఒకరికి సపోర్ట్ గా ఉంటారు. సందర్భాలను బట్టి ఈ సపోర్ట్ మారుతూ ఉంటుంది. ఈ విధంగా నా బిడ్డలందరికీ ఒక తోడు, సపోర్టు దొరుకుతుంది’ అని జాన్వీ చెప్పుకొచ్చింది. కాగా జాన్వీ కపూర్ తన పెళ్లి, భర్త గురించి మాట్లాడటం ఇదే మొదటిసారి కాదు. గతంలో పలుమార్లు ఇదే తరహా కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచింది. జాన్వీ కపూర్? తన భర్త, ముగ్గురు పిల్లలతో కలిసి తిరుపతిలో సెటిల్ అవ్వాలని కోరుకుంటున్నట్లు సందర్భంలో చెప్పుకొచ్చింది.

# నవ్వులు పూయించేలా ‘లిటిల్ హార్ట్స్’ ట్రైలర్




90స్ మిడిల్‌క్లాస్ బయోపిక్ ఫేమ్ మౌళి తనుజ్, శివాని నాగరం ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘లిటిల్ హార్ట్స్’. ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు సాయి మార్తాండ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆదిత్య హాసన్ నిర్మించిన ఈ చిత్రాన్ని బన్నీ వాసు, వంశీ నందిపాటి థియేటర్లలో విడుదల చేస్తున్నారు. సెప్టెంబర్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. జియో సిమ్ రాకముందు జరిగిన కథగా ట్రైలర్ ఆసక్తికరంగా మొదలవుతుంది. సైనిక్‌పురిలో నివసించే అఖిల్, వాయుపురిలో ఉండే కాత్యాయని మధ్య సాగే ప్రేమకథ ఇది. చదువులో వెనుకబడిన విద్యార్థులైన వీరి ప్రేమకు ఇరు కుటుంబాల నుండి ఎదురైన అభ్యంతరాలు, చివరికి అఖిల్, కాత్యాయని ఒక్కటయ్యారా లేదా అనే అంశాలతో ఈ కథ నడుస్తుంది. ట్రైలర్ చూస్తుంటే, ఇందులో కామెడీతో పాటు ఎమోషనల్ సీన్స్ కూడా ఉన్నాయని తెలుస్తోంది.రాజీవ్ కనకాల, ఎస్.ఎస్. కాంచి, అనిత చౌదరి, సత్య కృష్ణన్ వంటి ప్రముఖ నటులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. సింజిత్ యెర్రమల్లి సంగీతం అందించగా, సాయి మార్తాండ్ రచన, దర్శకత్వ బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సినిమాలోని సంభాషణలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయని తెలుస్తోంది.

# పడిన చోటే లేచాడయ్యా అది నాగవంశీ అంటే



ఇండస్ట్రీ.. ఒక మాయాజాలం. ఇక్కడ ఒకసారి హిట్ వస్తే.. మరొకసారి ఫ్లాప్ వస్తుంది. ఎవరు హీరో అవుతారో.. ఎవరు జీరో అవుతారో చెప్పడం కష్టం. అది కేవలం నటీనటులకే వరిస్తుంది అనుకుంటే పొరపాటే. డైరెక్టర్లు, నిర్మాతలు కూడా అలాంటి పరిస్థితిలు ఎదుర్కొన్నవారే. అందులో ఒకరు సూర్యదేవర నాగవంశీ. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై హిట్ సినిమాలు తీస్తూ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైనా గుర్తింపును తెచ్చుకున్నాడు. అసలు ప్రమోషన్స్ ను నిర్మాత రావడం అనేది నాగవంశీ దగ్గరనుంచే మొదలయ్యిందని చెప్పొచ్చు.నాగవంశీ ఏది మనసులో దాచుకోడు. అక్కడ మాట.. ఇక్కడ మాట అనేది ఏది ఉండదు. నిర్మొహమాటంగా ఏది అనిపిస్తే అది చెప్పేస్తాడు. అది కొన్నిసార్లు విమర్శలు తీసుకొచ్చినా కూడా ఆ ముక్కుసూ టితనాన్ని మాత్రం వదులుకోడు. ఇక ఈ ఏడాదిలో సితార హిట్స్ తక్కువ.. పరాజయాల ను ఎక్కువ అందుకుంది. ముఖ్య ంగా నాగవంశీని ముంచేసింది వార్ 2. తెలుగు రైట్స్ ను నాగవంశీ ఎంతో భారీ ధరకు కొనుగోలు చేశాడు. డబ్బింగ్ సినిమాకు అంత అవసరం లేదు అని చెప్తున్నా.. ఎన్టీఆర్ మీద నమ్మకంతో నాగవంశీ వార్ 2 ను కొన్నాడు. ఎన్నో అంచనాల మధ్య రిలీజ్ అయిన ఈ సినిమా భారీ పరాజయాన్ని అందుకుంది. ఈ సినిమా ద్వారా నాగవంశీ చాలా నష్టపోయాడు.సరే వార్ 2 నుంచి కోలుకోవడానికి కింగ్డమ్ ఉందిగా.. అది అయినా తనను గట్టెక్కిస్తుంది అనుకుంటే.. అది మరింత కూరుకుపోయేలా చేసింది. దెబ్బ మీద దెబ్బ.. వేరేవాళ్లు అయితే కోలుకోవడానికి చాలా సమయం పట్టేది. కానీ, అక్కడున్నది నాగవంశీ. ఎన్ని విమర్శలు వచ్చినా.. సోషల్ మీడియా నుంచి వెళ్ళిపోయాడు అన్నా.. సినిమా వాయిదా వేశాడు అని ట్రోల్ చేసినా.. చెక్కు చెదరని నవ్వుతో గట్టి కౌంటర్ వేసి.. ట్రోలర్స్ కు షాక్ ఇచ్చాడు. అంతేనా.. పడిన చోటే నిలబడాలని.. డబ్బింగ్ సినిమాతో పోగొట్టుకున్న పేరు, లాభాలు.. అదే డబ్బింగ్ సినిమాతో రాబట్టుకోవాలని ప్రయత్నించి సక్సెస్ అయ్యాడు.మలయాళ డబ్బింగ్ సినిమా లోక తెలుగు రిలీజ్ హక్కులను నాగవంశీ సొంతం చేసుకొని తెలుగులో సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై రిలీజ్ చేశాడు. మలయాళంలో సూపర్ హిట్ టాక్ అందుకున్న ఈ సినిమా తెలుగులో కొత్త లోక పేరుతో రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి పాజిటివ్ టాక్ తో దూసుకెళ్తుంది. సెప్టెంబర్ 5 వరకు పెద్ద సినిమాలు లేవు. అప్పటివరకు కొత్త లోక థియేటర్ లో ఉంటుంది. ఇక కలక్షన్స్ కూడా ఓ రేంజ్ లోనే వస్తున్నట్లు తెలుస్తోంది. అలా నాగవంశీ కొత్త లోకతో గట్టెక్కాడు. ఇక దీంతో.. పడిన చోటే లేచాడయ్యా.. అది నాగవంశీ అంటే అని కామెంట్స్ పెడుతున్నారు. ఇక ఇది కాకుండా నాగవంశీ లిస్ట్ లో మాస్ జాతర ఒకటి ఉంది. అది కూడా త్వరలోనే రిలీజ్ కు రెడీ అవుతోంది. మరి నాగవంశీ డబ్బింగ్ సినిమాలతో కాకుండా తెలుగు సినిమాతో హిట్ ఎప్పుడు కొడతాడో చూడాలి.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656